

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 85 | గురువారం 26 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3


## 27న సీతారామ కల్యాణం



## కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై



**నాలుగు పేజీల రాజీనామా లేఖ విడుదల**

**పదేళ్లుగా అవమానాలు భరించాక కూడా...పట్టించుకోరా**

**కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్న భావనే లేదు**

**ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి**

2లో

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్దంగా లేరు. ఈ క్రమంలో రాజీనామాపై మరోసారి స్పందించారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ



# తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ కొరత

2లో

**నగరంలో పలుచోట్ల పెట్రో బంకుల మూత**

**బంకుల ముందు క్యూ కడుతున్న వాహనదారులు**

అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధంతో భారతదేశ వ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్‌కు కొరత ఏర్పడింది. కొన్ని రోజులుగా ప్రజలు వంట గ్యాస్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా పెట్రోల్ నిల్వలు కూడా దేశంలో తగ్గిపోయాయన్న ప్రచారంతో బంకుల ముందు వాహనదారులు క్యూ కడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. క్యూ కట్టి మరీ బంకుల నుంచి పెద్దఎత్తున ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోనూ అవసరం లేకున్నా లీటర్ల కొద్దీ పెట్రోల్ కొనుగోలు చేస్తున్నారు వాహనదారులు. దీంతో పలు బంకులు తాత్కాలికంగా మూతపడ్డాయి. నగర వ్యాప్తంగా చాలా బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు కనిపించడంతో ప్రజలు మరింతగా ఆందోళన చెందుతున్నారు. పెట్రోల్ కొరతతో ఇబ్బందులు తప్పవన్న వదంతులే ఇందుకు కారణం. అయితే, దీనిపై తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ కీలక ప్రకటన చేసింది.÷లంగాణలో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని తెలిపింది.



## కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

**27న శ్రీరామనవమి రోజు పార్టీ పేరు ప్రకటన**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈనెల 27న శ్రీరామనవమి రోజు పార్టీకి సంబంధించిన అధికారిక ప్రకటన చేసే అవకాశముందని సమాచారం. శ్రీరామనవమి రోజు ఉదయం 8 గంటలకు కొత్త పార్టీ ఏర్పాటు తేదీని ప్రకటించే అవకాశం ఉందని తెలంగాణ జాగృతి వర్గాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన ముఖ్య అంశాలు వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తన మెట్టినిల్లు నుంచి పార్టీ సింబల్, విధివిధానాలు ప్రకటించే అవకాశం ఉందని జాగృతి వర్గాలు పేర్కొంటున్నాయి.

2లో

## రేవంత్ రెడ్డికి దమ్ముంటే నాపై పోటీకి రావాలి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శల వర్షం కురిపించారు. రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని పగటి కలలు కంటున్నారని, ఆయన తల్లకిందులుగా తపస్సు చేసినా అది అసాధ్యమని ఎద్దేవా చేశారు. తమ పార్టీకి ఎప్పుడు, ఎలా గోల్

# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

## పుకార్లు నమ్మొద్దు.. జిల్లాలో ఇంధన కొరత లేదు

**60 రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయి**

**అవసరం మేరకు ఇంధనం వాడాలి**

2లో

**బాటిళ్లు, డబ్బాల్లో లూజ్ పెట్రోల్ లేదా డీజిల్ విక్రయిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు**



# అమ్రాబాద్ గిరిజనులకు పూర్తి అండ



2లో

**వారికి ప్రత్యామ్నాయ కాలనీ నిర్మాణం**

**ఒక్కో కుటుంబానికి 15లక్షల పరిహారం నగదు అందచేసిన డిప్యూటి సిఎం భట్టి**

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో నివసిస్తున్న గిరిజనుల పునరావాసానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గిరిజనుల అభీష్టం మేరకే పునరావాసం చేపడుతున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

మొదటి దశలో నాలుగు గ్రామాలకు చెందిన 417 కుటుంబాలకు పునరావాసం కల్పించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా అసెంబ్లీ కౌన్సిల్ హాల్‌లో 14 గిరిజన కుటుంబాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు.



2లో

**అసంపూర్తిగా ఉన్నవాటిని పూర్తి చేస్తాం**

**స్వాధీనం చేసుకోని ఇళ్లకు కొత్తవారికి కేటాయిస్తాం**

**ఇందిరమ్మ ఇళ్లపై అసెంబ్లీలో చర్చలో మంత్రి పొంగులేటి**

గత ప్రభుత్వాలు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా భారీ స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని మంత్రి గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 21 లక్షల ఇళ్లు నిర్మించారని తెలిపారు. శాసనసభలో గృహ నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష ఇళ్లకు అనుమతులు ఇచ్చిందని చెప్పారు. అయితే, ఆ ఇళ్లలో అనేక పనులు పూర్తి కాలేదని మంత్రి వెల్లడించారు. సుమారు 70 వేల ఇళ్లలో చిన్నపాటి పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, మరో 26 వేల ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు.

# అరటి రైతులను ఆదుకోండి

**గిట్టుబాటు ధరలు కల్పించండి**

**అరటి గెలలను వేసుకుని రైతులతో ర్యాలీ**

**కడప కలెక్టరేట్ వద్ద ధర్నాకు యత్నం**

**వైఎస్ షర్మిల డిమాండ్**

2లో

అరటి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వైఎస్ షర్మిల కోరారు. కోల్డ్ స్టోరేజీ సౌకర్యాల విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని తెలిపారు.ఎన్నికల ముందు ప్రచారం కోసం మాత్రమే పులివెందులలో అరటి ప్రాసెసింగ్ యూనిట్‌ను జగన్ ప్రారంభించారని విమర్శలు చేశారు. అరటి రైతుల సమస్యలపై కూడా షర్మిల స్పందించారు. పంట నష్టపోయిన అరటి రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు.



# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

ఈ అసంపూర్తి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. ఇక గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్లలో 12 వేల ఇళ్లను ఇప్పటికీ లబ్దిదారులు స్వాధీనం చేసుకోలేదని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో లబ్దిదారులకు మూడు నెలల గడువు ఇచ్చి నోటీసులు జారీ చేయగా, అందులో 6 వేల మంది ఇళ్లను ఆక్యూపై చేసుకున్నారని చెప్పారు. మిగిలిన ఇళ్లను అర్హులైన కొత్త లబ్దిదారులకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అలాగే, పూర్తి కాకుండా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎంత ఖర్చు అయినా పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎవరికీ కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా త్వరలో లబ్దిదారులకు అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో కలిసి త్వరలో హైదరాబాద్‌లో సమిక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. 99 రోజుల ప్రణాళికలో పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పేదలకు కేటాయిస్తామని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎన్ని ఉన్నాయి? వాటిలో ఎన్ని పూర్తయ్యాయి? ఇంకా ఎన్ని పూర్తి కావాల్సి ఉందనే దానిపై తమ వద్ద సమాచారం ఉందన్నారు. ఎమ్మెల్యే కె. వెంకటరమణా రెడ్డి జోక్యం చేసుకుంటూ.. ఇందిరమ్మ ఇల్లు మంచి పథకమన్నారు. వీటి వల్ల పేదలకు లబ్ది జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కట్టిన డబుల్ బెడ్ రూం ఇల్లు నాసిరకంగా ఉండడంతో శిథిలావస్థకు చేరాయని విమర్శించారు. ఇప్పటికే పూర్తయి ఎవరికి కేటాయించని డబుల్ బెడ్ రూం ఇళ్లలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి జోక్యం లేకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించారని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు. ఇప్పటికే పూర్తయి.. ఎవరికీ కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వీలైనంత త్వరగా లబ్దిదారులకు అందజేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఖైరతాబాద్‌లో 5 ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టేందుకు శంకుస్థాపన చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వీలైనంత త్వరగా వాటిని పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించిందని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గుర్తు చేశారు. చిన్న చిన్న రిపేర్ల కారణంగా వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇంకా లబ్దిదారులకు అందజేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పార్టీని దృష్టిలో పెట్టుకుని డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ కమిటీలు చెప్పే వారికే ఇళ్లు ఇస్తామంటున్నారని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. అల్లుడు వస్తే ఏడుంటడు, బిడ్డ వస్తే ఏడుంటడు అని గతంలో మాట్లాడిన కేసీఆర్.. గత పదేళ్ళలో అసలైన పేదలకు ఇళ్లు ఇవ్వలేదని బీఆర్ఎస్ అధినేతపై ఎమ్మెల్యే వంశీ కృష్ణ మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లకు సైతం కాలం చెల్లడంతో అవి శిథిలావస్థకు చేరాయని పేర్కొన్నారు. వారికి సైతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. జాయింట్ ఫ్యామిలీని రీ ఎంక్వరీ చేసి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వానికి ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు బ్జడెట్‌లో రూ. 5 వేల కోట్లు కేటాయించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇంకా పూర్తి కాని వాటికే ఈ రూ.5 వేల కోట్లు సరిపోవని చెప్పారు. వచ్చే ఏడాది కేటాయించిన ఇళ్లకు నిధులు ఎలా ఇస్తారంటూ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇంతలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జోక్యం చేసుకుని.. పల్లా రాజేశ్వర్ రెడ్డి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గానికి నాలుగున్నర లక్షల ఇళ్లు అన్ని పల్లా మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందన్నారు. నియోజకవర్గానికి అన్ని ఇళ్లు ఉంటాయా అంటూ సందేహం వ్యక్తం చేశారు. సభను పక్కదారి పట్టించడమే ఏజెండాగా పెట్టుకున్నారని పల్లాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల కోసం పెట్టిన బ్జడెట్‌ను బీఆర్ఎస్ విమర్శిస్తుందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. బడ్జెట్ పుస్తకాలను చించి పేదలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అవమానించారంటూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నిప్పులు చెరిగారు.

# అరటి రైతులను ఆదుకోండి

బుధవారం కడపకు వచ్చిన వైఎస్ షర్మిల రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వ్యానులో అరటి గెలలు వేసుకొని ర్యాలీగా కడప కలెక్టరేట్ కు చేరుకున్నారు.ల పంట నష్టపోయిన అరటి రైతులను తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్ షర్మిల రెడ్డి మాట్లాడారు. నిన్న పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలోని కసునూరు గ్రామంలో వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించి, రైతులతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నానన్నారు. రైతులు తమ దఅష్టికి తెచ్చిన సమస్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ వివరించడం జరిగిందన్నారు. అకాల వర్షానికి అరటి తోటలు పూర్తిగా దెబ్బతిని రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. మన రాష్ట్రంలో అరటి 70 నుంచి 80 లక్షల వరకు పండిస్తున్నారని తెలిపారు. 58 శాతం రాయలసీమ నుండి అరటి పండుతోందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర లేక కొట్టుమిట్టాడుతున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టన్ను 26 వేల రూపాయలు పలికిన అరటి ఈరోజు 6 వేల రూపాయల కన్నా తక్కువగా పడిపోయిందన్నారు. దేశంలోనే మన రాష్ట్రంలో బెస్ట్ క్వాలిటీ అరటి పంట సాగు అవుతుందని, ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ చేసుకుంటారన్న నమ్మకంతో రైతులు అరటి పంటను పండించారన్నారు. ప్రస్తుతం రేటు పడిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారన్నారు. రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధర వచ్చేంతవరకు నిల్వ చేసుకునేందుకు కోల్డ్ స్టోరేజీలు లేక ప్రాసెసింగ్ ఎ÷-లాంట్ లు లేక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ ఎ÷-లాంట్లు ఏర్పాటు చేయడంతోపాటు మార్కెటింగ్ సపోర్ట్ కల్పించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అరటికి కనీస గిట్టుబాటు ధర 12 వేల రూపాయలు కల్పించాలన్నారు. ధరల స్థిరీకరణ నిధులను రైతుల మేలు కోసం ఉపయోగించాలన్నారు. వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తమ టార్గెట్ కానే కాదని వైయస్ షర్మిలారెడ్డి అన్నారు. పులివెందుల అరటి రైతులతో కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ ప్లాంట్ పూర్తిగా ఏర్పాటు చేయలేకపోయారని విమర్శించారు. 2023లో పులివెందులలో ప్రాసెసింగ్ ఎ÷-లాంట్ ప్రారంభించాలని చెప్పుకుంటున్నారన్నారు. ఆయన చెప్పిన మాటల్లో నిజం లేదన్నారు. అసలు నిజం ఏమిటంటే 2024 మార్చి 11న ఎన్నికల కోడ్ వచ్చే ముందు ప్రాసెసింగ్ ఎ÷-లాంట్ పనులు పూర్తిగా కాకపోయినా జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారన్నారు. ఏదైనా చెప్పితే అందులో నిజం ఉండాలన్నారు. కుటుంబ వ్యవహారాలు, ఆస్తులకు సంబంధించిన విషయం గురించి మా తల్లి విజయమ్మ ఎవరు మాట్లాడకండి అని చెప్పినా కూడా వైసిపి మాట్లాడుతుందని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి తమ టార్గెట్ కానే కాదని, మీరు మమ్మును టార్గెట్ చేస్తూ మాట్లాడితే మేము టా÷-గ్గ÷ట్ చేస్తామని సవాలు చేశారు. వైసీపీ జోలికి వెళ్లాల్సిన అవసరం తనకు లేదనివెల్లడించారు. కానీ తనపై విమర్శలు చేస్తే తాను కూడా స్పందించాల్సి వస్తుందని తెలిపారు. తన లక్ష్యం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాదని, అయితే వైసీపీ నేతల వ్యాఖ్యల వల్ల తరచూ వివరణ ఇవ్వాల్సి వస్తోందని అన్నారు. తాను ఎవరినీ కుక్కలతో పోల్చలేదని షర్మిల స్పష్టం చేశారు. విజయమ్మ లేఖ వచ్చిన తరువాత కూడా తమపై విమర్శలు కొనసాగుతుండటంతోనే మొరగడం కుక్కల నైజం అన్నానని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్. డి. విజయ జ్యోతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్, నియోజకవర్గ ఇన్చార్జ్ లు ధ్రువ కుమార్ రెడ్డి, ఇర్ఫాన్, శివ మోహన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజరు సుశీల్ కుమార్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మాయాన అర్షమతుల్లా ఖాన్, నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, పాలగిరి శివ, పార్టీ నాయకులు పాల్గన్నారు.

# పుకార్లు నమ్మొద్దు.. జిల్లాలో ఇంధన కొరత లేదు

**హైదరాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 25 :-**

నగరంలో ఇంధన కొరత ఉందంటూ జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు. నగరంలో దాదాపు 60 రోజులకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన వెల్లడించారు. ఇంధన సరఫరాపై తలెత్తిన అపోహల నేపథ్యంలో బుధవారం టీజీసీసీసీలో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, అదనపు సీపీ తఫ్సీర్ ఇక్బాల్, జాయింట్ సీపీ శ్వేత, సివిల్ సప్లై అధికారులతో కలిసి ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనర్ మాట్లాడుతూ ఆయిల్ కంపెనీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, నగర వ్యాప్తంగా సరఫరా నిరాటంకంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు ఒక్కసారిగా పెట్రోల్ బంకులకు వచ్చి వాహనాలకు ఫుల్ ట్యాంకులు చేయించుకోవడం వల్ల అకస్మాత్తుగా డిమాండ్ పెరిగి, కొన్ని చోట్ల తాత్కాలికంగా నో స్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయని, దీనిని కొరతగా భావించవద్దని తెలిపారు. తప్పుడు ప్రచారాల వల్ల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 22న 3,024 కిలోలీటర్ల ఇంధనం అమ్ముడవగా, 23న ఆ సంఖ్య రెట్టింపై 6,400 కిలోలీటర్లకు చేరుకుందని, జనం ఆందోళన చెందడం వల్లే అమ్మకాలు ఈ స్థాయిలో పెరిగాయని తెలిపారు. ముఖ్యంగా నిబంధనలకు విరుద్ధంగా బాటిళ్లు, డబ్బాల్లో లూజ్ పెట్రోల్ లేదా డీజిల్ విక్రయిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వ్యాప్తి చేస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేసే వారిపై నిఘా ఉంచామని, అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. కమిషనరేట్ పరిధిలోని 240 పెట్రోల్ బంకుల్లో పరిస్థితిని సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు.

**కలెక్టర్ హరిచందన దాసరి..** జిల్లాలో పెట్రోలియం ప్రొడక్ట్స్ పై కృత్రిమ కొరత సృష్టిస్తే కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ సంస్థలు, సివిల్ సప్లై అధికారులతో పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, ప్రజల సౌకర్యార్థం ప్రత్యేకంగా కలెక్టరేట్ నందు కంట్రోల్ రూం ను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రజలు పెట్రోలియం ప్రొడక్ట్స్ వినియోగంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే 040 23202113 కాల్ చేసి వినియోగదారులు సమస్యలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు ప్రస్తుతం హైదరాబాద్ జిల్లా పరిధిలోని 185 బంకుల్లో ఇంధన సరఫరా సజావుగా సాగుతోందని, ప్రజలు ఆందోళనతో బంకుల వద్ద రద్దీ పెంచవద్దని కోరారు. నిత్యావసర సేవలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, ఎప్పటికప్పుడు నిల్వలను పరిశీలిస్తున్నామని అలాగే రెవిన్యూ, పోలీస్, సివిల్ సప్లై సిబ్బందిని పెట్రోల్ బంకుల వద్ద పర్యవేక్షణ కై నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో యంత్రాంగం అప్రమత్తంగా ఉందని ఆమె పేర్కొన్నారు. హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్, బీపీసీఎల్ తదితర ఆయిల్ కంపెనీ డిపోల్లో తగినంత నిల్వలు ఉన్నాయని, ట్యాంకర్ల ద్వారా నిరంతర సరఫరా జరుగుతోందని తెలిపారు. సరఫరా వ్యవస్థ పూర్తిగా సజావుగా కొనసాగుతోందని, ప్రజలు వాస్తవాలను గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## రైతుల ఖాతాల్లో లక్ష కోట్లు!

దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ చేయని సాహసం తెలంగాణలో చేశామని, రెండేళ్లలో వివిధ పథకాల కింద రూ.లక్ష కోట్లను రైతుల ఖాతాల్లో వేశామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం అసెంబ్లీలో వ్యవసాయశాఖ బడ్జెట్ ఆమోదం సందర్భంగా ఆయన మాట్లాడారు. రుణమాఫీ జరగలేదంటూ విపక్షాలు విమర్శలు చేయడం తగదని, తమ హామీ మేరకు రైతులకు రుణమాఫీ చెల్లింపులు చేశామని అన్నారు. రూ.2 లక్షలలోపు పంటరుణాలు ఉన్నవారికి మాఫీ వర్తింపజేశామని చెప్పారు. అర్హులైన 25 లక్షల రైతుల ఖాతాలకు రూ.20 వేల కోట్లకు పైగా సొమ్మును జమ చేశామన్నారు. ఇకపై విపక్షాలు మరెక్కడా రుణమాఫీపై మాట్లాడొద్దని సూచించారు. కాగా, రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు పెంచుతున్నారంటూ సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదాయం పెంచుకోవాలని, ప్రజలను తాగుబోతులను చేసి.. వారి సంసారాలను కూల్చాలన్న ఆలోచన తాము చేయడం లేదన్నారు. గత ప్రభుత్వమే ఇలాంటివి చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో.. గులాబీ కండువా కప్పుకొన్న వారికే దళితబంధు ఇచ్చారని సంక్షేమశాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలకతీతంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.

**పంటల మార్పిడిని ప్రోత్సహించాలి: తుమ్మల** రాష్ట్రంలో పంటల మార్పిడిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులకు అధిక ఆదాయం వచ్చే పంటలు, నష్టం వాటిల్లని పంటలను సాగు చేయించేలా చూడాలన్నారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో పంటల మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. ఆయిల్‌పామ్ సాగు.. రైతులకు ఆదాయం తెచ్చే పంట అని, రాష్ట్రంలో 22 లక్షల ఎకరాల్లో ఈ పంట సాగుకు అవకాశం ఉందని తెలిపారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు బాలునాయక్, కసిరెడ్డి నారాయణరెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి సహా పలువురు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల సమాధానమిచ్చారు. రాష్ట్రంలో అకాల వర్షాలతో నష్టపోయిన పంటల అధ్యయనం జరుగుతోందని, నివేదిక రాగానే వారికి న్యాయం చేస్తామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రూ.500 కోట్లతో 5లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 126 గోదాములు నిర్మించామని తెలిపారు. వచ్చే రెండేళ్లలో మరో 5 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాములు నిర్మించేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 80.54 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో 1,377 గోదాములు ఉన్నాయని వెల్లడించారు. మార్కెటింగ్ శాఖలో ఇప్పటివరకు రూ.116 కోట్లు ఖర్చు చేశామని, ప్రస్తుత సీజన్ కోసం సుమారు రూ.40 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ఈ సీజన్ కోసం ఇప్పటికే 2,63,675 టార్పాలిన్‌లు అందుబాటులో ఉండగా, మరో 60,771 టార్పాలిన్‌లు ఆర్డర్ చేశామని, ఎలక్ట్రానిక్ వెయింగ్ స్కేల్స్ 15,518 అందుబాటులో ఉండగా, మరో 2,989 ఆర్డర్ ఇచ్చామని, ప్యాడీ క్లీనర్లు, మొబైల్ గ్రెయిన్ డ్రైయర్లు సహా మరికొన్ని వస్తువులను ఆర్డర్ చేశామన్నారు.



# తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ కొరత

రాష్ట్ర ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని సూచించింది. పీఆర్ఎస్‌వో(ఖఖాక్ష)లకి విరుద్ధంగా ప్రజలు, బంకుల యాజమాన్యాలు ప్రవర్తించవద్దని చెప్పింది. అవసరాన్ని బట్టి మాత్రమే పెట్రోల్, డీజిల్ కొనాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. సప్లయ్ చైన్స్ సరిగ్గా పని చేస్తున్నాయని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని తెలిపింది. మరోవైపు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(ఃఖఅఏ) అడ్వైజరీ జారీ చేసింది. పెట్రోల్, డీజిల్ కొరత వదంతులు పూర్తిగా నిరాధారమైనవని తెలిపింది. భారతదేశంలో పుష్కలంగా ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా సరఫరా నడుస్తోందని.. బీపీసీఎల్ పూర్తిస్థాయిలో పనిచేస్తోందని అడ్వైజరీలో తెలిపింది. పెట్రోల్, డీజిల్ కొరతతో రాష్ట్రవ్యాప్తంగా వాహనదారుల ఆందోళన నేపథ్యంలో తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ స్పందించింది. పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న వదంతులు పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేసింది. సోషల్‌మీడియాలో వస్తున్న ప్రచారాలతో తప్పుడు ప్రచారాల కారణంగా ప్రజలు అనవసరంగా పెట్రోల్ బంకులను పరుగులు తీస్తూ, ట్యాంకులు నింపుకుంటున్నారని తెలిపింది. ఈ భయాందోళనల కారణంగా సాధారణ స్థాయి కంటే 2.5 నుంచి 3 రెట్లు అధికంగా అమ్మకాలు జరుగుతు న్నాయని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ తెలిపింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలి కంగా ఇంధన నిల్వలు తగ్గినట్లు కనిపిస్తున్నాయని పేర్కొంది. రాష్ట్రంలో ఎలాంటి ఇంధన కొరత లేదని స్పష్టంచేసింది. ఊఖఅఏ, ఎక్షఅఏ, ఃఖఅఏ సంస్థల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయని.. సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతుందని తెలిపింది. పెట్రోల్ లేదా డీజిల్‌ను క్యాన్లలో నిల్వ చేయడం ప్రమాదకరమని.. ఇది ఖఇ౯ాక్ష నిబంధనలకు విరుద్ధమని పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. ఇంధనాన్ని తప్పుగా నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం తెలిపింది. భయాందోళనలతో అధికంగా ఇంధనాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని సూచించింది.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

కాంగ్రెస్ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్యకర్తల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తానంటూ శపథం చేశారు. తనను నమ్ముకున్న అనుచరులకి పదవులు రాకపోతే పార్టీలో కొనసాగడం అవసరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలోనూ తాను న్యాయవాదిని అయినా పట్టించు కోలేదన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలని హింసించి కొట్టించినవారిని గద్దెనెక్కిస్తే ఎలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మాది అన్న ఫీలింగ్ మావారికి లేదని.. గాంధీభవన్‌లో ఫిరాయింపుల ఎమ్మెల్యే ఉంటే సమావేశంలో ఎలా పాల్గొంటారన్నారు. రాహుల్ గాంధీ ఫాంచ్ న్యాయ్ అని రాజ్యంగం పట్టుకొని తిరుగుతే ఇక్కడ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నారన్నారు. ఈ వయస్సులో నేను పార్టీ మారి ఎం చేస్తాను. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో తలదూర్చితే నేను ఎలా భరిస్తాను. నేను ఇరవై మాసాలు ఓపిక పట్టాను. కాంగ్రెస్ పార్టీలో నన్ను అడుక్కునే స్థాయికి పట్టుకొచ్చారు. మీనాక్షి నటరాజన్ ఎనభై శాతం సీట్లు నాకే ఇస్తామని మాట ఇచ్చారు.. ఆ మాట పట్టించుకోలేదు. నాకు టికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎలా చెబుతాడు. పదవులు కావాలనుకుంటే నేను బీఆర్ఎస్‌లోకి వెళ్లేవాడిని. పీసీసీ అధ్యక్షుడు కావాల్సి నోడిని నా హక్కుల కొసం పోరాటం చేసే పరిస్థితి వచ్చింది. జీవన్ రెడ్డి అణగదొక్కాలన్నదే మీ ఆలోచన. చంద్రబాబు, కేసీఆర్‌ల మీద పోరాటం చేశాను.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తాను. అడుగులకి మడగులు ఒత్తేటోళ్ళే మీకు కావాలా? రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడిచే వాణ్ని అణగదొక్కారు. బతకవచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం సపహాదారుడా? పోచారం ఇప్పటివరకు ఏం సలహాలు ఇచ్చాడని సీనియర్ నేత జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంలో రాహుల్ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వం ప్రవర్తిస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. హైకమాండ్ తీరు, పార్టీలోకి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను తీసుకున్న కారణంగానే మనస్తాపంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ కష్టార్జితమని.. పదేళ్లు తమను ఇబ్బంది పెట్టిన వారిని తీసుకువచ్చి పార్టీలో చేర్చుకుంటారా? అంటూ ధ్వజమెత్తారు. తెలంగాణ కాంగ్రెస్ నిర్ణయాలు జాతీయస్థాయిలో ప్రభావితం చూపబోతున్నాయని.. 'జై భీమ్-జై సంవిధాన్-జై బాపు' నినాదాలకు తూట్లు పొడిచారంటూ విమర్శించారు. కాంగ్రెస్‌ను వీడటం బాధగా ఉన్నా తప్పడం లేదంటూ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వివరించారు.

## కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

అంతేకాకుండా, కవిత తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ఇదే సందర్భంలో వెల్లడించవచ్చని చర్చ జరుగుతోంది.

# రేవంత్ రెడ్డికి దమ్ముంటే నాపై పోటీకి రావాలి

కొట్టాలో బాగా తెలుసని, సమయం వచ్చినప్పుడు బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే వేరే వాళ్లను పంపడం కాకుండా, నేరుగా సిద్దిపేటలో తనపై పోటీకి రావాలని బహిరంగ సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు రైతులను కూడా దారుణంగా మోసం చేసిందని హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైన రేవంత్ సర్కారుపై ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని ఆయన విశ్లేషించారు. ఇదే సమయంలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అంశాలపై స్పందిస్తూ, తాము ఈ మార్పులను స్వాగతిస్తున్నామని తెలిపారు. పునర్విభజన వల్ల భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీకే రాజకీయంగా మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, కుటుంబ నియంత్రణను పక్కాగా పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల కేటాయింపులో, నిధుల్లో అన్యాయం జరగడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలోకి వస్తారనే ప్రచారంపై హరీశ్ రావు ఆసక్తికరంగా స్పందించారు. ఆయన వస్తారా లేదా అనేది ఇప్పుడే చెప్పడం కంటే, వేచి చూస్తేనే బాగుంటుందని వ్యాఖ్యానించారు.

# అమ్రాబాద్ గిరిజనులకు పూర్తి అండ

ఒక్కో కుటుంబానికి రూ.15 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నారు. ఈ పథకంలో భాగంగా 160 కుటుంబాలకు నగదు పరిహారం ఇవ్వగా, 257 కుటుంబాలకు ఇల్లు, 5 ఎకరాల భూమిని కేటాయిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బచారం వద్ద ఆధునిక సదుపాయాలతో పునరావాస కాలనీని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం మొత్తం రూ.62.55 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించింది. పునరావాసం తర్వాత గిరిజన కుటుంబాలకు పక్కా ఇళ్లు, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. గిరిజన పిల్లలకు ఆధునిక పాఠశాలలు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు కూడా కల్పించనున్నారు. దేశంలోనే అత్యధిక పరిహారాల్లో ఒకటిగా భావిస్తున్న రూ.15 లక్షల ప్యాకేజ్ ద్వారా గిరిజనులకు ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా, ఈ పునరావాసం ద్వారా సుమారు 1501 హెక్టార్ల అటవీ భూమి పునరుద్ధరణకు అవకాశం లభించనుంది. పులులు, ఇతర వన్యప్రాణుల సంరక్షణకు ఇది కీలకంగా మారనుంది. బచారం పునరావాస కాలనీని మోడల్ గ్రామంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## భాగ్యనగరంలో ప్రయాణికులకు ఆర్టీసీ శుభవార్త

భాగ్యనగరంలో ప్రయాణికులకు టీజీఎస్‌ఆర్టీసీ శుభవార్త చెప్పింది. హైదరాబాద్ నగర పరిధిలోని మెట్రో, ఏసీ డీలక్స్ బస్సుల్లో 30 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. పెట్రోల్, డీజిల్ కొరత వార్తల నేపథ్యంలో ప్రయాణికులకు ఆర్టీసీ ఊరటనిచ్చే వార్త చెప్పింది.



# వేసవిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయండి.

## చలివేంద్రాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద నీడ (షెడ్స్ ) ఏర్పాటు చేయండి. కమిషనర్ ఎన్.మౌర్య.

**తిరుపతి బ్యూరో చీఫ్ మార్చి 25 నంది పత్రిక** వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చలివేంద్రాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద నీడ ( షెడ్స్) ఉండేలా ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. వేసవిలో ఎండ తీవ్రత నుండి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై బుధవారం ఇంజినీరింగ్, హెల్త్ విభాగాల అధికారులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవి కాలంలో నగరంలో అధిక ఉష్ణోగ్రతలు, వేడి తరంగాలు, వడదెబ్బ ప్రభావాన్ని తగ్గించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నగరంలో ప్రధానమైన ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. చలివేంద్రాలలో సురక్షితమైన చల్లని త్రాగునీరు, మజ్జిగ ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. శనివారానికి నగరంలోని అన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని ప్రధాన కూడళ్ళలో, ట్రాఫిక్ సిగ్నల్స్, నడిచి వెళ్లే వారికి, వాహన చోదకులకు ఎండవేడిమి నుండి ఉపశమనం కలిగేలా నీడ( షెడ్ ) ఏర్పాటు చేయాలని తెలిపారు. పారిశుధ్య కార్మికులు ఉండే మస్టర్ పాయింట్లలో చల్లని త్రాగునీరు, వారికి అత్యవసరమైనవి సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. చలివేంద్రాలు, నీడ ఏర్పాటు చేసేందుకు ఎవరైనా దాతలు వస్తే వారితో కలసి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వీధికుక్కలకు ఆహారం అందించే పాయింట్ల వద్ద, పక్షులకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎండ వేడిమి ఎంత ఉంది, తీవ్రత తదితర విషయాలు తెలిపేందుకు, వారికి సాయం అందించేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. నగరంలో వేడి తీవ్రత పెరగకుండా ఉండేలా పచ్చదనం పెంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.



ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో వేడి నుండి ఉపశమనం పొందేందుకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.

. పలుచని, లేత రంగు పత్తి దుస్తులు ధరించాలి

బయటకు వెళ్తే టోపీ / గొడుగు ఉపయోగించాలి

తరచుగా నీరు, ఓ.ఆర్.ఎస్, మజ్జిగ, నిమ్మరసం తీసుకోవాలి

పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉన్న పండ్లు తినాలి

ఉదయం / సాయంత్రం వేళల్లోనే బయట పనులు చేసుకోవాలి

వీలైనంత వరకు నీడలో లేదా చల్లని ప్రదేశాల్లో ఉండాలి

వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారిని ప్రత్యేకంగా జాగ్రత్తగా చూసుకోవాలి.

**ఇవి చేయకూడదు.**

మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు బయటకు వెళ్లకండి తీవ్ర శారీరక శ్రమ చేయకండి

వేడి నేలపై పాదరక్షలు లేకుండా నడవకండి

అధిక చక్కెర పానీయాలు తీసుకోవడం నివారించండి.

ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ రఘువంశీ, అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యామ్ సుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మేనేజర్ హాసీమ్, డి.ఈ.లు తదితరులు పాల్గొన్నారు.

# లింగాపురంలో ఉచిత పశు వైద్య శిబిరం




**బండి ఆత్మ కూరు నంది పత్రిక మార్చి 25 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆత్మకూర్ మార్కెట్ యార్డు కమిటీ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించగా మార్కెట్ యార్డు చైర్మన్ వంగాల వెంకట కృష్ణారెడ్డి ప్రారంభించారు. శిబిరంలో 40 పశువులకు గర్భ సంబంధిత ఎదకు రాని పశువులు,చూడి పరీక్షలు, తిరిగి సమస్యలకు చికిత్సలు చేశారు. చికిత్సల అనంతరం రైతులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 100 పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు చేయడం జరిగింది. దూడలకు,గేదెలకు, జీవాలకు నట్టల నివారణ మందులు సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటేశ్వర్లు,వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి వై వి సుబ్బారెడ్డి, సూపర్వైజర్ సుభాష్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్లు సిద్దయ్య, నాగేశ్వరరెడ్డి,మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు అమరుద్, శేషమ్మ,గ్రామ నాయకులు హేమ సుందర్ రెడ్డి,నంద్యాల కృష్ణారెడ్డి,పిట్టం కృష్ణారెడ్డి, సద్దాం హుస్సేన్, పరశురాం రెడ్డి,మోత్కూరు, బండి ఆత్మకూరు పశువైద్యులు కిషోర్ కుమార్ రెడ్డి, అనూష, జేవివో లక్ష్మీనారాయణ సునీల్ కుమార్, ఆహేలు అర్జున్,సతీష్, శివశంకర్ రెడ్డి, గోపాలమిత్ర శంకర్, సుధాకర్ రెడ్డి మార్కెట్ యార్డ్ సిబ్బంది రైతు సోదరులు పాల్గొన్నారు.

# శాంతినికేతన్ విద్యార్థుల ఘనత.

## కేసీసీఎం సైన్స్ ఒలింపియాడ్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకుల పంట!






**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 25 ( నంది పత్రిక )** క్రాంతినగర్‌లోని శ్రీ శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక 'కల్పనా చావ్లా క్రియేటివ్ మైండ్స్' ప్రాజెక్ట్ వర్క్ బెస్ట్ ఒలింపియాడ్లో తమ మేధస్సును చాటిచెప్పారు. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి నంద్యాల జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.

**విజేతల వివరాలు:** జే.సి. సంతోష్ (8వ తరగతి): తన వినూత్న ప్రాజెక్ట్ పనితీరుతో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ కైవసం చేసుకున్నాడు. కె. సంతోష్ (6వ తరగతి): చిన్న వయసులోనే అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ సాధించి అందరినీ ఆశ్చర్యపరిచాడు.

**ఘనంగా సత్కారం:** ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల ఛైర్మన్ సుధాకర్ గారు విజేతలకు మెడల్స్, సర్టిఫికేట్స్ , మెమెంటోలను అందజేసి అభినందించారు.

**ఆయన మాట్లాడుతూ,** "విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల సమర్థమైన మార్గదర్శకత్వం కలిసివస్తే ఎలాంటి విజయాలనైనా సాధించవచ్చని ఈ ఫలితాలు నిరూపించాయి. భవిష్యత్తులో మన విద్యార్థులు జాతీయ స్థాయిలో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు. ఈ విజయం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# నంద్యాల మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం



## పారిశుధ్యం, సుందరీకరణ, ఆదాయ వనరుల పెంపుపై ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 25 ( నంది పత్రిక )** నంద్యాల మునిసిపాలిటీని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లి ఉత్తమ మునిసిపాలిటీగా నిలబెట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుధవారం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆమె, పట్టణ అభివృద్ధికి సంబంధించిన ప్రాధాన్యత అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మరియు స్పెషల్ అధికారి రాజకుమారి మాట్లాడుతూ పట్టణంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి, ఆదాయ వనరుల పెంపు, పౌర సేవల మెరుగుదల వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించే విధంగా కార్యాచరణ రూపొందించాలని, ప్రతి విభాగం సమన్వయంతో పని చేస్తేనే మునిసిపాలిటీ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా, పట్టణ అభివృద్ధి పనులను సమయపాలనతో పూర్తి చేయాలని, పనుల నాణ్యతపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. నంద్యాల మున్సిపాలిటీ జిల్లా కేంద్రంగా ఉండటంతో అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, అందుబాటులో ఉన్న వనరులతో పాటు కొత్త వనరులను సృష్టిస్తూ మునిసిపాలిటీని ప్రగతి పథంలో నడిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నగర పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశిస్తూ, ప్రతి ఇంటి నుండి 100 శాతం చెత్త సేకరణ జరగాలని సూచించారు. సేకరించిన చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెస్ చేసి తడి చెత్త నుండి ఎరువు తయారీ, పొడి చెత్త ద్వారా సంపద సృష్టి చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. పాత డంపింగ్ యార్డుల్లో పేరుకుపోయిన చెత్తను బయో మైనింగ్ ద్వారా తొలగించి నగరాన్ని పరిశుభ్రంగా మార్చుతామని చెప్పారు. మునిసిపాలిటీలో విలీనమైన ఆరు గ్రామాల్లో పారిశుధ్యం మరియు తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అలాగే నగర ప్రవేశ ద్వారం నుండి అంతర్గత ప్రాంతాల వరకు సుందరీకరణ పనులు చేపట్టి, విస్తృతంగా పచ్చదనం పెంచుతామని తెలిపారు. ఈ చర్యల ద్వారా నంద్యాలను స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్స్‌లో ముందంజలో నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధుల కోసం మునిసిపల్ ఆదాయ వనరులను పెంపొందించడం అత్యవసరమని, హౌస్ టాక్స్, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, బిల్డింగ్ ప్లాన్ చార్జీలు, ఖాళీ స్థలాల పన్నులు తదితరాలను ప్రజలు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. బకాయిలపై సమీక్ష నిర్వహించి ఆదాయం పెంచే మార్గాలను అన్వేషిస్తామని తెలిపారు. మంత్రి, ప్రజా ప్రతినిధులు మరియు అధికారులతో సమన్వయం చేసుకుంటూ నంద్యాల మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ స్పష్టం చేశారు.



# మార్చి 29వ తేదీ న నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

## 15 సంవత్సరంలోపు బాల బాలికలకు ప్రత్యేక విభాగాలలో

## పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో

## రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 25 ( నంది పత్రిక )** ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29 వ తేదీ ,ఆదివారం ఉదయం 9 గంటల కు పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోని జింకాన్ డ్రాయింగ్ హాల్ నందు నంద్యాల జిల్లా స్థాయి 15 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్.రవికృష్ణ,కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని,నంద్యాల జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు జూన్ నెలలో గుడివాడలో జరగబోవు రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారని తెలిపారు. చెస్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ శైలేంద్ర కుమార్, ఎన్.ఆర్.జి. చెస్ అకాడమీ గౌరవ అధ్యక్షులు రాజేష్, పర్యవేక్షకులు వెంకట్రావు, ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొంటారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 9010451585.

# పరిహారం ఇవ్వకుండా పనులు చేస్తే ఎలా?

## జాతీయ రహదారి పనులను అడ్డుకున్న రైతులు

**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 25:** నంద్యాల జిల్లా నుండి కల్వకుర్తి జాతీయ రహదారి పనులను అడ్డుకున్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామ సమీపంలో జరుగుతున్న రహదారి పనులను గురువారం అడ్డుకున్నారు. ఏ కోడూరు గ్రామం పేద రైతులు గత 70 సంవత్సరాల నుండి అనుభవిస్తూ పంటలు పండించుకొని వచ్చిన ఆదాయంతో జీవనం చేస్తున్న పేద రైతుల భూముల్లో ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా నిర్మాణ పనులు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ రోడ్డు పనులను సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకుడు రత్నమయ్య, వ్యవసాయ కార్మికసంఘం నాయకుడు డేవిడ్, సిఐటియు మండల కార్యదర్శి రాజులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి పేదలు అనుభవిస్తున్న భూములలో ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా నిర్మాణ పనులు చేపట్టడంలో గతంలో అనేక సార్లు జిల్లా కలెక్టర్ మండల అధికారుల దృష్టికి నేషనల్ హైవే అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని పేర్కొన్నారు. సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం తప్ప రైతుల గోడు వినియోపరిస్థితి లేదని తాత ముత్తాతల కాలం నుండి అనుభవంలో ఉన్న భూములకు పైసా చెల్లించకుండా ఎలాంటి నష్టపరిహారం ఇవ్వక పోవడాన్ని బట్టి చూస్తే, రైతుల నోటికాడి కూడు తీయడమే అని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మండల అధికారులు రైతుల సమస్యను పరిష్కరించి నష్టపరిహారం చెల్లించి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కుళాయి స్వామి, కెవిపిఎస్ నాయకులు చంద్రబాబు, కౌలు రైతుల సంఘం నాయకుడు నరసింహులు మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్టం అమలు చేసి పేద రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని రోడ్డు పనులు అడ్డుకుంటామని పేర్కొన్నారు. నిర్మాణపు పనులు అడ్డుకోవడంతో నేషనల్ హైవే అధికారి పిఆర్ఓ శ్రీనివాసులు రైతులు ప్రజాసంఘాల నాయకులతో చర్చించి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పేద రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో కార్యక్రమాన్ని విరమించుకున్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు లింగన్న, వెంకటేశ్వర్లు, ఓబుళపతి భూములు కోల్పోయిన రైతులు పాల్గొన్నారు.






# నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం అందించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక....**అన్న క్యాంటీన్ల ద్వారా ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు.బుధవారం ఆదోని పట్టణంలోని ప్రసూతి ఆసుపత్రి సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్న క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత, సరఫరా విధానం సేవలను పరిశీలించారు. అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న వారితో కలెక్టర్ మాట్లాడుతూ భోజనం ఎలా ఉంది, సరిపడేంతగా పెడుతున్నారా, ఎక్కడి నుంచి వచ్చారు అని ఆరా తీశారు? కౌతాళం నుండి బ్యాంకు పని నిమిత్తం వచ్చామని, ఎప్పుడైనా ఇక్కడికి పని మీద వచ్చినప్పుడు అన్న క్యాంటీన్‌లోనే భోజనం చేస్తామని, భోజనం రుచిగా ఉంటుందని, సరిపడేంత పెడతారని తెలిపారు. అనంతరం కలెక్టర్ క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ భోజన నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని, పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అన్న క్యాంటీన్ వద్ద ఒక షెడ్డు ఏర్పాటు చేయించాలని అన్న క్యాంటీన్ సిబ్బంది కలెక్టర్ ను కోరగా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కలెక్టర్ స్వయంగా ప్రజలకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, ఆదోని తహసిల్దార్ శేషఫణి, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి చివరి నాటికి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎలెక్టోరల్ మ్యాపింగ్ పూర్తి చేయాలి.

## జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి



**కర్నూలు, నంది పత్రిక....**మార్చి చివరి నాటికి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను వారం రోజులలో పూర్తి చేయాలన్నారు. ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైందన్నారు. తహసీల్దార్లు, బీఎల్ఓలు మరియు సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేసి ఎలెక్టోరల్ మ్యాపింగ్ లో పురోగతి తీసుకొని రావాలన్నారు. ప్రతి బూత్ స్థాయిలో ఖచ్చితమైన డేటా నమోదు జరగాలనీ, ఎలాంటి పొరపాట్లు లేకుండా సమగ్రంగా మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, తహసిల్దార్ శేషఫణి, డిఎల్పివో తిమ్మక్క, మున్సిపల్ కమిషనర్ నహీమ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన, వేగవంతంగా వైద్య సేవలు అందించాలి





## ఓపీ కౌంటర్ లు అదనంగా ఏర్పాటు చేయండి

## ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవల పై సంతృప్తి వ్యక్తం చేసిన పేషెంట్ లు - జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక.....**ఆస్పత్రుల్లో రోగులకు నాణ్యమైన, వేగవంతంగా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వైద్యాధికారులను ఆదేశించారు.బుధవారం ఆదోని లో ప్రభుత్వ సర్వజన వైద్యశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఓపీ, ఆర్థో, సర్జికల్, ఫార్మసీ, మేల్, ఫీమేల్ మెడికల్ వార్డు, టెలీ రేడియాలజీ, ఆపరేషన్ థియేటర్ తదితర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ట్రీట్మెంట్ తీసుకుంటున్న మెహబూబ్ బీ అనే పేషెంట్ తో మాట్లాడుతూ డాక్టర్లు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందిస్తున్నారా? మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారా? అని ఆరా తీశారు.. పేషెంట్ మాట్లాడుతూ బయట ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులతో పోలిస్తే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండి ట్రీట్మెంట్ చాలా బాగా అందిస్తున్నారని తెలిపారు. అదే విధంగా భోజనం విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవని, చాలా బాగా ఉందని తెలిపారు. ఇతర పేషంట్లతో కూడా కలెక్టర్ మాట్లాడి, వారి ఆరోగ్య విషయాలను గురించి తెలుసుకున్నారు.ఆర్థో, సర్జికల్ ఓపీ విభాగంలో పర్యటించి కేసుల నమోదు గురించి పరిశీలించారు.. పేషెంట్ వివరాలను మాన్యువల్ గా ఎంట్రీ చేయడంతో పాటు వారు తీసుకుంటున్న చికిత్స సంబంధిత వివరాలను అన్నిటిని నెక్స్ట్ జెన్ పోర్టల్ లో తప్పకుండా అప్లోడ్ చేయాలని కలెక్టర్ జనరల్ సర్జన్ ను ఆదేశించారు. ఫార్మసీ స్టోర్ ను పరిశీలిస్తూ మందులు అందుబాటులో ఉన్నాయా, త్వరలో గడువు ముగియనున్న మందులు ఏవి ఉన్నాయని ముందుగానే వెరిఫై చేసుకోవాలన్నారు.. మందుల కొరత చోటు చేసుకోకుండా ముందుగానే స్టాక్‌ను అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.మేల్, ఫీమేల్ మెడికల్ వార్డు లను పరిశీలిస్తూ టెస్ట్ లకు బయట రాసి పంపిస్తున్నారా? వైద్యులు సరైన సమయానికి అందుబాటులో ఉండి ట్రీట్మెంట్ ఇస్తున్నారా? టాయిలెట్ లు ఏ విధంగా ఉన్నాయి? అని ఆరా తీశారు.. వైద్యులు అందుబాటులో ఉండి ట్రీట్మెంట్ ఇస్తున్నారని, టెస్ట్ లకు బయటికి పంపడం లేదని, వైద్యులు అందిస్తున్న వైద్య సేవల పై పేషెంట్ లు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి రోజు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు దాదాపు 700 మందికి పైగా వస్తున్న నేపథ్యంలో ఓపీ కౌంటర్ లు అదనంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. ఆపరేషన్ థియేటర్ ను పరిశీలిస్తూ నెలకు ఎన్ని కేసులు నమోదు అవుతున్నాయి? అందులో మేజర్, మైనర్ కేసులు ఎన్ని ఉన్నాయని, వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల పర్యవేక్షణ, మందుల పంపిణీ, భోజన సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేసిన రోగులు అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఆసుపత్రిలో ఓపి చాలా ఎక్కువగా ఉందని, రోజుకు సుమారు 600 నుండి 700 మంది రోగులు వస్తున్నారన్నారు. ఆసుపత్రిలో వైద్యులు ఉన్నారు, స్టాఫ్ నర్సులు మరియు పారామెడికల్ సిబ్బంది కొంత కొరత ఉందన్నారు.

సంబంధిత అధికారులతో చర్చించి ఆ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. వైద్యులు రోజుకు మూడుసార్లు వచ్చి రోగులను పరీక్షిస్తున్నారని, మందులు సరిగ్గా అందుతున్నాయని, ఆసుపత్రిలో భోజన సదుపాయం బాగుందని రోగులు తెలిపారన్నారు. టాయిలెట్లు పరిస్థితి మెరుగుపరచాలని, కొంతమేర మరమ్మత్తులు చేపట్టాలన్నారు. టాయిలెట్ల మరమ్మతుల కోసం ఏపిఎంఎస్ఐడిసి సిబ్బందితో అంచనాలు వేయించి, చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా సెల్యులైటిస్ వంటి ఇన్ఫెక్షన్ కేసులకు ప్రైవేట్ ఆసుపత్రుల కంటే ఇక్కడే మెరుగైన వైద్యం అందుతోందని రోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, ఆదోని జీజీహెచ్ సూపరింటెండెంట్ నాగరాజు, కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఏఓ సింధు సుబ్రమణ్యం, డి సి హెచ్ ఎస్ జఫ్రుల్లా, ఆదోని తహసిల్దార్ శేషపాణి, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూల్ మెడికల్ కాలేజీకి అరుదైన గౌరవం.. “

## సర్టిఫికెట్ ఆఫ్ హానర్స్“ అందించిన జిప్మర్....

## వివిధ దేశాల “అంతర్జాతీయ మెడికల్ సదస్సులో కేఎంసి విద్యార్థుల ప్రతిభ“



**కర్నూలు నంది పత్రిక.....** పుదుచ్చేరి రాష్ట్రంలోని జిప్మర్ వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న వివిధ దేశాల అంతర్జాతీయ యూజీ వైద్య విద్యార్థుల వైద్య సదస్సు “కొయిసైన్సెస్ 8.0(ఓ)“ మార్చి 13,14,15 తేదీలలో పుదుచ్చేరి లో నిర్వహించడం జరిగింది. ఈ అంతర్జాతీయ సదస్సులో 13 స్థాయిలలో జరిగిన అత్యంత కఠినమైన డిబేట్ పోటీలలో ఫైనల్ రౌండ్ కు రష్యా, జార్జియా, ఎయిమ్స్ ఢిల్లీ, పుదుచ్చేరి జిప్మర్, కర్నూల్ మెడికల్ కాలేజ్ విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. హోరాహోరీగా జరిగిన అంతర్జాతీయ స్థాయిలో ఫైనల్ రౌండ్ లో కర్నూల్ మెడికల్ కాలేజీ విద్యార్థి ఫైనల్ సంవత్సరం విద్యార్థి “ఏ.కార్తీక్“ ప్రథమ స్థానం సాధించడం జరిగింది. ఈ అంతర్జాతీయ సదస్సులో ప్రథమ స్థానం సాధించి కర్నూలు మెడికల్ కాలేజీకి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన కార్తీక్ గతం లో కూడా జాతీయ స్థాయి వైద్య సదస్సులో కేస్ ప్రజెంటేషన్ లో ప్రథమ స్థానం లో రావడం ఇలా కేయంసి విద్యార్థి జాతీయ స్థాయిలో అద్భుత విజయాలు సాధిస్తుండటం పట్ల అడిషనల్ డీఎంఈ & మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం వల్ల కర్నూలు మెడికల్ కాలేజ్ కి జిప్మర్ “సర్టిఫికెట్ ఆఫ్ హానర్స్“ అందించడం జరిగింది. ఈ సర్టిఫికెట్ ద్వారా ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ నాయకత్వాన్ని, కమ్యూనిటీ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. అరుణ మార్గదర్శకత్వాన్ని(మెంటార్) జిప్మర్ వారు ప్రత్యేకంగా ప్రశంసించడం జరిగింది. ఈ సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా 165కి పైగా దేశాల నుండి వచ్చిన సుమారు 250 మంది వైద్య విద్యార్థులతో పాటు, భారతదేశం నలుమూలల నుండి సుమారు 6,000 మంది వైద్య విద్యార్థులు, ప్రతినిధులు పాల్గొనడం విశేషం.ఈ సదస్సులో నిర్వహించిన డిబేట్ పోటీలు అత్యంత కఠినమైన, బహుళస్థాయి విధానంలో సాగాయి. మొత్తం 13 స్థాయిలుగా జరిగిన ఈ పోటీలలో మొదటి రోజు అయిన మార్చి 13న మొదటి 7 స్థాయిలు నిర్వహించగా, ప్రతి స్థాయిలో పాల్గొనేవారికి ఒక అంశం ఇచ్చి 5 నిమిషాల సమయం ఆలోచనకు ఇచ్చి, అనంతరం 10 నిమిషాల పాటు వాదించాల్సి ఉంటుంది. తదుపరి జరిగిన మిగిలిన 6 స్థాయిల్లో పోటీ మరింత ఉత్కంఠభరితంగా కొనసాగింది. ఈ దశలో పాల్గొనేవారికి టాపిక్‌ను ప్రత్యక్షంగా ఇచ్చి, మొదటి 5 నిమిషాలు అనుకూలంగా వాదించాల్సి ఉండగా, బజర్ మోగిన వెంటనే అదే అంశంపై ప్రతికూలంగా వాదించాల్సి ఉంటుంది. ఈ విధంగా జ్ఞానం, తక్షణ స్పందన, మరియు వాదన నైపుణ్యాన్ని పరీక్షించే ఈ కఠిన ప్రక్రియలో అన్ని స్థాయిలను విజయవంతంగా పూర్తి చేసిన ఐదుగురు మాత్రమే ఫైనల్‌కు ఎంపికయ్యారు. మార్చి 14న జరిగిన ఫైనల్ రౌండ్‌లో, ఒక వైద్య సంబంధిత అంశంపై 10 నిమిషాల పాటు సెమినార్ ఇవ్వాల్సి ఉండగా, అనంతరం 16 మంది న్యాయనిర్ణేతల ప్యానెల్ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ అత్యంత కఠినమైన దశను సమర్థంగా ఎదుర్కొని, కార్తీక్ అంతర్జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి విశిష్ట గౌరవాన్ని అందుకున్నారు. ఈ విజయం సాధించడం వల్ల కర్నూలు మెడికల్ కాలేజీకి ఒక అరుదైన గౌరవం కూడా దక్కింది. గత ఎనిమిదేళ్లుగా నిర్వహిస్తున్న ఈ సదస్సు చరిత్రలో తొలిసారిగా ఈ గౌరవం కర్నూలు మెడికల్ కాలేజీకి దక్కడం విశేషం. ఈ సదస్సుకు కర్నూలు మెడికల్ కాలేజీ నుండి మొత్తం ఏడుగురు విద్యార్థులు మనోగ్నా రెడ్డి, కిల్లి కావ్య, హరిత రెడ్డి, జీవి వెంకట కార్తీక్ సాయి, అజయ్ సాయి, శబరీష్ తదితరులు హాజరై, డిబేట్‌తో పాటు క్విజ్, వర్క్‌షాప్స్, సింపోజియంలలో చురుకుగా పాల్గొన్నారు.

# బస్సుల ద్వారా మాదకద్రవ్యాల సరఫరాపై నిఘా ఉంచాలి






## సెట్కూరు సీఈఓ డా. కె. వేణుగోపాల్

**కర్నూలు నంది పత్రిక.....** సెట్కూరు యువజన సర్వీసుల శాఖ & ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో ఏపీఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాలలో “బస్సుల ద్వారా మాదకద్రవ్యాల సరఫరా నిఘా, డ్రగ్స్ దుర్వ్యసనాలు“ అంశంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సెట్కూరు సీఈఓ డా. కె. వేణుగోపాల్ మాట్లాడుతూ, సమాజాన్ని, ముఖ్యంగా యువతను పట్టిపీడుతున్న “డ్రగ్స్ రవాణా“ తీవ్ర సమస్య అని తెలిపారు. సాధారణంగా డ్రగ్స్ చీకటి గదులు లేదా రహస్య ప్రదేశాల్లోనే జరుగుతాయని అనుకుంటాము కానీ, ప్రస్తుతం స్మగ్లర్లు పార్సెల్స్ రూపంలో బట్టలు, పుస్తకాలు లేదా ఇతర వస్తువుల్లో దాచుకొని బస్సుల ద్వారా పంపుతున్నారు. ప్రయాణికుల ముసుగులో బ్యాగుల్లో మాదకద్రవ్యాలు దాచి, సాధారణ ప్రయాణికులవలె నటిస్తూ నగరాల మధ్య రవాణా చేస్తున్నారని వివరించారు.బస్సు డ్రైవర్లు, కండక్టర్లు డ్రగ్స్ సరఫరాపై అప్రమత్తంగా ఉండి నిఘా పెట్టుకోవాలని కోరారు. డ్రైవర్లు సిగరెట్లు, మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సిగరెట్లతో ప్రారంభమై మత్తు పదార్థాల వైపు దారి తీస్తుందని హెచ్చరించారు. చుట్టుపక్కలవారు, బస్సుల్లో ప్రయాణించే యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈగల్ టీమ్ సబ్-ఇన్స్పెక్టర్ సృజన్ కుమార్ మాట్లాడుతూ, రాయలసీమ ప్రాంతంలో గంజాయి బస్సుల ద్వారా సరఫరా అవుతున్నట్లు గమనించి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రగ్స్ సరఫరా చేస్తే 30 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందని, బస్సు సిబ్బంది సహకరిస్తే బస్సు సీజ్ చేసి విచారణ జరుపుతామని హెచ్చరించారు.వివిధ మార్గాల ద్వారా సరఫరా అయ్యే డ్రగ్స్ వల్ల కాలేజీలు, పాఠశాలల విద్యార్థులు బలహీనపడుతున్నారని, అపరిచిత పార్సెల్స్ తీసుకురావడాన్ని నిరాకరించాలని సూచించారు. అనుమానాస్పద ప్రవర్తనలు కనిపిస్తే వెంటనే 1972 కు సమాచారం ఇవ్వాలని కోరారు.ఏపీఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాల సూపర్‌వైజర్ శ్రీ రాఘవేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజం కోసం కలిసి పోరాడాలని, డ్రగ్స్ వల్ల కుటుంబాలు నాశనమవుతాయి, దేశ భవిష్యత్తు అంధకారమవుతుందని చెప్పారు. డ్రగ్స్‌ను వ్యతిరేకించి బంగారు భవిష్యత్తును నిర్మించుకుందామని కోరారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం





**ఒంటిమిట్ట బ్యూరో చీఫ్ మార్చి25 నంది పత్రిక** ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1న నిర్వహించనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి విచ్చేసే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, సీవీఎస్వో మురళీకృష్ణలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా టీటీడీ మరియు జిల్లా అధికారులు బుధవారం ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయం, కళ్యాణ వేదిక వద్ద ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు.ఇందులో భాగంగా ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయల్ రన్, సిఎం విడిది చేయనున్న టీటీడీ అతిథి గృహం, ఆలయ దర్శనం, వేద ఆశీర్వచనం తదితర అంశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే కళ్యాణ వేదిక వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు, గ్యాలరీలు, భక్తులకు అందించనున్న అన్నప్రసాదం కౌంటర్లను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో జేఈవో మాట్లాడుతూ, శ్రీరామనవమి సందర్భంగా 50 నుండి 60 వేల మంది భక్తులు దర్శనానికి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులందరికీ రుచికరమైన అన్నప్రసాదం అందించాలని, పానకం, వడపప్పు తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. ఆలయంలో ఎండ వేడిమి నుండి భక్తులకు ఉపశమనం కలిగించేందుకు నిరంతరం నీటిని పిచికారి చేయాలని సూచించారు. అలాగే కళ్యాణ వేదికకు విచ్చేసే ప్రతి భక్తునికి వాటర్ బాటిళ్లు అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ, సుమారు 3000 మంది పోలీసులతో జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. భక్తులకు పార్కింగ్ విషయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సీఈ టి.వి. సత్యనారాయణ, ఎస్ఈ శ్రీ మనోహరం, ఎస్ఈ (ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవోలు ఎ. ప్రశాంతి, ఎ. శివప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ కోసం ఈ నెల 25 నుంచి స్లాట్ బుకింగ్

## ఆన్లైన్ ద్వారా 21 రకాల జబ్బులు,వైకల్యాలకు సదరం సర్టిఫికెట్లు జారీ - జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక.....**దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ కోసం ఈ నెల 25 వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఒక ప్రకటనలో తెలిపారు.స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా స్లాట్ బుక్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.ఆన్లైన్ ద్వారా 21 రకాల జబ్బులు, వైకల్యాలకు సదరం సర్టిఫికెట్లు జారీ చేయబడతాయన్నారు.లెప్రసీ క్యూర్డ్ పర్సన్ డిసేబిలిటీ కింద కుష్టు వ్యాధి పూర్తిగా నయమైన వాళు చేతులు లేదా కాళ్లు దెబ్బతిని ఉన్నప్పుడు స్లాట్ బుక్ చేసుకోవాలి. లోకోమోటర్ డిసేబిలిటీ కింద కాళ్లు లేదా చేతులు సరిగా కదలకపోవడం, నడవడంలో సమస్య, పోలియో, యాక్సిడెంట్ వల్ల చేతులు కాళ్లు విరిగినప్పుడు స్లాట్ బుక్ చేసుకోవాలి.డ్వార్ఫిజం డిసేబిలిటీ కింద పుట్టుకతోనే ఎత్తు చాలా తక్కువగా ఉన్నవారు (మరుగుజ్జు) నాలుగు అడుగులు లేదా అంతకంటే తక్కువ ఎత్తు ఉన్నవాళ్లు స్లాట్ బుక్ చేసుకోవాలి.సెరిబ్రల్ పాలసీ డిసేబిలిటీ కింద పుట్టుకతోనే మెదడు సమస్య వల్ల కదలికలు సరిగ్గా ఉండకపోవడం. చేతులు, కాళ్లు వణకడం లేదా బలం లేకపోవడం వంటి సమస్యలు ఉన్నవాళ్లు స్లాట్ బుక్ చేసుకోవాలి.మాస్కులర్ డిస్ట్రోఫీ డిసేబిలిటీ కింద కండరాలు నెమ్మదిగా బలం కోల్పోయే వ్యాధి. నడవడం, చేతులు ఎత్తడం ఇబ్బందిగా ఉన్నవాళ్లు స్లాట్ బుక్ చేసుకోవాలి.క్రానిక్ న్యూరలాజికల్ కండిషన్స్ డిసేబిలిటీ కింద చాలా కాలం నుంచి నాడీ సమస్యలు (మెదడు లేదా నరాలు దెబ్బతినడం). నడవలేకపోవడం, చేతులు కాళ్లు కదల్చలేని వాళ్లు స్లాట్ బుక్ చేసుకోవాలి.మల్టిపుల్ స్లెరోసిస్ అంటే నరాలు దెబ్బతిని శరీరం బలం కోల్పోయే వ్యాధి. చూడడం, నడవడం, మాట్లాడడం సమస్యలు ఉన్నవాళ్లు ఈ డిసేబిలిటీ కింద స్లాట్ బుక్ చేసుకోవాలి.పార్కిన్సన్స్ వ్యాధి వణుకు వచ్చి, చేతులు కాళ్లు కదలడం కష్టం అయ్యే వ్యాధి. చాలా నెమ్మదిగా నడుస్తూ ఇబ్బంది పడేవాళ్లు ఈ డిసేబిలిటీ కింద స్లాట్ బుక్ చేసుకోవాలి. హియరింగ్ ఇంపెయిర్మెంట్ అంటే చెవులతో సరిగా వినలేకపోవడం. కొంచెం వినడం లేదా పూర్తిగా వినకపోవడం (చెవుడు ఉన్నవాళ్లు) ఈ డిసేబిలిటీ కింద స్లాట్ బుక్ చేసుకోవాలి.మెంటల్ ఇల్ నెస్ కింద మనసు సమస్యలు (డిప్రెషన్, భయం, మనసు గందరగోళం). రోజువారీ జీవితం సరిగా నడవకపోవడం లేదా ఇబ్బందులు ఉన్నవాళ్లు ఈ డిసేబిలిటీ కింద స్లాట్ బుక్ చేసుకోవాలి.ఇంటలెక్చువల్ డిసేబిలిటీ కింద(మంద బుద్ధి / బుద్ధి మాంధ్యం) తెలివి సాధారణం కంటే తక్కువగా ఉండటం. చదువు, మాట్లాడటం, రోజువారీ పనులు నేర్చుకోవడంలో ఇబ్బందులు ఉన్నవాళ్లు ఈ డిసేబిలిటీ కింద స్లాట్ బుక్ చేసుకోవాలి.బ్లైండ్ నెస్ కు సంబంధించి కంటి చూపు పూర్తిగా లేని వాళ్లు ఈ డిసేబిలిటీ కింద స్లాట్ బుక్ చేసుకోవాలి.లో విజన్ అంటే కళ్లతో కొంచెం మాత్రమే చూడగలగడం. దూరం లేదా దగ్గర వస్తువులు స్పష్టంగా కనిపించకపోవడం వంటి సమస్యలు ఉన్నవారు ఈ డిసేబిలిటీ కింద స్లాట్ బుక్ చేసుకోవాలి.హీమో ఫీలియా అంటే రక్తం సరిగా గడ్డ కట్టని వ్యాధి ఉన్నవాళ్లు (చిన్న గాయం అయినా ఎక్కువ రక్తం పోవడం) ఈ డిసేబిలిటీ కింద స్లాట్ బుక్ చేసుకోవాలి.తలసేమియా అంటే శరీరంలో రక్తం తక్కువ అయ్యే వ్యాధి ఉన్నవాళ్లు (ఎప్పుడూ రక్తం ఇవ్వాల్సి ఉంటుంది) ఈ డిసేబిలిటీ కింద స్లాట్ బుక్ చేసుకోవాలి.సికెల్ సెల్ రక్త కణాలు వంకరగా మారి నొప్పులు, రక్తం తక్కువ అయ్యే వ్యాధి. చాలా నొప్పి మరియు అలసట వస్తుంది ఇటువంటి లక్షణాలు ఉన్నవారు ఈ డిసేబిలిటీ కింద స్లాట్ బుక్ చేసుకోవాలి.

ఆసిడ్ దాడి బాధితులు యాసిడ్ దాడి వల్ల ముఖం, శరీరం దెబ్బతినడం. ఆసిడ్ దాడి వల్ల చర్మం, కళ్లు, చేతులు సమస్యలు వచ్చిన వారు ఈ డిసేబిలిటీ కింద స్లాట్ బుక్ చేసుకోవాలి.స్పీచ్ అండ్ లాంగ్వేజ్ డిసేబిలిటీ అంటే మాట్లాడటం లేదా భాష అర్థం కాకపోవడం. మాటలు స్పష్టంగా రాకపోవడం వంటి సమస్య ఉన్నవారు ఈ డిసేబిలిటీ కింద స్లాట్ బుక్ చేసుకోవాలి.స్పెసిఫిక్ లెర్నింగ్ డిసేబిలిటీ అంటే చదవడం రాకపోవడం, రాయడం రాకపోవడం, లెక్కలు నేర్చుకోవడంలో మాత్రమే ప్రత్యేక సమస్య. తెలివి సాధారణంగా ఉంటుంది కానీ చదువు కష్టంగా ఉంటుంది ఇటువంటి ఇబ్బందులు ఉన్నవారు ఈ డిసేబిలిటీ కింద స్లాట్ బుక్ చేసుకోవాలి.ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ అంటే ఇతరులతో కలవడం, మాట్లాడడం, ప్రవర్తనలో సమస్య. ఒంటరిగా ఉండాలని అనిపించడం, కొన్ని పనులు రిపీట్ చేయడం వంటి సమస్యలు ఉన్నవారు ఈ డిసేబిలిటీ కింద స్లాట్ బుక్ చేసుకోవాలి.మల్టిపుల్ డిసేబిలిటీస్ అంటే ఒకటి కంటే ఎక్కువ వైకల్యాలు ఉన్నవారు (ఉదా: కళ్లు + చెవులు లేదా కదలిక + మనసు). ఈ డిసేబిలిటీ కింద స్లాట్ బుక్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పై తెల్పిన జబ్బులకు స్లాట్ బుక్స్ చేసుకున్న వారికి వైద్య పరీక్షలు చేసి, అర్హత మేరకు సదరం సర్టిఫికేట్లు జారీ చేయబడుతుందని కలెక్టర్ తెలిపారు.



# పశ్చిమ ఆసియా దేశాలలో అశాంతి నెలకొల్పి చమురు నిక్షేపాలను కొల్లగొట్టడమే సామ్రాజ్యవాద అమెరికా ధ్యేయం..



**ఇరాన్ - ఇజ్రాయిల్ దేశాల మధ్య భీకర యుద్ధం జరుగుతున్న నరేంద్ర మోడీ నోరుమెదపకపోవడం సిగ్గుచేటు**

**దేశంలో ప్రజలు క్లిష్ట పరిస్థితులు ఎదుర్కోవడానికైనా సిద్ధపడాలని ప్రధాని స్థాయిలో బాహ్య ప్రకటన చేయటం నరేంద్ర మోడీకి తగదు**

**డబుల్ ఇంజన్ సర్కారులో పేద ప్రజలకు డబల్ ధమాకా కష్టాలు..**

**రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే సిపిఐ ధ్యేయం.**

**బద్వేల్ మార్చి 25నంది పత్రిక :** పశ్చిమ ఆసియా దేశాలలో అశాంతి నెలకొల్పి అన్ని దేశాల నూతన గుప్పిట్లో పెట్టుకోవాలని అమెరికా సామ్రాజ్యవాదులు కలలుగంటున్నారని ఇప్పటికే ఇరాన్ ఇజ్రాయిల్ మధ్య పెద్ద ఎత్తున యుద్ధం జరుగుతున్న ప్రజలు భయాందోళన గురవుతున్న చమురు నిక్షేపాలను కొల్లగొట్టడం ధ్యేయంగా అమెరికా ఆలోచిస్తున్నదని ప్రపంచ శాంతి కోరే ప్రతి ఒక్కరు దీన్ని వ్యతిరేకించాలని భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి హరినాధ రెడ్డి కోరారు సిపిఐ కడప జిల్లా సమితి సమావేశం బద్వేల్ పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయం నందు గురువారం పిడుగు మస్తాన్ అధ్యక్షతన జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... అమెరికా దేశంలో ఇప్పటికే తీవ్ర సంక్షోభం నెలకొని ఉందని 36 లక్షల కోట్ల అప్పుతో 76% నిరుద్యోగ సమస్యతో కకావికల్ గా ఉన్న అమెరికా గత చరిత్ర నుండి కూడా నేటి వరకు పశ్చిమ దేశాలలో నియంతృత్వ పోకడలను అవలంబిస్తున్నదని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన వెనిజులా అధ్యక్షుడు మధురోను కిడ్నాప్ చేసి వారి దేశాలకు తీసుకుపోవడం హేయమైన చర్య అని గతంలో సద్దాం హుస్సేన్ గడాఫీ లాంటి అనేకమందిని ఏదో ఒక నెపంతో ఇబ్బంది పెట్టి మట్టు పెట్టిందని నేడు కూడా ఇరాన్ దేశంలో ఉన్న అపారమైన చమురు నిక్షేపాలను కొల్లగొట్టడం కోసం అన్వస్త్ర ఆయుధాలు ఉన్నాయని అబద్ధపు మాటలు చెప్పి యుద్ధానికి పురమాయించడం సరైనది కాదని దీనివల్ల పసిపిల్లల ప్రాణాలతో సైతం అనేకమంది ప్రజల యొక్క ప్రాణాలు పోతున్నప్పటికీ పైశాచిక ఆనందం అమెరికా పొందుతున్నదని ప్రపంచ పోలీసుగా వ్యవహరిస్తున్న ట్రంపు ప్రభుత్వంపై ఇప్పటికే అనేక దేశాలు ఖండించినప్పటికీ భారత దేశ ప్రధాని నోరు మెదపకపోవడం సిగ్గుచేటన్నారు దేశంలో అత్యంత వేల రోజులు అధికారాన్ని అనుభవించిన ప్రధానిగా గొప్పలు చెప్పుకుంటూ నరేంద్ర మోడీ సర్కార్ భారతదేశంలో ఆకలి దరిద్రం పేదరికం ఏమైనా రూపుమాపినారా! కార్పొరేట్ల కనుసనల్లో కేంద్ర ప్రభుత్వం ఉంది తప్ప దేశాభివృద్ధికి ఏమాత్రం కూడా బాటలు వేయటం లేదని వికసిత భారత్ అనేటువంటిది పత్రికా ప్రకటనలకు టీవీ యాడ్ లలో మాత్రమే ఉందని ఇప్పటికీ త్రాగటానికి గుక్కెడు మంచినీళ్లు లేక రోడ్లు లేక అవస్థలు పడుతున్న వేలాది గ్రామాలు ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డబల్ ఇంజన్ సర్కారులు బాగా నడుస్తున్నాయని చెప్పుకోవటం చూస్తుంటే ప్రజలకు డబల్ ధమాకా కష్టాలు ఉన్నాయి తప్ప వేరొకటి లేదన్నారు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాకముందు అనేక హామీలు గుర్తించి రెండు సంవత్సరాలు కావస్తున్న అభివృద్ధి వికేంద్రీకరణ జరగటం లేదని కేవలం అమరావతి పోలవరం విశాఖపట్నం భూముల చుట్టూ తిరుగుతున్నాయని ముఖ్యమంత్రి తనయుడు పరిశ్రమలకు కారు చౌకగా భూములు అప్పగించడం చూస్తుంటే రాబోవు రోజుల్లో దళితులకు పేదలకు భూములు దక్కే పరిస్థితి లేదని అందుకే రాబోవు రోజుల్లో భూ సమస్య మరింత జఠిలం అవుతున్న వేళ సిపిఐ శ్రేణులు ప్రజా ఉద్యమాల బాట పట్టాలని ఆయన కోరారు రెండు సంవత్సరాల అవుతున్న కూటమి ప్రభుత్వం అప్పుల కుప్పలు తప్ప మరొకటి లేదని గడచిన రెండు సంవత్సరాల కాలంలో మూడు లక్షల 25 వేల కోట్ల రూపాయల అప్పులు చేసిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన అన్నారు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఉన్న కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారం చేసి మనం కూడా ప్రజాప్రతినిగా ఎన్నికై మన గొంతుక వినిపించాలని ప్రభుత్వాన్ని విధానాలను ఎండగట్టాలని ఆయన కోరారు.... అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ.... కడప జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అధికార పార్టీ నాయకులు పాటుపడకుండా గ్రూపులో గుంపులుగా విడిపోయి ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని గత ప్రభుత్వం హయాంలో మాదిరిగా కూటమి ప్రభుత్వంలో కూడా ల్యాండ్ మాఫియా సాండ్ మాఫియా వైన్ మాఫియా మెడికల్ మాఫియా పెద్ద ఎత్తున నడుస్తున్నదని బద్వేల్ నియోజకవర్గం లో వేల ఎకరాల ప్రభుత్వ బంజరు భూములు కబ్జా అవుతున్నప్పటికీ గతంలో వేసిన టాస్క్ ఫోర్స్ కమిటీ ఏమైందని ఎన్ని వందల ఎకరాలు స్వాధీనం చేసుకున్నారని ఆయన ప్రశ్నించారు బద్వేలు మైదుకూరు నియోజకవర్గం రైతాంగానికి వరప్రదాయినిగా ఉన్న తిలక్ గంగలో అంతర్భాగమైన బ్రహ్మం సాగర్ ప్రాజెక్టు కేవలం నీటితో నిప్పి మాత్రమే ఉన్నదని పూర్తిస్థాయిలో కాలువలు పిల్ల కాలువలు పూర్తి కాకపోవడంతో పంట పొలాలకు నీరు అందే పరిస్థితి లేదన్నారు ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు అసెంబ్లీలో ప్రస్తావించి ముఖ్యమంత్రి దగ్గర నిధులు రాబట్టాలని నిత్యం కరువు కష్టాలతో కొట్టుమిట్టాడుతున్న ఈ ప్రాంతానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి దోహదపడాలన్నారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ సుబ్బారెడ్డి సుబ్బరాయుడు చంద్రశేఖర్ వేణుగోపాల్, శ్రీరాములు,బాల ఓబయ్య, వెంకట్ రాముడు జిల్లా కౌన్సిల్ సభ్యులు పి.వీ రమణ ఇమ్మానియేల్, పడిగే వెంకటరమణ కేశవ విజయమ్మ పెంచలయ్య నాగరాజు లింగన్న, పేరయ్య సఫా ప్రభాకర్ చంద్ర పీటర్ తదితరులు పాల్గొన్నారు



# శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజ్ లో స్టార్టప్ ప్రణాళిక లీగల్ ఎథికల్ దశలు" పై అవగాహన సదస్సు



**నంద్యాల ప్రతినిధి. మార్చి 25 . (నంది పత్రిక ):**శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజ్ లో ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ మరియు ఎన్ఎక్సిట్ రీసెర్చ్ డెవలప్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో "స్టార్టప్ ప్రణాళిక మరియు లీగల్ ఎథికల్ దశలు" అనే అంశంపై అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ప్రొఫెసర్ పి. బిందు స్వేత, డీన్ , స్టార్టప్ ప్రణాళికపై విస్తృతంగా వివరణ ఇచ్చారు. ఆమె తన ప్రసంగంలో విద్యార్థులు ఇండస్ట్రీ అవసరాలకు సిద్ధంగా ఉండాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. అలాగే, ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా ఒక బలమైన ప్రొఫైల్‌ను నిర్మించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. దేశ అభివృద్ధిలో భాగస్వాములుగా మారి, సస్టైనబుల్ గోల్స్‌ను సాధించడంలో మరియు నైతిక విలువలతో బలమైన మౌలిక సదుపాయాల నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అదేవిధంగా, స్టార్టప్ ప్రారంభంలో లీగల్ విధానాలు మరియు నిబంధనలను తెలుసుకోవడం కూడా ఎంతో అవసరమని ఆమె వివరించారు. ప్రొఫెషనల్ నెట్‌వర్క్‌ను విస్తరించుకోవడం ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలతో కలసి పనిచేయడం ద్వారా స్టార్టప్ విజయాన్ని సాధించవచ్చని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కెరీర్ మార్గదర్శకత్వాన్ని అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం మార్గదర్శకత్వంలో జరిగింది. విద్యార్థుల్లో నవీన ఆలోచనలు మరియు వ్యాపార స్ఫూర్తిని పెంపొందించడంలో ఆయన ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తున్నారు. అదేవిధంగా, విద్యార్థులు పరిశోధన మరియు అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆయన ప్రత్యేకంగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి డా. జి. సౌమ్య, డీన్ కన్వీనర్‌గా వ్యవహరించారు. ఆమె తన ప్రసంగంలో పరిశోధన, ఆవిష్కరణలు మరియు స్టార్టప్ సంస్కృతి ప్రాముఖ్యతను వివరించారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పావని, ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సదస్సు ద్వారా విద్యార్థులు స్టార్టప్ ప్రారంభానికి సంబంధించిన కీలక అంశాలను స్పష్టంగా అవగాహన చేసుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# రిసోనెన్సు కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**ఆర్ ఐ ఓ లాలప్ప గారికి వినతి**

**పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్**



**కర్నూలు నంది పత్రిక......** ప్రభుత్వ గుర్తింపు లేకుండా అడ్మిషన్లు చేస్తున్న రిసోనెన్సు కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్ డిమాండ్ చేశారు. కర్నూలు నగరంలో ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యాలయంలో ఆర్ ఐ ఓ లాలప్ప గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యా మండలి కమిషనర్ గారు రాష్ట్రంలో ఎక్కడ పబ్లిసిటీ చేయకుండా బ్యానర్లు కట్టకుండా ఇంటర్మీడియట్ కలశాల అడ్మిషన్లు చేసుకోవాలని ప్రకటన చేస్తే, దానికి భిన్నంగా కర్నూలు నగరంలో పర్మిషన్ లేకుండానే పబ్లిసిటీ చేసుకుంటున్న రిసోనెన్సు కళాశాల. స్కూల్ మరియు కళాశాల కర్నూలుకు వచ్చిందని అడ్మిషన్లు జరుపుకుంటున్నారు. పెద్ద పెద్ద ఫ్లెక్సీలతో ప్రచారం చేస్తున్న పట్టించుకోలేని పరిస్థితిలో అధికారులు ఉన్నారని అన్నారు. అదేవిధంగా జిల్లా ప్రజాప్రతినిధులు మరియు హాస్యనటుడు బ్రహ్మానందం రిసోనెన్సు అడ్మిషన్లు చేసుకోవాలని ప్రమోషన్లు సోషల్ మీడియా వేదికగా చేస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా ప్రభుత్వ జీవో 1,99 ప్రకారం ఎటువంటి ఆర్భాటపు ప్రచారాలు చేయకుండా అడ్మిషన్లు చేసుకోవాలి. కానీ జిల్లాలో రంగురంగుల కరపత్రాలతో, పెద్ద ఎత్తున బ్యానర్లు కడుతూ విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అలాంటి కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. తక్షణమే స్పందించి రిసోనెన్సు కళాశాల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, అక్రమ అడ్మిషన్లు అరికట్టాలని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ జిల్లా అధ్యక్షుడు అఖండ, జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, జిల్లా నాయకులు మునీస్వామి, రాజు, సుధాకర్ మొదలైన వారు పాల్గొన్నారు.

# హౌస్ ట్యాక్స్ మీద అవగాహన.



**బేతంచెర్ల మార్చి 25 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండలంలోని ఆర్ఎస్. రంగాపురం మరియు కొలుములపల్లె గ్రామపంచాయతీ నందు 100% పన్నులు వసూలు చేయుటకు బుధవారం నంద్యాల జిల్లా పంచాయతీ అధికారి డీపీవో లలిత బాయ్ మరియు డిడిఓ/డిఎల్పిఓ శివ రెడ్డి మరియు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్ మరియు ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి,గ్రామ పంచాయతీ లోని పంచాయతీ అభివృద్ధి అధికారులకు మరియు బిల్ కలెక్టర్లకు,నూరు శాతం స్వర్ణ పంచాయతీ పోర్టల్ నందు టాక్స్ నైన్ టాక్స్ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడం అయినది. మరియు ఇంటింటికి వెళ్లి హౌస్ టాక్స్ మీద అవగాహన కల్పించడం జరిగినది.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా నిరాకరణపై తీవ్ర ఆందోళన

**బండి జకరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం**



**బద్వేల్, మార్చి 25 (నంది పత్రిక):** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జాకరయ్య ప్రకటించిన ప్రకటనలో, సుప్రీంకోర్టు తాజా వ్యాఖ్యలు దళిత క్రైస్తవులకు షెడ్యూల్ కులాల హోదాను నిరాకరిస్తున్నట్లు, ఇది సామాజిక న్యాయం సూత్రాలకు విరుద్ధమని, దళిత వర్గాలను తీవ్ర దిగ్భ్రాంతిలోకి తీసుకువస్తున్నాయని తెలిపారు. అంతేకాక, ఈ వ్యాఖ్యలు సామాజిక అణచివేతను నిర్లక్ష్యం చేయడమే కాక, కేంద్రంలో బీజేపీ మరియు ఆర్ఎస్ఎస్ బజరంగ్‌దళ్, ఇతర సంస్కారిక శక్తులు దళితులపై దాడులను ప్రోత్సహించేలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. బండి జాకరయ్య చెప్పినట్లుగా, మతం మారినా కులం వృక్షం అంతరించిపోదు అనే వాస్తవాన్ని న్యాయ వ్యవస్థ గుర్తించకపోవడం విచారకరమని, దళిత క్రైస్తవులు గ్రామ, పట్టణ ప్రాంతాల్లో అనేక అవమానాలు, అంటరానితనం, దాడులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కుల వివక్షను పూర్తిగా రద్దు చేసి, దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా కల్పించడం, అలాగే ఎస్ సి / ఎస్ టి అట్రాసిటీ నిరోధక చట్టం ప్రకారం వారికి పూర్తి రక్షణ అందించడం అవసరమని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశ రాజ్యాంగ విలువలను కాపాడడానికి ప్రజాస్వామ్య, మానవ హక్కుల సంఘాలు, రాజకీయ పార్టీలు ఐక్యమవ్వాలని ఆయన కోరారు.

# జనగణనతో ప్రణాళికలకు బలం

**మే 1 నుండి తొలి దశలో గృహ గణన ప్రారంభం**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**




**కర్నూలు నంది పత్రిక....** జనగణనతో ప్రజా సంక్షేమానికి ప్రభుత్వాలు రూపొందించే ప్రణాళికలకు బలం చేకూరుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో జనగణన అమలుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం చెక్పోస్ట్ సమీపంలో ఫీల్డ్ ట్రైనర్లు చేపడుతున్న సరిహద్దుల గుర్తింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మే 1 నుండి 30 వరకు తొలి విడతగా గృహ జాబితా తయారీ, గృహ గణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రతి కుటుంబానికి సంబంధించిన ప్రాథమిక వివరాలు సేకరించడం జరుగుతుందని, భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల రూపకల్పనకు ఇది కీలక ఆధారంగా ఉపయోగపడుతుందని వెల్లడించారు. జనాభా గణాంకాల ఆధారంగా మౌలిక వసతులు, ఆరోగ్యం, విద్య, పన్నుల ప్రణాళికలు సమర్థవంతంగా అమలు చేయవచ్చన్నారు. ఇప్పటికే సిబ్బందిని శిక్షణ ఇచ్చి సిద్ధం చేస్తున్నామని, ప్రస్తుతం నగర పరిధిలో గృహాల వారీగా సరిహద్దుల నిర్ధారణ, బ్లాక్ విభజన వంటి ప్రాథమిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. గణన ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించేందుకు ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ, సెన్సస్ అధికారి ఎస్.ఇశ్రాయేలు, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.



# జననగణన క్షేత్రస్థాయి శిక్షణను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య.



**తిరుపతి బ్యూరో చీఫ్ మార్చి 25 నంది పత్రిక** నగరంలోని కొర్లగుంటలో బుధవారం ఉదయం జరిగిన జననగణన 2027 క్షేత్ర స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులు, సిబ్బంది తో కలసి పరిశీలించారు. జనన గణన 2027 పై మూడు రోజుల పాటు ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడవ రోజైన బుధవారం ఫీల్డ్ ట్రైనర్లకు క్షేత్ర స్థాయిలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎన్యుమరేషన్ ఆప్ ద్వారా ఏయే వివరాలను ఎలా నమోదు చేస్తారు అనే విషయాలను కమిషనర్ స్వయంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జననగణన చేసేందుకు 800 మంది ఎన్యుమరేటర్లు, 150 మంది సూపర్ వైజర్లు, 25 మంది ఫీల్డ్ ట్రైనర్లను ఎంపిక చేశామని తెలిపారు. నగరంలో జనన గణన చేసేందుకు ఎంపిక చేసిన 25 మంది ఫీల్డ్ ట్రైనర్లకు మూడు రోజులు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. శిక్షణ పొందిన ఫీల్డ్ ట్రైనర్లచే సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు ఏప్రిల్ 8వ తేదీ నుండి శిక్షణ ఇస్తారని తెలిపారు. శిక్షణ పూర్తి అయిన తరువాత మే నెల నుండి జననగణన ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ జననగణనలో ఎక్కడా పొరపాట్లు జరగకుండా అన్ని వివరాలు యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. ముఖ్యంగా ఇంటి యజమానులకు జననగణన గూర్చి తెలిపి, వివరాలు స్పష్టంగా సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి మధుసూదన్, మాస్టర్ ట్రైనర్లు రమాదేవి, సుధారాణి, ఉదయ్, తదితరులు ఉన్నారు.



# దివ్యాంగుల సమస్యలు పరిష్కరించండి



**నంద్యాల ప్రతినిధి. మార్చి 25 . (నంది పత్రిక ):**దివ్యాంగుల శక్తి పథకంలో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణంలో దివ్యాంగులు ఇబ్బంది పడకుండా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి అన్నారు . గతంలో ఆర్టీసీ వారు కేటాయించిన బస్సు పాసుల తోనే ఉచిత ప్రయాణం కల్పించాలని, 2016 దివ్యాంగుల హక్కుల చట్టంలో పొందపరచిన విధముగా దివ్యాంగులకు కేటాయించిన సీట్లలోని దివ్యాంగులకు అవకాశం కల్పించాలని, దివ్యాంగుల రిజర్వేషన్ 4% ప్రకారం దివ్యాంగులకు సీట్లు సంఖ్య పెంచాలని,ఆర్టీసీ బస్టాండ్ లో దివ్యాంగుల వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని, బస్సు పాసుల కౌంటర్ దగ్గరికి వెళ్ళుటకు దారి లేక దివ్యాంగులు ఇబ్బందుల్లో పడుతున్నారని తదితర సమస్యల పైన స్పందించి న్యాయం చేయాలని డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నంద్యాల జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో ప్రజా రవాణా అధికారి రజియా సుల్తానాకి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని రజియా సుల్తానా హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిజేబుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, డిజేబుల్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి జహీరుద్దీన్, సభ్యులు మనన్, ఖలీల్, వెంకటనారాయణ వికలాంగుల ఆదరణ సేవా సమితి అధ్యక్షులు జజ్జరి మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు



**కొత్తపల్లి – నంది పత్రిక:** వేసవికాలంలో ప్రజల దాహన్ని తీర్చేందుకే చలివేంద్రన్ని ఏర్పాటు చేశామని ఎంపీడీవో మేరీ సర్పంచ్ లక్ష్మీదేవి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహం తీర్చేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం వేసవి కాలం వచ్చిందంటే ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పలు సమస్యల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చిన ప్రజలకు తాగేందుకు చలివేంద్రాల ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు పంచాయతీ కార్యదర్శి చిన్న స్వామి యాదవ్ మండల నాయకుడు మోహన్ యాదవ్ పలువురు ఉన్నారు.

# ప్యాపిలిలో చలివేంద్రం ప్రారంభం



**నంది పత్రిక –ప్యాపిలి** ఎండలు మండిపోతున్న వేళ బాటసారుల, ప్రజల సౌకర్యార్థం ప్యాపిలి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం స్థానిక ఎంపీడీవో శ్రీనివాసులు ఘనంగా ప్రారంభించారు. ప్యాపిలి మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ఎంపీడీవో తన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని పంచాయతీ పరిధిలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా తాగునీటి సదుపాయం కల్పించడం సంతోషదాయకమని అన్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారి గుండా వెళ్లే ప్రయాణికులకు, కూలీలకు ఈ చలివేంద్రం ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి శివకుమార్ గౌడ్, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత పశు వైద్య శిబిరం



**కొత్తపల్లి – నంది పత్రిక:** మండలంలోని బలపాలతిప్ప గ్రామంలో అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వారి సహకారం తో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారని పశు వైద్యాధికారి కె. అశోక్ కుమార్ తెలిపారు ఇందులో భాగంగా 3500 సన్న జీవాలకు నట్టల నివారణ మందులు మరియు లివర్ టానిక్ మందులు పంపిణీ చేశారు అలానే 30 దూడలకు నట్టల మందు తాపించడం జరిగింది. 435 పశువులకి ఉచిత గాలి కుంటు వ్యాధి టీకాలు వేషమన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంద్ర సురేంద్రనాథ్ రెడ్డి, మండల అనిమల్ హస్బెండరీ ఆఫీసర్, కొత్తపల్లి, మార్కెట్ కమిటీ కార్యదర్శి, మరియు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## హైదరాబాద్‌లో ఘోరం.. ప్రియుడి కోసం కన్నతల్లి హత్య..
## ఇంట్లోనే పూడ్చిపెట్టి 10 నెలలుగా నాటకం!

హైదరాబాద్ నగరంలో పది నెలల క్రితం జరిగిన ఓ మహిళ హత్య కేసు మిస్టరీ వీడింది. ప్రేమకు అడ్డుచెబుతోందన్న కారణంతో కన్నతల్లినే ఓ కూతురు తన ప్రియుడితో కలిసి హత్య చేసి, మృతదేహాన్ని ఇంట్లోనే పూడ్చిపెట్టిన దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సికింద్రాబాద్ జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూర్ భరత్‌నగర్‌లో ఈ దారుణం చోటుచేసుకుంది. ఓ బైక్ ఆధారంగా పోలీసులు ఈ కేసును ఛేదించారు. వివరాల్లోకి వెళితే... భరత్‌నగర్‌కు చెందిన అంజు అనే మహిళ పది నెలల క్రితం అదృశ్యమైంది. దీంతో ఆమె పెద్ద కుమార్తె బొల్లారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పది నెలలుగా దర్యాప్తు చేస్తున్నా కేసు కొలిక్కి రాకపోవడంతో పోలీసులు దీన్ని సవాలుగా తీసుకున్నారు. ఈ క్రమంలో అంజు చిన్న కుమార్తె ఇషిక, ఆమె ప్రియుడు మౌంటీరాజ్‌పై అనుమానంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారు వాడిన బైక్ ఈ కేసులో కీలక ఆధారంగా మారినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల విచారణలో ఇషిక అసలు నిజాన్ని అంగీకరించింది. ఇషిక, మౌంటీరాజ్ కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారని, సహజీవనం చేయాలని నిర్ణయించుకున్నారని తెలిసింది. అయితే, వీరి ప్రేమ వ్యవహారాన్ని తల్లి అంజు తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రియుడిని వదిలేయాలని కూతురిని మందలించింది. దీంతో తమ ప్రేమకు అడ్డుగా ఉందని భావించి, తల్లిని హతమార్చాలని ఇషిక, మౌంటీరాజ్ నిర్ణయించుకున్నారు. పథకం ప్రకారం అంజును దారుణంగా హత్య చేసి, ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహాన్ని అదే ఇంట్లో గొయ్యి తీసి పూడ్చిపెట్టారు. ఆ తర్వాత ఏమీ తెలియనట్లు నటిస్తూ, తన అక్కతో కలిసి తల్లి కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేయించారు. ఈ దారుణ ఘటన బయటపడటంతో పోలీసులు ఇషిక, మౌంటీరాజ్‌లను అరెస్ట్ చేశారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు మెజిస్ట్రేట్ సమక్షంలో మృతదేహాన్ని వెలికితీసే పనులు చేపట్టారు. కేవలం నాలుగు రోజుల పరిచయమైన ప్రియుడి కోసం కన్నతల్లిని కూతురే కిరాతకంగా చంపడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# ఆదాయం తగ్గిన వేలంపాటలు గ్రామపంచాయతీకి నిరాశ




**వెలుగోడు, మార్చి 25, నంది పత్రిక:** వెలుగోడు గ్రామపంచాయతీ పరిధిలో 2026 ఏప్రిల్ 1 నుండి 2027 మార్చి 31 వరకు సంత మార్కెట్, బస్టాండ్ మరియు జంతు వధశాల (కమేళా) మార్కెట్‌లకు సంబంధించిన వార్షిక వేలంపాటలు బుధవారం నిర్వహించబడ్డాయి.ఈ వేలంపాటలను మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల జైపాల్ ఆధ్వర్యంలో, గ్రామ కార్యదర్శి మల్లి నరేంద్ర సమక్షంలో పారదర్శకంగా నిర్వహించారు. స్థానిక వ్యాపారులు ఉత్సాహంగా పాల్గొని, పోటీ వాతావరణంలో జరిగిన వేలంలో మదార్ వలి మూడు మార్కెట్లను కైవసం చేసుకున్నారు.ఈ ఏడాది వేలం వివరాలు ఇలా ఉన్నాయి:సంత మార్కెట్ రూ. 4,84,500.బస్టాండ్ మార్కెట్ రూ. 4,51,000.జంతు వధశాల (కమేళా) రూ. 1,75,000.అయితే, గత సంవత్సరంతో పోల్చితే ఈసారి వేలం ధరలు తగ్గినట్లు అధికారులు తెలిపారు.గత ఏడాది ధరలు:సంత మార్కెట్ రూ. 5,79,000. బస్టాండ్ రూ. 4,81,000.కమేళా రూ. 2,13,000ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీకి వచ్చే ఆదాయం కొంత మేర తగ్గినట్లు స్పష్టమవుతోంది. అయినప్పటికీ, వచ్చిన ఆదాయాన్ని గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించి పంచాయతీ సేవలను మరింత మెరుగుపరుస్తామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గంధం మురారి, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు ఉన్నారు.

# రైతులకు వరం: 50% రాయితీపై పశుదాణా పంపిణీ

**నందిపత్రిక –ప్యాపిలి** మండలంలోని పాడి సంపద పెంపొందించడమే లక్ష్యంగా 50 శాతం భారీ రాయితీపై పశుదాణాను సరఫరా చేస్తున్నట్లు ప్యాపిలి పశువైద్యశాల సహాయ సంచాలకులు (ఏడీ) డాక్టర్ ఎస్. విక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వారు మాట్లాడుతూ డి.హుసేనా పురం, రాచర్ల, జలదుర్గం, మరియు చిన్నపుదిల్లా పశువైద్యశాలల్లో దాణా నిల్వలు అందుబాటులో ఉన్నాయని,50 కేజీల బరువు గల పశుదాణా కిట్టు అసలు ధర రూ. 1,110/- కాగా, ప్రభుత్వం ఇచ్చే 50% సబ్సిడీ పోను రైతులకు కేవలం రూ. 555/- లకే అందజేస్తారు. నాణ్యమైన దాణా అందించడం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, పాల దిగుబడి పెరుగుతుందని ఏడీ వివరించారు. మండల పరిధిలోని రైతు సోదరులందరూ తమ సమీపంలోని పశువైద్యశాలలను సంప్రదించి, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సబ్సిడీ రాయితీని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వ్యవసాయ కుటుంబం జాతీయ స్థాయి గౌరవం.

### వైద్య సేవల్లో ఆధునిక టెక్నాలజీ విప్లవం
### పుల్లయ్య చౌదరి గారి బ్రదర్ డాక్టర్ మాలపాటి సుధాకర్ రావు గారికి ముంబైలో అరుదైన పురస్కారం.




**శిరివెళ్ల (నంది పత్రిక) :–** ఆరుగాలం కష్టపడి ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేస్తూ వ్యవసాయంలో స్థిరపడిన మాలపాటి వెంకటేశ్వరరావు గారి కుమారుడు మరియు ప్రముఖ వ్యాపారవేత్త మాలపాటి పుల్లయ్య చౌదరి గారి సోదరుడు అయినటువంటి మాలపాటి సుధాకర్ రావు గారికి ముంబైలో అరుదైన పురస్కారం లభించింది. ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానం విస్తరించి వైద్య రంగంలో నూతన టెక్నాలజీ చోటు చేసుకున్న సందర్భంగా నంద్యాలకు చెందిన డాక్టర్ సుధాకర్ డెంటల్ వరల్డ్ క్లినిక్ కు జాతీయ స్థాయి గౌరవం లభించింది. శిరివెళ్ల మండలం గుంపురమాను దిన్నే గ్రామానికి చెందిన మాలపాటి వెంకటేశ్వర రావు గారి కుమారుడు మాలపాటి సుధాకర్ రావు గారు ఈ అరుదైన ఘనత సాధించడం పట్ల ఆయన సోదరుడు ప్రముఖ వ్యాపారవేత్త మాలపాటి పుల్లయ్య చౌదరి సోదరుని ప్రతిభను కొనియాడారు. ముంబై లో జరిగిన స్మైల్మెంట్ ఎక్సలెన్స్ ఇన్ డెంటిస్ట్రీ అవార్డ్స్ (2026 ఆస్కార్ ఆఫ్ డెంటిస్ట్రీ ) లో ఈ క్లినిక్ ప్రతిష్టాత్మక అవార్డు అందుకుంది. గత 16 సంవత్సరాలుగా నంద్యాల ప్రకాశం కర్నూలు జిల్లాలో మరియు చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు నాణ్యమైన వైద్య సేవలతో ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న ఈ క్లినిక్, నంద్యాలలో డెంటల్ సేవలకు ప్రజల నుండి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది. ఈ క్లినిక్ అధినేత డాక్టర్ మాలపాటి సుధాకర్ రావు గారు, మరియు కొడాలి శ్రీ సుప్రజ మాలపాటి గారు మరియు డాక్టర్ పుట్ట గోపి గారు డాక్టర్ కిరణ్ మై గారి సేవలకు జాతీయస్థాయి అవార్డు అందుకోవడం పట్ల పుల్లయ్య చౌదరి గారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డెంటల్ వరల్డ్ లో అత్యాధునిక టెక్నాలజీతో వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు వచ్చినందుకు పుల్లయ్య చౌదరి గారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా అత్యుత్తమ సేవలు కొనసాగిస్తూ మరింత పేరు ప్రఖ్యాతలతో పాటు జాతీయస్థాయి అవార్డులు అందుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్టర్ సుధాకర్ డెంటల్ వరల్డ్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులకు వైద్య సిబ్బందికి మరియు అక్కడ వైద్య సేవలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి పుల్లయ్య చౌదరి గారు మరొకసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.

## ఆంజనేయస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి...



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 25 ( నంది పత్రిక )** నంద్యాల మండలం కానాల గ్రామ పంచాయతీ పరిధిలోని హైస్కూల్ కొట్టాల గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయం భక్తుల కోలాహలంతో నిండిపోయింది. ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు గ్రామ ప్రజలు, ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం శిల్పా రవి ఆలయంలోని ఆంజనేయ స్వామి వారికి మరియు నూతనంగా ప్రతిష్టించిన ధ్వజస్తంభానికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకకల్యాణం కోరుతూ నిర్వహించిన ఈ హోమాల్లో ఆయన పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయశేఖర్ రెడ్డి, జగదీశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ రంగారావుతో పాటు పలువురు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. భక్తుల రాకతో కానాల గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# వన్యప్రాణి సంరక్షణ, ప్రమాదాలపై అవగాహన



**బండి ఆత్మకూరు నంది పత్రిక 25 :** వన్యప్రాణుల సంరక్షణ, అగ్ని ప్రమాదాల నివారణ కార్యక్రమాలపై బుధవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారపురెడ్డి గుంట చెంచుగూడెంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. నంద్యాల ప్రాజెక్టు టైగర్ డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా ఆదేశాల మేరకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝూ ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ ప్రోగ్రాం, ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా హైట్కోస్టు సభ్యులు శ్రీధర్ మాట్లాడుతూ అటవీ సమీప ప్రాంతాల్లో నివసించే ప్రజలు వన్యప్రాణుల పరిరక్షణ కోసం కృషి చేయాలని, వాటిని కాపాడే బాధ్యత వారే వహించాలని కోరారు. నాణ్యమైన పశుగ్రాసం కోసం అడవికి నిప్పు పెట్టరాదని, దానివల్ల అమూల్యమైన వృక్ష సంపద తోపాటు అనేక వన్యప్రాణులన్నీటికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. బండి ఆత్మకూరు పశువైద్యాధికారి అనూష మాట్లాడుతూ కుక్కలతో వచ్చే రేబిస్, ఆంత్రాక్స్, టీబీ, బ్రుసెల్లోసిస్, వంటి వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. పశువులలో వచ్చే వివిధ వ్యాధులను గురించి వాటి ప్రాముఖ్యత గురించి పశు వైద్యాధికారి అనూష కులాంకశంగా వివరించారు. రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝూ మాట్లాడుతూ అడవుల సంరక్షణ ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని, అటవీ సంపదను వన్యప్రాణులను కాపాడుటం అందరి కర్తవ్యం గా భావించాలని అన్నారు. అడవిని కాపాడే బాధ్యత అటవీ అధికారుల కంటే చెంచులకే బాధ్యత ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఎవరైనా వన్యప్రాణులను వేటాడిన ఉచ్చులు పెట్టిన అట్టి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. వన్యప్రాణుల మృగాల దాడిలో ఎవరైనా గాయపడిన పశు నష్టం సంభవించిన అటవీశాఖ తరపున నష్టపరిహారం చెల్లిస్తామని రేంజర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సునీల్, వెటర్నరీ సిబ్బంది, అటవీశాఖ కు చెందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు కాసిం నాయక్, నాగరాజు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు రాజేష్,పక్రుద్దీన్, హైమావతి,ప్రసన్న, ప్రొటెక్షన్ వాచర్లు,ఫైర్ వాచర్లు,వి ఎస్ ఎస్ చైర్ పర్సన్ లు పాల్గొన్నారు. అనంతరం గిరిజన కుటుంబాలకు భోజన వసతులను ఏర్పాటు చేశారు.



## ఈ నెల 30న అనంత కళాశాలలో జాబ్ మేళా



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి25, నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తరుపున ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ దంపతులు, టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిల ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన ఆళ్లగడ్డలోని అనంత డిగ్రీ కలాశాల నందు జాబ్ మేళా నిర్వహించనున్నారు. బుధవారం జాబ్ మేళాకు సంబంధించిన బ్రోచర్ ను స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ నాయకులు భార్గవ్ రామ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 10 కంపెనీలతో 635 జాబ్స్ లకు జాబ్ మేళా నిర్వహించనున్నారన్నారు. కావున ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంత డిగ్రీ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అహోబిలం దేవస్థానం చీఫ్ అడ్మినిస్ట్రేటర్ గా పార్థసారధి స్వామి



**ఆళ్లగడ్డ ప్రతినిధిమార్చి25, నంది పత్రిక** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన అహోబిలం దేవస్థానం చీఫ్ అడ్మిస్ట్రేటర్ గా చార్టెడ్ అకౌంటెంట్ ఎస్. పార్థసారథి స్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అహోబిలం మఠం అండ్ దేవస్థానం ముద్రకర్త, ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలన్ స్వామి, అహోబిలం దేవస్థానం సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తర్తూరు టోల్గేట్ వేలంపాట రూ 214,000 లు

**జూపాడు బంగ్లా: మార్చి: 25 :(నంది పత్రిక)** మండల పరిధిలోని తర్తూరు లో శ్రీశ్రీశ్రీ లక్ష్మి రంగనాథ స్వామి తిరుణాల సందర్భంగా వాహనాల టోల్గేట్ వేలంపాట సజావుగా టోల్గేట్ ద్వారా లక్ష్మీ రంగనాథ స్వామికి రూ 2,14,000 రాబడి బుధవారం టోల్గేట్ వేలం పాటకు ఒక్కొక్కరు రూ 20వేలు డిపాజిట్ వేలం పాటలో నలుగురు పాల్గొనగా మండ్లెం గ్రామానికి చెందిన పి. ప్రభాకర్ రూ 2,14,000 వేలకు దక్కించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పద్మావతమ్మ, పంచాయతీ సెక్రెటరీ రాముడు, గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, టిడిపి నాయకుడు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సిరివెళ్ళకు గర్వకారణం: అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీలో వీణ సీటు సాధించిన డా. షేక్ అమ్తుల్ ముయీన్‌కు ఘన సన్మానం

**సిరివెళ్ళ,(నంది పత్రిక)** ఆల్ మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సిరివెళ్ళ ఆధ్వర్యంలో సిరివెళ్ళ ప్రాంతానికి గర్వకారణమైన డా. షేక్ అమ్తుల్ ముయీన్ గారిని ఘనంగా సన్మానించారు. డా. షేక్ అమ్తుల్ ముయీన్ గారు వీదీదీూ పూర్తి చేసి, దేశంలోని ప్రముఖ విద్యాసంస్థ అయిన అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీలో వీణ సీటు సాధించడం సిరివెల్ ప్రాంతానికి ఎంతో గర్వకారణంగా నిలిచింది.

**విద్యా వివరాలు:** : ఉర్దూ మీడియం , జెడ్పీ హై స్కూల్, శిరివెళ్ళ.

**ఇంటర్మీడియట్:** శ్రీ చైతన్య జూనియర్ కళాశాల హైదరాబాద్. వీదీదీూ: ఫాతిమా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, కడప. ఈ సందర్భంగా ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీ షేక్ మొహమ్మద్ అబులైస్ గారు మాట్లాడుతూ, డా. షేక్ అమ్తుల్ ముయీన్, వీదీదీూ, గారి కృషి, పట్టుదల, అంకితభావం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని, ముఖ్యంగా ఉర్దూ మీడియం విద్యార్థులకు ఆమె విజయగాథ ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డా. అమ్తుల్ ముయీన్ గారిని మెమెంటో సత్కరించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పీహెచ్ స్కూల్ ఇన్చార్జ్ హెడ్మాస్టర్ జి జాఫర్ గారు,ఆల్మేవ రాష్ట్ర గౌరవాధ్యక్షులు షేక్ మొహమ్మద్ అబులైస్ గారు, రాష్ట్ర సెక్రెటరీ మిర్జా మాలిక్ బేగ్ గారు, నంద్యాల జిల్లా అధ్యక్షులు సయ్యద్ ముహమ్మద్ ఫారూఖ్ గారు, ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ గౌస్ గారు, గౌరవ అధ్యక్షులు షేక్ మొహమ్మద్ సలీం గారు, ఉపాధ్యక్షులు డీఎస్ నూరుల్లా గారు, అడిషనల్ జనరల్ సెక్రెటరీ జి అబ్దుల్ కలీం గారు, సిరివెళ్ల మండల గౌరవ అధ్యక్షులు పి .మహబూబ్ బాషా గారు, అధ్యక్షులు ఎల్ ప్రజలే రబ్బాని గారు, ఉపాధ్యక్షులు కే అహ్మద్ హుస్సేన్ గారు, ఎస్ మహబూబ్ బాషా గారు, బూర్హనుద్దీన్ బాబా గారు, కార్యవర్గ సభ్యులు కేతాన్ భాష గారు, జి మహమ్మద్ హుస్సేన్ గారు, ఎం చాన్ భాష గారు,బి.హుస్సేన్ సాహెబ్ గారు, డి చాంద్ భాషా గారు, గియాసుద్దీన్ గారు, పి మబ్బులు గారు, ఎస్ ఏ అబ్దుల్లాతీఫ్ గారు, స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, బంధుమిత్రులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ~ూూూ వీజుఔూ, సిరివెల్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

**శిరివెళ్ళ, నంద్యాల జిల్లా,**
**ఆంధ్ర ప్రదేశ్.**



## నంద్యాలలో జాబ్ మేళా ను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్





**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 25 ( నంది పత్రిక )** నంద్యాల ఎన్టీఆర్ షాది ఖానా లో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.. గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని ఫయాజ్ తెలిపారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 13 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నాయని దాదాపు 900 కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు . ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రివర్యులు నారా లోకేష్ గారు సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు . ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా నైపుణ్యాభివృద్ధి ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కళ్యాణి, ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి, 6 వ వార్డు టిడిపి ఇంచార్జి పల్లె వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

**బెట్టింగ్ పేరుతో అమాయకులను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు.**

**జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా బెట్టింగ్ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు.**

**కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ .**



**కర్నూలు నంది పత్రిక....** మార్చి 28 నుండి ప్రారంభమయ్యే ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లను ఆసరాగా చేసుకొని, అమాయక ప్రజలు మరియు యువతను లక్ష్యంగా చేసుకుని “సులభంగా డబ్బు సంపాదించవచ్చు“ అనే మాయ మాటలతో క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా క్రికెట్ బెట్టింగ్‌ను అరికట్టేందుకు ప్రత్యేక పోలీసు బృందాలతో నిఘాను మరింత కట్టుదిట్టం చేస్తున్నట్లు తెలిపారు.అమాయకుల బలహీనతలను ఆసరాగా చేసుకుని డబ్బు ఆశ చూపించి ఎవరైనా బెట్టింగ్ నిర్వహించినా లేదా ప్రోత్సహించినా లేదా పాల్గొన్నా ఉపేక్షించబోమన్నారు.

**చట్టపరమైన చర్యలు...** ఏపీ గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే

**డయల్ 112 కు గాని,** డయల్ 100 కు గాని,కర్నూల్ కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9121101100 కు జిల్లా ప్రజలు సమాచారం ఇవ్వాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కర్నూల్ ఎస్పీ తెలిపారు.కర్నూల్ ఎస్పీ యువతకు విజ్ఞప్తి చేశారు.యువకులు కొందరు క్రికెట్ బెట్టింగ్‌కు బానిసై అప్పుల పాలవుతూ, తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తమ పై ఆధార పడిన కుటుంబాల గురించి ఆలోచించాలన్నారు .బెట్టింగ్ వల్ల కొంతమంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురై, ఆత్మహత్యల వరకు వెళ్లే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు.యువత తమ లక్ష్యాల పై దృష్టి పెట్టి, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చేలా ఉన్నతంగా జీవించాలని సూచించారు.యువకులు బెట్టింగ్ కేసుల్లో ఇరుక్కొని జీవితాలను దుర్భరం చేసుకోవద్దని, తమ తల్లిదండ్రుల కోసం ఉన్నతంగా జీవించాలని సూచించారు.బెట్టింగ్ రాయుళ్ల మోసపూరిత వలలో పడకుండా యువకులు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

## పది పరీక్షలకు నలుగురు విద్యార్థులు గైహాజరు

**కొత్తపల్లి – నంది పత్రిక:** మండలంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలకు నలుగురు విద్యార్థులు గై హాజరు అయ్యారు. పబ్లిక్ పరీక్షల్లో భాగంగా బుధవారం ఫిజికల్ సైన్స్ పరీక్ష కొత్తపల్లి, గోకవరం పరీక్షాకేంద్రాల్లో జరుగుతున్నాయి. ఇందులో కొత్తపల్లి సెంటర్ నందు 157 మందికి గాను 157 మంది విద్యార్థులు హాజరు అయ్యారని ఆ కేంద్రం పరీక్షనిర్వహణాధికారి సుబ్బారెడ్డి తెలిపారు. అదేవిధంగా గోకవరం పరీక్ష కేంద్రం నందు 90 మందికి 86 మంది విద్యార్థులు హాజరు కాగా 4 విద్యార్థులు గైహాజరు అయ్యారని ఆ పరీక్షా కేంద్రం పరీక్షల నిర్వహణాధికారి వెంకటస్వామి ‘వెల్లడించారు. కాగా పది పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు.

## బడ్జెట్ అవుట్‌రీచ్ సమావేశాలను విజయవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు, నంది పత్రిక.....**బడ్జెట్ అవుట్‌రీచ్ సమావేశాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బడ్జెట్ ఔట్ రీచ్ ప్రోగ్రామ్ కు సంబంధించి జిల్లా అధికారులతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం మార్చి 30 నుంచి ఏప్రిల్ 4 వరకు బడ్జెట్ అవుట్‌రీచ్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. నిర్దేశించిన తేదీన జిల్లా స్థాయి సమావేశాన్ని జిల్లా ఇన్చార్జ్ మంత్రి అధ్యక్షతన నిర్వహిస్తామన్నారు. ఇందులో జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. నియోజకవర్గ స్థాయి సమావేశాలను నియోజకవర్గ ప్రత్యేక అధికారులు నిర్వహించాలన్నారు. 2026–27 సంవత్సరానికి గాను ఆయా శాఖలకు కేటాయించిన బడ్జెట్ వివరాలతో పాటు స్వర్ణాంధ్ర విజన్ కు సంబంధించిన గురించి కూడా ఈ సమావేశాల్లో చర్చించాలన్నారు. అన్ని శాఖలు తమకు కేటాయించిన బడ్జెట్ వివరాలను మండలాల వారీగా నివేదికలు సిద్ధం చేసి జూూ కి అందజేయాలన్నారు. నియోజకవర్గ మరియు జిల్లా స్థాయిల్లో ఖచ్చితమైన వివరాలతో ప్రెస్ మీట్‌లను నిర్వహించాలన్నారు. సేవా రంగం అభివృద్ధి చెందితేనే తలసరి ఆదాయం పెరుగుతుందన్నారు. సేవా రంగానికి సంబంధించిన అన్ని శాఖలు జిడిడిపి, తలసరి ఆదాయం పెంపు దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం సర్వీస్ సెక్టర్, మ్యానుఫాక్చరింగ్ సెక్టార్ ల అభివృద్ధి చేయడం పై దృష్టి పెట్టిందని కలెక్టర్ తెలిపారు.జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ బడ్జెట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్ కి సంబంధించి పూర్తిస్థాయి వివరాలను అధికారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ , సిపిఓ భారతి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బేతంచెర్ల నగర పంచాయితి సర్వ సభ్య సమావేశం.




**బేతంచెర్ల మార్చి 25 ( నంది పత్రిక ).** బేతంచెర్ల నగర పంచాయితి కార్యాలయం నందు బుధవారం నాడు బేతంచెర్ల నగర పంచాయితి చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి అధ్యక్షతన నగర పంచాయితి కమీషనర్ డి. హరిప్రసాద్ ఆధ్వర్యంలో సాదారణ కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో నగరాభివృద్ధికి సంభందించిన 25 అంశాలను కౌన్సిల్ సమావేశంలో ఎఈ మధుతేజ ఇంగ్లీష్ లో చదువుతూ సభలో ప్రవేశ పెట్టడం జరిగింది. కొన్ని అంశాలపై సమావేశంలో కౌన్సిల్ సభ్యులు గత సమావేశాలలో చర్చించి సభ ఆమోదం తెలిపిన వాటిని, ఇంతవరకు కూడా చేయలేదని పలు అంశాలపై ప్రశ్నలు సందించడం జరిగింది.కౌన్సిలర్లు లేవనెత్తిన ప్రశ్నలకు కమీషనర్ హరిప్రసాద్ సమాధానాలను వివరించి చెప్పడమైనది. చివరగా చైర్మన్ చలం రెడ్డి మాట్లాడుతూ నగర పంచాయితిలో పనులు చేసే అధికారులు బాధ్యతాయుతంగా పనులు చేయాలని, కౌన్సిలర్ల ద్వారా వచ్చే పట్టణ ప్రజల సమస్యలను తెలుసుకొని అధికారులు పనులు పూర్తి చేయాలన్నారు. అలా చేయకుంటే, ఏ విధంగా అజెండా అంశాలపై కౌన్సిలర్లు ఆమోదం తెలియ జెస్తారని అన్నారు.కౌన్సిలర్లు సూచించిన త్రాగు నీరు,డ్రైనేజి,రోడ్ల ఇతరాత్ర సమస్యలును పరిష్కరించాలని తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో త్రాగు నీటి కొరత లేకుండా, నిరంతరం పర్యవేక్షణ చేస్తూ బేతంచెర్ల పట్టణంను అభివృద్ధి చేయాలన్నారు. ఈ సమావేశంలో పోలూరు ఆదిలక్ష్మి, నంద్యాల కుమారి, ఇబ్రహీం, కోట్ల మధుసూదన్, రామాంజనేయులు, రామ్ గోపాల్, మధుకుమార్ తదితర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రైతన్నల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి



**నందిపత్రిక –డోన్** రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తోందని డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం డోన్ మండలంలోని కొచ్చెరువు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన “రైతన్న మీకోసం“ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అందుతున్న పథకాలు, భవిష్యత్తు ప్రణాళికలపై కీలక వ్యాఖ్యలు చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న ఆర్థిక సాయం ద్వారా రైతులకు పెట్టుబడి కష్టాలు తీరుతాయని, ప్రతి రైతు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాగు ఖర్చులు తగ్గించి, దిగుబడి పెంచేలా రూపొందించిన పంచసూత్రాల ప్రాధాన్యతను ఆయన రైతులకు వివరించారు. నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం రాయితీపై అందిస్తోందని, సకాలంలో వీటిని పొంది సాగును ప్రారంభించాలని సూచించారు. ఎరువులు, పురుగుమందుల లభ్యతలో ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, పంపిణీ విధానాన్ని మరింత పారదర్శకం చేశామని తెలిపారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవాలని, ప్రభుత్వం అందించే ప్రతి పైసా నేరుగా రైతు ఖాతాల్లోకి చేరుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు నిరంతరం అందుబాటులో ఉండి సలహాలు అందించాలని ఆదేశించారు. “రైతు రాజు కావాలన్నదే మా ప్రభుత్వ సంకల్పమన్నారు. ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ, శ్రీనివాసులు, ఏడిఏ సునీత, హెచ్ ఓ కళ్యాణి, ఎంఏఓ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## కొచ్చెరువులో అక్రమ గ్యాస్ స్టాక్ పాయింట్ సీజ్

**ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి**



**నందిపత్రిక –డోన్** మండల పరిధిలోని కొచ్చెరువు గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న అక్రమ గ్యాస్ గోదాంపై అధికారులు మెరుపు దాడులు నిర్వహించి, దానిని సీజ్ చేశారు. ఈ వ్యవహారంలో డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి తీసుకున్న తక్షణ నిర్ణయం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కొచ్చెరువు గ్రామంలో కొంతకాలంగా హెచ్ పి, భారత్ గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ ఉంచి, అధిక ధరలకు బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందాయి. ఈ అక్రమ స్టాక్ పాయింట్ వల్ల సామాన్య వినియోగదారులకు గ్యాస్ అందక ఇబ్బందులు పడటమే కాకుండా, జనవాసాల మధ్య నిబంధనలకు విరుద్ధంగా సిలిండర్లను నిల్వ ఉంచడం ప్రమాదకరమని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, తక్షణమే తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల భద్రతతో ఆడుకుంటూ, నిత్యావసర వస్తువులను అక్రమంగా విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.ఎమ్మెల్యే ఆదేశాలతో రంగంలోకి దిగిన అధికారులు కొచ్చెరువులోని గోదాంపై అకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్కడ భారీ ఎత్తున గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉన్నట్లు గుర్తించి, సరైన పత్రాలు లేకపోవడంతో ఆ స్టాక్ పాయింట్‌ను వెంటనే సీజ్ చేశారు.ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించే ప్రసక్తే లేదు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడి సామాన్యులను ఇబ్బంది పెడితే ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదన్నారు. ప్రజల సమస్యలపై ఇంత వేగంగా స్పందించి, అక్రమాలకు అడ్డుకట్ట వేసిన ఎమ్మెల్యేకు కొచ్చెరువు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## కొచ్చెరువులో ఉల్లి రైతుల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి

**నంది పత్రిక –డోన్** డోన్ మండలంలోని కొచ్చెరువు గ్రామంలో ఉల్లి సాగు చేస్తున్న రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి బుధవారం ప్రత్యేకంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన నేరుగా పొలాల్లోకి వెళ్లి రైతులతో ముఖాముఖీగా మాట్లాడారు.పంట సాగు ఏ దశలో ఉంది? ఎకరాకు అవుతున్న పెట్టుబడి ఎంత? ప్రస్తుతం మార్కెట్‌లో ధరలు ఎలా ఉన్నాయి? అనే అంశాలపై ఎమ్మెల్యే రైతులతో చర్చించారు. ముఖ్యంగా నిల్వ సదుపాయాల కొరత వల్ల పంటను తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తోందని రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

**పెరిగిన ఎరువులు, కూలీల ఖర్చులు**

**మార్కెట్‌లో ధరల అస్థిరత, మద్దతు ధర లేకపోవడం.** పంటను నిల్వ చేసుకునే గోదాముల సదుపాయం లేకపోవడం.రైతుల సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఉల్లి రైతులు పడుతున్న ఇబ్బందులను సమగ్రంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని రైతులకు సరైన మద్దతు ధర, మార్కెట్ నిలకడ ఉండేలా చూడటంతో పాటు, రవాణా సౌకర్యాలు మరియు సబ్సిడీల లభ్యతపై సంబంధిత అధికారులతో చర్చిస్తాను“ అని ఆయన హామీ ఇచ్చారు. రైతులు సూచించిన పలు అంశాలను సానుకూలంగా పరిగణనలోకి తీసుకుని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ,శ్రీనివాసులు స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# నంద్యాల బుడగ జంగాల కాలనీలో కలుషిత ఆహారం ఘటన





## బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి.

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 25 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణ శివారులోని వైఎస్సార్ నగర్ బుడగ జంగాల కాలనీలో చోటుచేసుకున్న విషాద ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. ఇటీవల ఓ విందు భోజనం ఆరగించిన సుమారు 80 మంది బుడగ జంగాల సామాజిక వర్గానికి చెందిన వారు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బాధితులు ప్రస్తుతం వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, స్థానిక నాయకులు రమణ మరియు మాజీ కౌన్సిలర్లతో కలిసి బాధితులను పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు: వైసీపీ హయాంలో కాలనీ అభివృద్ధికి టెండర్లు వేస్తే, ప్రస్తుత పాలకులు కాంట్రాక్టర్లను బెదిరించి పనులు ఆపేశారని ఆరోపించారు. వైఎస్సార్ కాలనీ ఏర్పాటుకు దివంగత వైఎస్సార్, శిల్పా మోహన్ రెడ్డి ఎంతో కృషి చేశారని, కానీ నేడు అధికారులు కనీస మౌలిక సదుపాయాలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఘటన జరిగి మూడు రోజులు గడుస్తున్నా బాధితులు ఇంకా సాధారణ స్థితికి రాకపోవడం ఆందోళనకరమని, వారికి మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చిన శిల్పా రవి, ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ 38వ వార్డు ఇన్చార్జి టీవీ రమణ, మాజీ కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, వైసీపీ నాయకులు జయప్రకాశ్ రెడ్డి, సోమశేఖర్,అంకాలయ్య,రామకృష్ణారెడ్డి, అన్వర్ భాష,సాయి,కిరణ్, నాయక్,బాబు,చిరు,ప్రసాద్ రెడ్డి,గీతా రాణి,సాయి,వెంకీ,వెంకటస్వామి శెట్టి,సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు





# రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు, భక్తులతో కళకళ లాడాన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## స్వామివారి దర్శనాలు సులభతరం చేసి, భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలి శ్రీ కోదండ రామాలయ ధ్వజస్తంభ ప్రతిష్ట, విగ్రహ పునఃప్రతిష్ఠ మరియు శ్రీఅభయ ఆంజనేయ వారి ఆలయంలో శిలా విగ్రహముల వాయు ప్రతిష్ట మహోత్సవంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు ...

**ఏలూరు/ఆగిరిపల్లి, మార్చి 25:** ఆగిరిపల్లి మండలం సీతారామపురం గ్రామంలో బుధవారం శ్రీ కోదండ రామాలయం ధ్వజస్తంభ ప్రతిష్ట, విగ్రహా పునఃప్రతిష్ఠ మరియు శ్రీఅభయ ఆంజనేయవారి ఆలయంలో శిలా విగ్రహములు వాయు ప్రతిష్ట మహోత్సవంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్యఅతిథిగా హాజరు అయ్యి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు, వేద పండితులు, ఆలయ పాలకవర్గం సభ్యులు మంత్రికి పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు,ఆలయ పండితులు స్వామివారి చిత్రపటాన్ని తీర్థప్రసాదాలను మంత్రికి అందజేసి, మంత్రికి వేద ఆశీర్వవచనాలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు మంత్రిని ఘనంగా సత్కరించారు. గోమాతలకు మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు, భక్తులతో కళకళలాడాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.ఆలయ అభివృద్ధికి, సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భక్తులు మనోభావాలకు అనుగుణంగా దైవదర్శనాలు, అన్ని సౌకర్యాలు కల్పించి, భక్తులు మన్ననలు పొందినప్పుడే పాలకవర్గంకు మంచి గుర్తింపు, రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని అన్నారు. ఆలయాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక చైతన్యం కలిసివస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు, వివిధ శాఖలు అధికారులు, ఆలయ పాలకవర్గం సభ్యులు,కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామ నాయకులు, ఎక్కువ సంఖ్యలో భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా సమాచార శాఖ, ఏలూరు నుండి జారీ చేయడమైనది.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ రెండు కళ్ళులాగ ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నాము.



## రాష్ట్రం లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కొరత లేదు. ఆగిరిపల్లి మండలంలో ఒకే రోజున రూ.7.67 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం. రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...

**ఏలూరు/ఆగిరిపల్లి, బ్యూరో చీఫ్ మార్చి 25 నంది పత్రిక:** ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామంలో నిర్మించ బడిన సిసి రోడ్లకు ప్రారంభత్సవం రూ 1 కోటి 50 లక్షలు, శోభనాపురం గ్రామంలో నిర్మించబడిన సిసి రోడ్లు ప్రారంభోత్సవం రూ 1 కోటి 38 లక్షలు, చిన్న అగిరిపల్లి గ్రామంలో రూ 2 లక్షలతో నిర్మించిన వాటరు ప్లాంటు ప్రారంభోత్సవం, చొప్పరమెట్ల గ్రామంలో బిటి రోడ్లు శంకుస్థాపన రూ 1 కోటి 50 లక్షలు, ఈదులుగూడెం గ్రామంలో బిటి రోడ్లు శంకుస్థాపన రూ 2 కోట్ల 10 లక్షలు, ఇదే గ్రామంలో నిర్మించబడిన సిసి రోడ్లు ప్రారంభోత్సవం రూ 24 లక్షలు 35 వేలు, ఇదే గ్రామంలో సిసి రోడ్లు శంకుస్థాపన చేయుట రూ 28 లక్షల 30 వేలు మొత్తం కలిపి రూ 7 కోట్ల 67 లక్షలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టారు. ప్రజలకు అభివాదాలు చేసుకుంటూ, వారి యోగ క్షేమాలను, గ్రామాలు సమస్యలు అడిగి తెలుసుకుంటూ రూ 7 కోట్ల 67 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రతి గ్రామంలో ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టి మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్ననప్పటికీ అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కొరత లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో కుంటుపడిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎన్డీఏ ప్రభుత్వంలో పట్టాలెక్కించి వేగవంతం చేస్తున్నామన్నారు. ఎలక్షన్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఒకేసారి పింఛన్లను పెంపుదల చేసి ఒకటవ తేదీన ఉదయాన్నే ప్రతి ఇంటికి వెళ్లి అందిస్తున్నామని అన్నారు. ల్యాండు టైటిలింగు రద్దు చేసి ప్రజలు ఆస్తికి భద్రత కల్పించామని, అన్నాక్యాంటీన్లు ద్వారా నిరుపేదలకు కేవలం 15 రూపాయలకే మూడు పూటలూ భోజనం పెడుతున్నామన్నారు. నిరుపేదలు ఎవ్వరూ ఆకలితో అలమట్టించకూడదన్నది ప్రభుత్వ ఆలోచన,ఆశయం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక హెక్టరుకు ఇన్పుట్ సబ్సిడీ రూ 25 వేల రూపాయలకు పెంచామని అన్నారు. గత ప్రభుత్వం ఒక్క డిఎస్సీ గాని ఒక ఉపాధ్యాయ పోస్టును కూడా భర్తీ చేయలేక పోయిందని, మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం ద్వారా 16,434 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారని వీరికి తోడుగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సహాయ సహకారాలతో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామ నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..



# చైన్ స్నాచింగ్కు పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు

## మూడో పట్టణ సీఐ శేషయ్య..



**కర్నూలు నంది పత్రిక....** కర్నూల్ లో చైన్ స్నాచింగ్కు పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు మూడో పట్టణ సీఐ శేషయ్య.. కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ నెల 10న బి. క్యాంపు హౌసింగ్ కాలనీలో ఇంటి ముందు చిన్నారితో కుర్చొని ఉన్న వృద్ధురాలు శ్యామలమ్మ మెడలోని బంగారు గొలుసును నిందితుడు ఎత్తుకెళ్లాడు. సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. తెలంగాణ రాష్ట్రం గద్వాలకు చెందిన ప్రవీణ్ గుర్తించినట్లు సీఐ తెలిపారు. నిందితుడి వద్ద నుంచి 3 తులాల బంగారు గొలుసు, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సంతోష్ నగర్ లోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను నిర్వహించిన నిందితుడు.. అందులో నష్టం రావడంతో ఇలా గొలుసు దొంగతనానికి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. నిందితున్ని కోర్టుకు తరలించి తదుపరి చర్యలు తీసుకుంటామని సీఐ తెలియజేశారు. ఈ దొంగను పట్టుకోవడానికి త్రీ టౌన్ పోలీసులు మరియు సిసిఎస్ పోలీసులు మూడో పట్టణ ఎస్ఐలు , త్యాగచిఖ్యంగా సీసీ కెమెరాలు ఆధారంగా నిందితుడిని పట్టుకున్నారని ఆయన తెలియజేశారు.

# ఆలయ చైర్మన్ నాగేంద్ర ఆధ్వర్యంలో సర్వ నరసింహస్వామి హుండీ లెక్కింపు...

## రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం...704796..



**శిరివెళ్ల:: (నంది పత్రిక )** నంద్యాలబి గిద్దలూరు జాతీయ రహదారిలో అభయరన్యంలో మహదేవపురం గ్రామ శివార్లలో వెలసిన శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి వారికి భక్తులు సమర్పించిన హుండీ కానుకలను లెక్కింపు నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర, ఈవో జయ చంద్రారెడ్డి తెలిపారు. ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర ఆధ్వర్యంలో ఈవో జయ చంద్రారెడ్డి అధ్యక్షతన దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు కొనసాగించారు. సర్వ నరసింహ స్వామి ఆలయంలో సీసీటీవీ నిఘా నీడలో, పోలీసు వారి సిబ్బందితో ,బాలాజీ ట్రస్ట్ సేవకుల సహాయంతో లెక్కింపు ప్రక్రియను చేపట్టి, హుండీ లెక్కింపు ద్వారా రికార్డు స్థాయిలో ఆదాయం సమర్పించారు.హుండీ లెక్కింపులో 7,04,796 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈఓ జయ చంద్ర రెడ్డి, ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర తెలిపారు. హుండీ లెక్కింపు తర్వాత ఆలయ ప్రత్యేకతను బట్టి వేద పండితులైన రంగనాయకులు, పవన్ వారితో అధికారులు, భక్తులు పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిన్న, బి. మధు, భాస్కర్ రెడ్డి,శ్రీనివాసులు, గాలి నరసింహులు, మల్లన్న, భక్తులు ,తదితరులు, పాల్గొన్నారు.

**శ్రీరామనవమి పండుగకు ప్రత్యేక పూజలకు భక్తులకు ఆహ్వానం...** భక్తిశ్రద్దల నిధిగా పేరుగాంచిన శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జరగబోయే శ్రీరామనవమి పండుగకు దీపారాధన, ప్రత్యేక పూజలు, విశేష ఆకర్షణగా నిలుస్తాయి అని భక్తులు భారీగా తరలి రావాలని ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్రుడు తెలిపారు.



# రిటైర్డ్ పారిశుద్ధ కార్మికులకు సన్మానం.



**బేతంచెర్ల మార్చి 25 ( నంది పత్రిక ).** బేతంచెర్ల నగర పంచాయితి కార్యాలయం ఆవరణలో బుధవారం నాడు నగర పంచాయితి పారి శుద్ధ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశలో చాలా యేండ్లుగా బేతంచెర్ల మెజర్ గ్రామ పంచాయితి కాలం నుండి పనిచేసి, రిటైర్డ్ అయిన కార్మికులకు నగర పంచాయితి చైర్మన్ సిహెచ్. శేషాచలం రెడ్డి శాలవలు కప్పి, పూల మాలలు వేసి వారిని సన్మానించారు.అలాగే ప్రస్తుత పారిశుద్ధ కార్మికులందరికి బట్టలు సబ్బులు, బూట్లు, తదితర వస్తువులను వారికి అంద జేశారు. ఈ కార్యక్రమలో కమీషనర్ డి.హరిప్రసాద్, వార్డు కౌన్సిలర్లు,కోఅప్షన్ సభ్యులు,నగర పంచాయితి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో వడగళ్ల వాన...

హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురుస్తోంది. వనస్థలిపురం, హయత్ నగర్, గాయత్రీనగర్, అబ్దుల్లాపూర్‌మెట్ తదితర ప్రాంతాల్లో వడగళ్ల వాన కురిసింది. ఒక్కసారిగా వాతావరణం మారిపోవడంతో ప్రజలు ఎండ వేడిమి నుంచి కాస్త ఉపశమనం పొందారు. ఘట్‌కేసర్, అన్నోజిగూడ, నారపల్లిలో భారీ వర్షం కురుస్తోంది. రంగారెడ్డి జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షం కురిసే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. నారాయణపేట, వికారాబాద్, హైదరాబాద్, మేడ్చల్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్‌లో పలుచోట్ల ఈరోజు మధ్యాహ్నం వర్షం కురిసింది. ఆ తర్వాత కాస్త తెరిపిచ్చినప్పటికీ, సాయంత్రం మళ్లీ భారీ వర్షం ప్రారంభమైంది.

## మధ్యాహ్న భోజన పథకం భోజనాలు విద్యార్థులు సంతృప్తికరంగా భుజించాలి.

**నాణ్యత విషయంలో ఒక చిన్న లోటు ఉన్నను చర్యలు తీసుకుంటాము.**

**విద్యార్థిని,విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి కొలుసు పార్థసారథి ...**



**ఏలూరు/ఆగిరిపల్లి బ్యూరో చీఫ్ , మార్చి 25: నంది పత్రిక** ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల+1 మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విద్యార్థిని, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం తింటూ విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు పాఠాలు ఏలా చెప్తున్నారు, భోజనం ఏలా ఉంటుందని, తదితర వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని అకస్మికంగా తనిఖీలు చేశామని, విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించామని, విద్యార్థులు సంతృప్తి చెందారని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ పేరుతో పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పోషకాహారం అందించేందుకు సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిరోజూ మధ్యాహ్న భోజన నాణ్యతను ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరిగ్గా పరిశీలించాలని ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. భోజన నాణ్యతలో ఎక్కడైనా లోపాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. గత ఐదేళ్లలో చేయలేని ఉపాధ్యాయులు భర్తీని కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే పూర్తి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధిపాము శారద, విద్యా కమిటీ చైర్మన్ కంచిర్ల అంజయ్య, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, నాన్ టీచింగు సిబ్బంది, పాల్గొన్నారు

## ఎల్పీజీ పేరుతో అదనపు ఛార్జీ వసూలు చేయొద్దు: హెటళ్లు, రెస్టారెంట్లకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక



హోటళ్లు, రెస్టారెంట్లకు కేంద్ర ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఎల్పీజీ పేరుతో అదనపు చార్జీలు వసూలు చేయకూడదని స్పష్టం చేసింది. గ్యాస్ కొరతను చూపిస్తూ అదనపు సేవల ఛార్జీ వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని కేంద్ర వినియోగదారుల పరిరక్షణ అథారిటీ (సీసీపీఏ) హెచ్చరించింది. దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పేరుతో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సీసీపీఏ స్పందించింది. ఎల్పీజీ గ్యాస్ పేరుతో కొన్నిహోటళ్లు, రెస్టారెంట్లు వినియోగదారుల నుంచి అదనంగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపింది. హెల్ప్ లైన్ నెంబర్లకు ఫిర్యాదులు వచ్చాయని, మీడియాలో కూడా వార్తలు వచ్చాయని వెల్లడించింది. మెనూలో పేర్కొన్న ధరలను మాత్రమే వసూలు చేయాలని, అదనంగా ఎలాంటి చార్జీలు ఉండకూడదని స్పష్టం చేసింది.

## రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు, భక్తులతో కళకళ లాడాన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**స్వామివారి దర్శనాలు సులభతరం చేసి, భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలి**

**శ్రీ కోదండ రామాలయ ధ్వజస్తంభ ప్రతిష్ట, విగ్రహ పునఃప్రతిష్ఠ మరియు శ్రీఅభయ ఆంజనేయ వారి ఆలయంలో శిలా విగ్రహముల వాయు ప్రతిష్ట మహోత్సవంలో**

**రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు ...**



**ఏలూరు/ఆగిరిపల్లి బ్యూరో చీఫ్ , మార్చి 25 నంది పత్రిక:** ఆగిరిపల్లి మండలం సీతారామపురం గ్రామంలో బుధవారం శ్రీ కోదండ రామాలయం ధ్వజస్తంభ ప్రతిష్ట, విగ్రహా పునఃప్రతిష్ఠ మరియు శ్రీఅభయ ఆంజనేయవారి ఆలయంలో శిలా విగ్రహములు వాయు ప్రతిష్ట మహోత్సవంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్యఅతిథిగా హాజరు అయ్యి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు, వేద పండితులు, ఆలయ పాలకవర్గం సభ్యులు మంత్రికి పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు,ఆలయ పండితులు స్వామివారి చిత్రపటాన్ని తీర్థప్రసాదాలను మంత్రికి అందజేసి, మంత్రికి వేద ఆశీర్వవచనాలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు మంత్రిని ఘనంగా సత్కరించారు. గోమాతలకు మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు, భక్తులతో కళకళలాడాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.ఆలయ అభివృద్ధికి, సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భక్తులు మనోభావాలకు అనుగుణంగా దైవదర్శనాలు, అన్ని సౌకర్యాలు కల్పించి, భక్తులు మన్ననలు పొందినప్పుడే పాలకవర్గంకు మంచి గుర్తింపు, రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని అన్నారు. ఆలయాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక చైతన్యం కలిసివస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు, వివిధ శాఖలు అధికారులు, ఆలయ పాలకవర్గం సభ్యులు,కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామ నాయకులు, ఎక్కువ సంఖ్యలో భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఒంటిమిట్టలో భక్తి వాతావరణంలో హరిద్రా ఘటనం

# శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి శుభారంభం





**ఒంటిమిట్ట బ్యూరో చీఫ్ మార్చి 25 నంది పత్రిక**

కడప జిల్లా ఒంటిమిట్టలోని ప్రసిద్ధ ప్రాచీన ఆలయం శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం పవిత్రమైన హరిద్ర ఘటనం కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం బ్రహ్మోత్సవాలు మరియు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలకు శ్రీకారం చుట్టే తొలి ఆచారంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు, శ్రీవారి సేవకులు, టీటీడీ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పసుపు కొమ్ములను దంచే పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

**ప్రాధాన్యం** హరిద్ర ఘటనంలో సిద్ధం చేసిన తాజా పసుపును స్వామివారికి నిర్వహించే స్నపన తిరుమంజనం కార్యక్రమంలో ఉపయోగిస్తారు. అలాగే శ్రీ సీతారాముల కల్యాణోత్సవానికి అవసరమైన తలంబ్రాలు సిద్ధం చేయడానికి కూడా దీనిని వినియోగిస్తారు. కార్యక్రమం విధానం ముందుగా పసుపు కొమ్ములు ఇతర పరికరాలను గర్భాలయంలో ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మి ఆరాధన చేశారు. శ్రీ సూక్తం పఠనానంతరం హరిద్ర ఘటనం నిర్వహించారు. పసుపు నూరిన తరువాత సమర్పణ చేసి తాంబూలం అందజేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఎ. ప్రశాంతి, డీఈ (ఎలక్ట్రికల్) సరస్వతి, పీఆర్ఓ ఎఫ్ఏసీ కుమారి నీలిమ, సూపరింటెండెంట్ హనుమంతయ్య,





## మైలవరం నియోజకవర్గంలో రూ.32.92కోట్లతో సీసీ రోడ్లు.

**కూటమి ప్రభుత్వ పాలనలో ప్రగతి బాటలో పల్లెలు.**

**మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**

**రూ.71లక్షలతో కూనపరాజుపర్వలో సీసీ రోడ్లు ప్రారంభం.**



**ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం బ్యూరో చీఫ్ మార్చి, 25. నంది పత్రిక** మైలవరం నియోజకవర్గంలో రూ.32.92కోట్లతో సీసీ రోడ్లు నిర్మించామని, కూటమి ప్రభుత్వ పాలనలో పల్లెలు ప్రగతి బాట పడుతున్నాయని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. పల్లెపండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా రెడ్డిగూడెం మండలంలోని కూనపరాజుపర్వలో రూ.71 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిమెంట్ రహదారులను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ కూనపరాజుపర్వ గ్రామంలో రూ.1.5 కోట్లతో పనులు పూర్తి చేసిన గ్రామ నాయకత్వాన్ని అభినందించారు. ఇక్కడ బీసీ ఏరియాలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం టెండర్ దశకు వచ్చిందన్నారు. కూనపరాజుపర్వ గ్రామాభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇచ్చి మరిన్ని నిధులు కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు. గ్రామ నాయకత్వం రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అండగా ఉంటూ, గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ పర్వతాలను అధిరోహించినట్లే, ఒక్కో అభివృద్ధి పని పూర్తి చేస్తూ గ్రామాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తామన్నారు. అలానే మైలవరం నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ కింద రూ.15.50 కోట్లు మంజూరు చేశామన్నారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వ పెద్దలు చెప్పిన విధంగా అనారోగ్య బాధితులకు రాజకీయాలకు అతీతంగా ఆర్థికసాయం అందజేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు స్పష్టం చేశారు. పల్లెపండుగకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుకృతజ్ఞతలు తెలిపారు. మంత్రి నారా లోకేష్ ఏపీకి భారీగా పెట్టుబడులు తెచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. దీనివల్ల నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. విభజించబడిన ఏపీ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా పరిపాలన ఉందన్నారు. ప్రధాని మోడీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు కృషితో ఏపీకి జల్ జీవన్ పథకం 2.0 కింద రూ.11,500 కోట్లు కేంద్రం కేటాయించినట్లు వెల్లడించారు. 2028 డిసెంబర్ నాటికి 'హర్ ఘర్ జల్' సాకారం చేసేలా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఎంఓయూ చేసుకున్నాయన్నారు. జల్ జీవన్ మిషన్ 2.0 ద్వారా 2028 నాటికి రాష్ట్రంలోని అన్ని ఇళ్లకు తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేయడం లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా అటకెక్కించిందన్నారు. ఈ పథకాన్ని మైలవరం నియోజకవర్గంలో పూర్తిగా సద్వినియోగం చేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.



## ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: బ్యూరో చీఫ్ మార్చి 25,. నంది పత్రిక** ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రజలు వడదెబ్బ (హీట్ స్ట్రోక్) నుండి తమను తాము రక్షించుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. ఈ మేరకు సంబంధిత శాఖల అధికారులకు కూడా పలు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మధ్యాహ్నం 12.00 గంటల నుండి 3.00 గంటల మధ్య తీవ్రమైన ఎండ ఉంటుందని, ఈ సమయంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకూడదని సూచించారు. బయటకు వెళ్లాల్సి వస్తే తలకు గుడ్డ లేదా టోపీ ధరించడం, నీడలో ప్రయాణించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, కాఫీ, టీలు, రోడ్లపై అమ్మే కలుషిత ఆహారం మరియు జంక్ ఫుడ్ వంటి పదార్థాలు తీసుకోకుండా ఉండాలని సూచించారు. ప్రజలు తరచుగా తగినంత నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు వంటి ద్రవాలు తీసుకోవడం ద్వారా శరీరంలో నీటి మోతాదు నిలుపుకోవాలని తెలిపారు. రోజుకు కనీసం 15 గ్లాసుల నీరు త్రాగాలని సూచించారు. ఎండాకాలంలో గాఢమైన రంగు మరియు మందపాటి దుస్తుల బదులు, లేత రంగుల్లో ఉండే తేలికైన కాటన్ దుస్తులు ధరించడం మంచిదని తెలిపారు. శరీరంలో నీరు తగ్గిపోవడం వలన వడదెబ్బ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు బయటకు వెళ్లేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని గ్రామాలు మరియు పట్టణాల్లో త్రాగునీటి సౌకర్యాలు సక్రమంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు వంటి రద్దీ ప్రాంతాల్లో చల్లని త్రాగునీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఆరోగ్య శాఖ అధికారులు వడదెబ్బ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య రక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడ ఉన్న ప్రదేశానికి తరలించి, చల్లటి నీటిలో ముంచిన తడి గుడ్డతో శరీరాన్ని తుడవాలని సూచించారు. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి చేరేవరకు చల్లబరచే చర్యలు కొనసాగించాలని తెలిపారు. ఫ్యాన్ గాలి లేదా చల్లని గాలి తగిలేలా చూడాలని అన్నారు. అదేవిధంగా, ఉప్పు కలిపిన మజ్జిగ లేదా గ్లూకోజ్ ద్రావణం, ఓఆర్ఎస్ వంటి ద్రవాలు ఇవ్వాలని సూచించారు. అయితే వడదెబ్బ వల్ల అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి నీరు త్రాగించకూడదని, వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.



# ప్రభుత్వ హామీలు అమలుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**తీర ప్రాంత గ్రామాలలో తుఫాను షెల్టర్ల అభివృద్ధికి ప్రతిపాదనలు సమర్పించాలి**

**కొబ్బరి చెట్ల ఇన్సూరెన్స్ పై రైతులకు అవగాహన కల్పించాలి**

**ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ సి.ఇసాక్ భాషా.**

**భీమవరం: బ్యూరో చీఫ్ మార్చి 25 నంది పత్రిక** జిల్లాలో ప్రభుత్వ హామీల అమలుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సమయపాలనతో పనులను పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ సి.ఇసాక్ భాషా పేర్కొన్నారు. భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో బుధవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ అస్యూరెన్స్ కమిటీ సమావేశంలో చైర్మన్ సి.ఇసాక్ భాషా, కమిటీ సభ్యులు ఎం.వి.రామచంద్రారెడ్డి కలిసి ప్రభుత్వ హామీల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, కౌన్సిల్‌లో ఇచ్చిన హామీలు జిల్లాలో ఏ విధంగా అమలవుతున్నాయో సమీక్షించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న అనేక హామీలు ఇప్పటికే పూర్తి చేయబడినట్లు చెప్పారు. తుఫాన్ షెల్టర్ల నిర్మాణం, ఎస్సీ,ఎస్టీ, బీసీ కాలనీలో దేవాలయాల నిర్మాణం, నర్సాపూర్ సఖినేటిపల్లి రైల్వే వంతెన, శీతల గిడ్డంగులు, కొబ్బరి చెట్లకు భీమా పథకం, కాలువలు ఆధునికరణ, మత్స్యకారులతో సమానంగా చేనేత కార్మికులకు గృహాల కేటాయింపు, మత్స్యకారుల జీవనోపాధి, ఫిష్ మార్కెట్లో ఏర్పాటు, మత్స్యకారుల ఇంధనం పై సబ్సిడీ అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా తీర ప్రాంత గ్రామాలలో ఉన్న తుఫాను షెల్టర్ల పరిస్థితిపై సమీక్షిస్తూ, వాటిలో చాలా వరకు నిరుపయోగంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వాటి అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలలో చిన్న దేవాలయాల నిర్వహణ, అర్చకుల జీతభత్యాలు, ధూప దీప నైవేద్యాల అమలు పరిస్థితిని దేవాదాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. శిధిలావస్థలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కొబ్బరి రైతుల సంక్షేమం దృష్ట్యా కొబ్బరి చెట్లకు భీమా చేయించుకోవడంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో చెట్లకు నష్టం కలిగితే భీమా ద్వారా రైతులకు ఆర్థిక రక్షణ లభిస్తుందని చెప్పారు. దీనిపై జిల్లాలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ హామీల అమలులో ఎటువంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, పురోగతిపై క్రమం తప్పకుండా నివేదికలు సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా శీతల గిడ్డంగుల ఏర్పాటు, కాలువల ఆధునీకరణ, మత్స్యకారులు మరియు చేనేత కార్మికులకు గృహాల కేటాయింపు, ఫిష్ మార్కెట్‌ల ఏర్పాటు, మత్స్యకారులకు ఇంధన సబ్సిడీ వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.




ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు కవురు శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, గృహ నిర్మాణ సంస్థ అధికారి జి.పిచ్చయ్యతో పాటు దేవాదాయ, ఇరిగేషన్, మత్స్యశాఖ, ఉద్యాన శాఖ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం :

**రాష్ట్ర రవాణా శాఖ యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**గుంటూరు బ్యూరో చీఫ్ మార్చి 25 నంది పత్రిక** ప్రజా పరిష్కార వేదికలో ప్రజల సమస్యలపై స్పందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన & క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ (ఏపిబి డబ్ల్యూ సి) చైర్మన్ కళాప్రపు బుచ్చి రాంప్రసాద్ పాల్గొని ప్రజల సమస్యలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ అర్జీలను మంత్రివర్యులకు సమర్పించారు. ప్రతి ఫిర్యాదును మంత్రి శ్రద్ధగా వినిపించి, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమస్యల తీవ్రతను బట్టి వెంటనే పరిష్కారం సాధ్యమైన వాటిని అక్కడికక్కడే పరిష్కరించగా, మిగిలిన వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. ప్రజల సమస్యలు ఎక్కడ ఉన్నా వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది” అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా వినిపించి స్పందించిన మంత్రికి హాజరైన ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# 65 ఏళ్ల వ్యక్తికి కిమ్స్ సీతమ్మధారలో పునర్జన్మ

**- శస్త్రచికిత్స లేకుండా రక్తనాళంలో స్టెంట్**



**విశాఖపట్నం, నంది పత్రిక..** ..మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే కీలక ధమనుల్లో ప్రాణాపాయ స్థాయిలో ఏర్పడిన రక్తగడ్డలను సకాలంలో గుర్తించి, అత్యవసర చికిత్సతో 65 ఏళ్ల రోగికి ప్రాణాపాయం నుంచి కాపాదారు కిమ్స్ హాస్పిటల్స్ సీతమ్మధార వైద్యులు. చికిత్సనందించిన డా. రాజా కుమార్ పొన్నానా, కన్సల్టెంట్ న్యూరాలజిస్టు, మరియు డా. వెంకటేష్ పోతుల, హెచ్ఓడీ, న్యూరో అండ్ వాస్క్యులర్ ఇంటర్వెన్షనల్ రేడియాలజీ వివరాలను వెల్లడించారు. సుమారు నెల రోజులుగా రోగికి మళ్లీ మళ్లీ తల తిరుగుడు సమస్య కనిపించింది. అనంతరం ఒక్కసారిగా శరీరం ఒక వైపు బలహీనత రావడంతో మొదట శ్రీకాకుళంలో పరీక్షలు చేయించుకున్నారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ఇక్కడి వచ్చారు. ఇక్కడ నిర్వహించిన అత్యవసర పరీక్షల్లో మెదడు కండర భాగానికి రక్తప్రసరణ అందించే వెర్టిబ్రల్, బసిలర్ ధమనుల్లో తీవ్రమైన అడ్డంకులు ఉన్నట్లు తేలింది. ఇవి ఎప్పుడైనా ప్రాణాంతక స్ట్రోక్‌కు దారితీసే ప్రమాదకర పరిస్థితులు కావడంతో వైద్య బృందం అత్యవసర ఎండోవాస్క్యులర్ చికిత్సకు నిర్ణయించింది.అనంతరం న్యూరాలజీ, ఇంటర్వెన్షనల్ రేడియాలజీ నిపుణుల సమన్వయంతో శస్త్రచికిత్స లేకుండా రక్తనాళ మార్గం ద్వారా అడ్డంకిని తొలగించి, ప్రభావిత ప్రాంతంలో స్టెంట్‌ను విజయవంతంగా అమర్చారు. దీంతో మెదడుకు రక్తప్రసరణ మళ్లీ సాధారణమైంది. చికిత్స అనంతరం రోగిని ఐసీయూలో అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షించారు. ఫలితంగా అతను స్వల్ప నర బలహీనత మినహా మంచి స్థితికి చేరుకున్నాడు. ముందుగా బలహీనంగా మారిన చేతితోనే ‘థంబ్స్ అప్’ చూపగలిగే స్థాయిలో కోలుకోవడం వైద్య బృందానికి ఆనందం కలిగించిందన్నారు. స్ట్రోక్ చికిత్సలో ప్రతి నిమిషం అత్యంత విలువైనదని, లక్షణాలు కనిపించిన వెంటనే సరైన ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలతో పాటు మెదడు పనితీరును కూడా కాపాడవచ్చని వైద్యులు సూచించారు. చికిత్స ఆలస్యం అయితే అవకాశం తగ్గిపోతుందని, ప్రజల్లో స్ట్రోక్ లక్షణాలపై మరింత అవగాహన అవసరమని పేర్కొన్నారు.వేగవంతమైన నిర్ణయం, విభాగాల మధ్య సమన్వయం, నిపుణులైన వైద్యుల తక్షణ జోక్యంతో రోగి ప్రాణాలు నిలబెట్టడమే కాకుండా, అతన్ని తీవ్రమైన వైకల్యం నుంచి కూడా రక్షించగలిగాం వైద్యులు తెలిపారు.

# వ్యవసాయంలో గ్లోబల్ కనెక్ట్.. సింగపూర్‌తో ఏపీ చర్చలు

**- సింగపూర్ ప్రతినిధులతో మంత్రి అచ్చెన్నాయుడు వీడియో కాన్ఫరెన్స్**

**- డేటా ఆధారిత పాలసీల దిశగా అడుగులు**

**- ఎగుమతుల పెంపు, పెట్టుబడుల ఆకర్షణపై మంత్రి వివరణ**

**- తీర ప్రాంత అభివృద్ధి, మత్స్య రంగంపై ప్రత్యేక దృష్టి**

**- వ్యవసాయం, ఆహార భద్రత, సరఫరా వ్యవస్థలపై విస్తృత చర్చలు**

**- ఫుడ్ సెక్యూరిటీ నుంచి లాజిస్టిక్స్ వరకూ.. సమగ్ర చర్చలు జరిపిన మంత్రి అచ్చెన్న**

**అమరావతి/ బ్యూరో చీఫ్ మార్చి 25: నంది పత్రిక** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సింగపూర్ దేశ ప్రతినిధులతో బుధవారం విజయవాడ క్యాంప్ కార్యాలయం నుండి కీలక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ రంగంలో గ్లోబల్ కనెక్టివిటీ, ఆహార భద్రత, సరఫరా వ్యవస్థలు, ఆధునిక సాంకేతికత వినియోగంపై విస్తృతంగా చర్చించారు. సింగపూర్ దేశం తన అవసరాల కోసం సుమారు 80 శాతం ఆహార ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో, ఆ దేశం అనుసరిస్తున్న ఆహార భద్రతా విధానాలు, నిల్వ పద్ధతులు, సరఫరా అనుబంధాల నిర్వహణపై మంత్రి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆహార ఉత్పత్తుల సంరక్షణ చర్యలు, సమయానికి సరఫరా, సమర్థవంతమైన రవాణా నిర్వహణపై సింగపూర్ ప్రతినిధులు అమలు చేస్తున్న విధానాలను వారు వివరించారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి ఉన్న అవకాశాలు, ఎగుమతుల పెంపు, ఆధునిక సాంకేతికత వినియోగం, పెట్టుబడుల ఆహ్వానం వంటి అంశాలపై మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. రైతులకు లాభసాటి ధరలు అందించే విధంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు. పబ్లిక్ పాలసీల రూపకల్పనలో సాధారణ ప్రజల అభిప్రాయాలను ఎలా సేకరిస్తారు, వాటిని ఎలా అమలు చేస్తారు అనే అంశంపై ఇరు పక్షాల మధ్య చర్చ జరిగింది. సింగపూర్ ప్రతినిధులు డేటా అనలిసిస్, యుటిలైజేషన్ ద్వారా పాలసీలను ఎలా రూపొందిస్తారో వివరించారు. ఈ విధానాలను రాష్ట్రంలో కూడా అమలు చేసే అవకాశాలపై మంత్రి ఆసక్తి వ్యక్తం చేశారు. సముద్ర తీర ప్రాంత అభివృద్ధి, తీర ప్రాంత వ్యవసాయం, మత్స్య రంగానికి సంబంధించిన అవకాశాలు, తీర ప్రాంత మౌలిక సదుపాయాల పెంపు వంటి అంశాలపై కూడా చర్చించారు. సింగపూర్ లో అమలు చేస్తున్న ఆధునిక తీర అభివృద్ధి నమూనాలను రాష్ట్రంలో అనుసరించే అవకాశాలను పరిశీలించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో కోల్డ్ స్టోరేజ్ మేనేజ్‌మెంట్ పై కూడా ప్రత్యేకంగా చర్చ జరిగింది. ఆహార ఉత్పత్తుల నిల్వ, నాణ్యత పరిరక్షణ, నష్టాలను తగ్గించే విధానాలు, ఆధునిక కోల్డ్ చైన్ వ్యవస్థలపై ఇరు పక్షాలు ప్రశ్నలు అడిగి సమాధానాలు ఇచ్చుకున్నారు. ఈ రంగంలో సాంకేతిక సహకారం పెంపుపై చర్చించారు. ఇరు దేశాల మధ్య వ్యవసాయ రంగంలో సహకారం, జ్ఞాన మార్పిడి, పెట్టుబడుల అవకాశాలు మరింత బలోపేతం అవుతాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆధునిక వ్యవసాయ విధానాలు, సరఫరా వ్యవస్థలను మెరుగుపరచడానికి ఈ చర్చలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఆఫిషియో, వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, సింగపూర్ ప్రతినిధులు పాల్గొన్నారు.




# గుండ్రేవుల ప్రాజెక్టును సంయుక్తంగా అభివృద్ధి చేయండి

**డాక్టర్ తిరుపాల్ రెడ్డి**

**కర్నూలు నంది పత్రిక.....**కర్నూలు మరియు గద్వాల్ జిల్లాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా గుండ్రేవుల ప్రాజెక్టును సంయుక్తంగా అభివృద్ధి చేయాలని నారా చంద్రబాబు నాయుడ, గౌరవనీయ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వండాక్టర్ తిరుపాల్ రెడ్డి తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుండ్రేవుల ప్రాజెక్టు సాగునీటి, తాగునీటి సరఫరా మరియు ప్రాంతీయ అభివృద్ధికి ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉందని, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాకు మరియు తెలంగాణలోని జోగులాంబ, గద్వాల్ జిల్లాలకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని మేము వినయపూర్వకంగా తెలియజేస్తున్నాము. 1. కరువు పీడిత రాయలసీమ ప్రాంతంలో భాగమైన కర్నూలు జిల్లాకు, వ్యవసాయ మరియు తాగునీటి అవసరాలను తీర్చడానికి సుస్థిరమైన నీటి వనరులు అవసరం. అదేవిధంగా, గద్వాల్ జిల్లా నీటి కొరత సవాళ్లను ఎదుర్కొంటోంది మరియు మెరుగైన నీటిపారుదల సౌకర్యాల వల్ల ఎంతో ప్రయోజనం పొందుతుంది. 2.గౌరవనీయ నాయకులారా, మీరిద్దరూ, తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గతంలో ఒకే రాజకీయ వేదికతో అనుబంధం కలిగి ఉండటం గమనార్హం. ఇది అభివృద్ధి పట్ల మీ ఉమ్మడి దార్శనికతను ప్రతిబింబిస్తుంది. ఇది రాష్ట్రాల మధ్య సమన్వయంతో కూడిన సహకారానికి ఒక విలువైన అవకాశాన్ని కల్పిస్తుంది. 3.ఈ నేపథ్యంలో, ఈ కాలంలో గుండ్రేవుల ప్రాజెక్టును సంయుక్తంగా చేపట్టాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలను మేము వినయపూర్వకంగా అభ్యర్థిస్తున్నాము. ఈ ప్రాజెక్టు కర్నూలు, గద్వాల్ జిల్లాలలో వ్యవసాయ ఉత్పాదకతను పెంచి, నీటి భద్రతను కల్పించి, రైతుల జీవనోపాధిని మెరుగుపరుస్తుంది.5 సాధ్యాసాధ్యాలను అంచనా వేయడానికి, వనరులను కేటాయించడానికి మరియు సకాలంలో అమలు జరిగేలా చూడటానికి దయచేసి ఒక సంయుక్త సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలి.


ఈ ప్రాజెక్టును త్వరగా అమలు చేయడం వల్ల ఈ ప్రాంతానికి దీర్ఘకాలిక సామాజిక-ఆర్థిక ప్రయోజనాలు చేకూరుతాయి.ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యతనిచ్చి, దానిని త్వరగా సాకారం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మేము ఇరు ప్రభుత్వాలను మనస్ఫూర్తిగా కోరుతున్నాము.

# ప్రియుని మోజులో కట్టుకున్నోడిని హత్య చేసిన భార్య

**కైప వద్ద జరిగిన హత్య ఉదంతాన్ని చెందించిన పోలీసులు**


**భార్య మరో ముగ్గురు నిందితుల అరెస్ట్**

**బనగానపల్లె మార్చి 24నందిపత్రిక** మారిన సమాజంలో మానవీయ విలువలు అడగంటి పోయాయి. డబ్బు, విలాసలు, ఆనందం మనిషిని రాక్షసులుగా మారుస్తున్నాయి. ఇందుకు ఉదాహరణ గా రోజుకు ఎన్నో అమానవీయ సంఘటనలు జరుగుచున్నాయి. అటువంటి సంఘటనే మార్చి 16న కైప వద్ద జరిగిన హత్యోదంతం. ఈ ఘటనలో ప్రియుడి మోజులో పడిన భార్య ప్రియుడు అనుచరులతో కలిసి భర్త ను కిరతకంగా హత్య చేశారు.సంఘటన తో వారి పిల్లలు అనాథలయ్యారు. బుధవారం గ్రామీణ సీఐ మంజునాధ రెడ్డి తెలిపిన వివరాలమేరకు. ఈ నెల 16న కైప గ్రామము ఊరిబయట బిద్ది తిమ్మయ్య స్వామి గుడికి దగ్గరలో ఉన్న శేషిరెడ్డి యొక్క ఓపన్ ప్లాట్లలో గుర్తు తెలియని శవం బయట పడింది. దింతో నందివర్గం ఎస్సై భూపాలుడు గుర్తు తెలియని మృతదేహం కింద కేసు నమోదుచేసి విషయాన్ని ఫొటోలను మీడియా ద్వారా తెలిపారు. దింతో మృతుని స్వగ్రామం డోన్ లోని తల్లిదండ్రులు ఫొటోలను గుర్తించి తమ కుమారుడు విల్సన్ అని తల్లి ప్రమీలమ్మ పిర్యాదు చేసింది. దింతో గ్రామీణ సీఐ మాజునాద్ రెడ్డి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకున్నారు.బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన హత్యకు ముందు జరిగిన విషయాలను వెల్లడించారు. మృతుని పేరు బొరిల్ల విల్సన్, వయసు 32 సంవత్సరములు తండ్రి దేవిడ్, ఇతనికి 11 సంవత్సరాల క్రితం మేరి 27 (సంవత్సరాలు) తో వివాహమైంది. ఇతని స్వగ్రామం డోన్ ఇతను బ్రతుకు దెరువు కోసం 3 సంవత్సరాల క్రితం భార్య మేరీ, పిల్లల కూతురు, కొడుకు తో నంద్యాల కు వచ్చి బొగ్గు లైన్ లో ఒక కొట్టం బాడుగకు తీసుకొని పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మేరీకి అదే ప్రాంతంలో ఉండే సింగారి మధు వయస్సు 29 సం. లు అనే వ్యక్తి తో అక్రంసంబంధం ఏర్పడింది. దింతో అది గమనించిన విల్సన్ తరచూ భార్యతో గొడవపడి కొట్టేవాడని హత్యకు ముందు వారం క్రితం భార్యతో గొడవపడి తన స్వగ్రామం డోన్ వెళ్ళి అక్కడే ఉంటున్నాడు. ఈ పరిస్థితి లో అతని అడ్డు తొలగించుకోవాలని ప్రియుడుమధు భార్య మేరీ యేచించారు.హత్యకు ముందు రోజు ప్రియుడు మూరో ఇద్దరినీ జతచేసుకొని నలుగురు ఆటో తీసుకొని డోన్ వెళ్ళిఅక్కడ విల్సన్ కు బాగా మద్యం తాపించి ఆటోలో ఎక్కించుకున్నారు. నంద్యాలకు వెళ్తున్నామని చెప్పి ఎక్కించుకున్నారు. అయితే కైప వద్దకు రాగానే విల్సన్ కు మత్తు దిగి ఆటోలో ఉన్నవారిని చూసి ఎవరు మీరు అని వారితో గొడవ పడగా ఆందరూ కలిసి అతన్ని రాళ్లతో కొట్టి చంపి వేశారు. శవాన్ని కాల్చాలని ప్రయత్నం చేసి అది కాక వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో మరుసటి రోజు పోలీసులకు సమాచారం రాగా నందివర్గం ఎస్సై భూపాలుడు సిబ్బందితో వెళ్ళి కేసు నమోదు చేశారు. ఎట్టకేలకు నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.ప్రియుని మోజులో భర్తను చంపిన భార్య కూడ జైలుకు వెళ్లడంతో పిల్లలు ఆనాధలయ్యారు. నిందితుల్లో 1. భార్య మేరీ 272) సింగారి మధు ఏ శంకర్, వయసు 29 సంవత్సరములు వా/శీ బాల కృష్ణ తీబాపూజీ 3) షేక్ మహమ్మద్ రఫీ, వయసు 27 సంవత్సరములు వా/శీ దస్తగిరి, బొగ్గులైన్, నంద్యాల టౌన్. 4) గణిక అశోక్, వయసు 27 సంవత్సరములు తండ్రి రాజు, గాంధీ నగర్, నంద్యాల టౌన్ విరందరిని కోర్టు లో హాజరు పరిచగా న్యాయమూర్తి రిమాండ్ కు ఆదేశించినట్లు తెలిపారు.ఈ కేసును దర్యాప్తు చేసి ముద్దాయిలను అరెస్ట్ చేసి, ఈ కేసులో మొదట గుర్తుతెలియని శవంను గుర్తించి మరియు అతనిని చంపిన వ్యక్తులను త్వరితగతిన ఛేదించినందుకు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, డోన్ డిఎస్పీ పి. శ్రీనివాసులు , బనగానపల్లి సీఐ మంజునాథ రెడ్డి గని, నందివర్గం ఎస్సై. భూపాలుడు ని మరియు సిబ్బందిని, అబినందించినారు.



# నిజాయితీ చాటుకున్న మహానంది హోంగార్డు నాయక్

**మహానంది మార్చి 25 (నంది పత్రిక):-** మహానందీశ్వర స్వామి దర్శనానికి వచ్చిన హైదరాబాద్ నగరానికి చెందిన శ్రీనివాస్,కుటుంబ సభ్యులు మర్చిపోయిన మనీ పర్సును హోంగార్డు నాయక్ ఏఈఓ ఎరమల మధు ఆధ్వర్యంలో భక్తులకు అందించిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది.పెద్దకోనేరు వద్ద వారు పర్సును మర్చిపోయారు. పర్సులో ఒక ఐఫోన్ తో పాటు రెండు మొబైల్స్, రూ. 10,000 నగదు ఉన్న విషయాన్ని గుర్తించిన హోంగార్డు నాయక్ ఏఈఓ ఎర్రమల మధుకు సమాచారం అందించి ఆయన ఆధ్వర్యంలో భక్తులకు అందించారు. హోంగార్డు నాయక్ ను ఏఈఓ ఎర్రమల మధు అభినందించారు.



# ప్రజా సేవే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుంది

**మహానంది, మార్చి 26 (నంది పత్రిక):-** సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కూటమి నాయకులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మహానంది గ్రామంలోని ఈశ్వర్ నగర్ కాలనీలో 10 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు.సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టిందన్నారు.ప్రజాసేవే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అధికారులు,స్థానిక టిడిపి నాయకులు మహానంది దేవస్థానం మాజీ ధర్మకర గంగిశెట్టి మల్లికార్జునరావు,కొమ్ముద్ది ఉమాదేవి,పటాల శ్రీను, లక్ష్మీనారాయణ యాదవ్, టిడిపి సోషల్ మీడియా కన్వీనర్ కుంచెపు రమణ,ఆర్ ఎస్.గాజులపల్లి పాశం శ్రీనివాసులు, జనసేన నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# వసంతోత్సవంతో ముగిసిన చౌడేశ్వరి దేవి ఉత్సవాలు





**బనగానపల్లె మార్చి 25 నంది పత్రిక** ఉగాది పర్వదినం నుండి అత్యంత వైభవంగా జరిగిన నందవరం చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి ఉత్సవాలు బుధవారము జరిగిన వసంతోత్సవంతో ముగిసినట్లు ఆలయ కార్యనిర్వాహకులు పాలక మండలి సభ్యులు తెలిపారు . బుధవారం ఆలయ అర్చకులు పాలకమండలి సభ్యులు అమ్మవారి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి స్థానికంగా ఉన్న కోనేటిలో వసంతోత్సవము జరిపించారు. అనంతరం అమ్మవారి విగ్రహాలను గర్భగుడికి చేర్చారు. ఈ సందర్భంగా భక్తులు రంగులు చల్లుకుంటూ వేడుకను నిర్వహించుకున్నారు.

సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపిన పాలకమండలి సభ్యులు అమ్మవారి జ్యోతి ఉత్సవాలు జయప్రదంగా జరిగేందుకు సహకరించిన ఆలయ చైర్మన్ నాగార్జున రెడ్డి

అభివృద్ధి కమిటీ చైర్మన్ కుమార్ రెడ్డికి స్థానిక పోలీసులు పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్ గ్రామీణ సీఐ మంజునాథ రెడ్డి ఎస్ఐలకు బుధవారం ఆలయ కార్యనిర్వాహ అధికారి పాలక మండలి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు





## బొల్లవరం గ్రామంలో వైభవంగా 16 రోజుల పండుగ



**మహానంది, మార్చి 25 (నంది పత్రిక ):-** మహానంది మండలం బొల్లవరం గ్రామంలో 16 రోజుల పండుగను బుధవారం వైభవంగా నిర్వహించారు. ఇటీవలే గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవరను గ్రామస్తులు ఘనంగా నిర్వహించిన విషయం తెలిసిందే.అందులో భాగంగా పెద్దమ్మతల్లి దేవర అనంతరం 16 రోజుల పండుగ జరుపుకుంటారు.గ్రామ పొలిమేర రెడ్డి,గ్రామ పెద్దలు, ప్రజల ఆధ్వర్యంలో పొలిమేర పెద్దమ్మ తల్లి దగ్గర అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి చల్లంగా చూడమ్మా అంటూ భక్తులు వేడుకున్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



## ప్రభుత్వ భూమి ఆక్రమణ తొలగింపు కఠిన చర్యలకు తహాశీల్దారు హెచ్చరిక

**బద్వేల్ మార్చి 25(నంది పత్రిక):**కొంగలవీడు మజరా కొండాపురం గ్రామానికి చెందిన శ్రీ గొల్లపల్లి శ్రీనివాసులు (తండ్రి: వెంకటయ్య) అనుమతులు లేనప్పుడు కొంగలవీడు రెవిన్యూ గ్రామం సర్వే నెం.452/1లో 1.14 సెంట్లు విస్తీర్ణం ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఉంటున్నట్టు గుర్తించబడింది. 25.03.2026 సాయంత్రం బద్వేల్ తహాశీల్దారు సిబ్బందితో కలిసి సదరు భూభాగంలోని పోల్స్ తొలగించి ఆక్రమణను ఆపించారు. తహాశీల్దారు ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో బద్వేల్ మండలం గ్రామీణ, మున్సిపాలిటీ ఏరియాలలో ఎవరైనా ప్రభుత్వ భూములను లేదా ఇంటి స్థలాలను అనధికారికంగా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పనిసరిగా తీసుకోబడతాయని హెచ్చరించారు.



## ఆహార ధాన్యాలు ఉత్పత్తి పెంచడం పై రైతులకు శిక్షణ.



**నందికొట్కూరు మార్చి 25( నంది పత్రిక )** ఆహారధాన్ని ఎలా ఉత్పత్తి పెంచడంలో, నేల ఆరోగ్యానికి కాపాడడంలో మరియు రైతులకు లాబాదాయకమైన సాగును ప్రోత్సహించడం పై రైతులకు శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగిందని నందికొట్కూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం గిరీష్ తెలియజేశారు. బుధవారం నందికొట్కూరు పట్టణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం నందు మండలం వ్యవసాయ అధికారి షేక్షావలి ఆధ్వర్యంలో పప్పు ధాన్యాల కంది పంట సాగులో రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం గిరీష్ , డాట్ సెంటర్ సైంటిస్ట్ సుజాత, టెక్నికల్ వ్యవసాయ అధికారి పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారై పాల్గొన్నారు. పోషకమైన తృణధాన్యాలతో పాటు పప్పు ధాన్యాల ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించి పౌష్టికాహార భద్రతను పెంపొందించడమే జాతీయ ఆహార మరియు పోషక భద్రత పథకం యొక్క ముఖ్య ఉద్దేశం పప్పు ధాన్యాల పంటల సాగులో తగిన మెలుకువలు పాటించి అధిక దిగుబడి సాధించేలా రైతన్నలు అవగాహన పెంచుకునేలా శిక్షణ కార్యక్రమంలో పలు అంశాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.



## చెత్త నిర్వహణ వంద శాతం పక్కాగా చేయండి.

### కమిషనర్ ఎన్.మౌర్య.

**తిరుపతి బ్యూరో చీఫ్ మార్చి 25 నంది పత్రిక** నగరంలో సేకరించిన అన్ని రకాల చెత్త నిర్వహణ వంద శాతం పక్కాగా చేయాలని నగరపాలక సంస్థ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. తూకివాకం వద్ద నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటిగ్రెటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను బుధవారం కమిషనర్ పరిశీలించారు. బయో మిథనైజేషన్ ప్లాంట్ నిర్వహణను పరిశీలించి మార్కెట్, హోటల్ వ్యర్థాలు ఏ మేరకు వస్తున్నాయి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బయో మిథనైజేషన్ ప్లాంట్ కు మార్కెట్, హోటల్స్ ఎంత సేకరిస్తున్నారు తదితర వివరాలు ప్రతిరోజు రికార్డు చేయాలని అధికారులకు సూచించారు. తడి, పొడి చెత్త ప్లాంట్ల నిర్వహణ మరింత మెరుగ్గా చేయాలని అన్నారు. భవన నిర్మాణ వ్యర్థాలను తరలించి, నిర్వహణ చేసేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అన్ని ప్లాంట్ల లో వందశాతం చెత్త నిర్వహణ జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. డాగ్ షెల్టర్ ను పరిశీలించి పరిశు భ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. కమిషనర్ వెంట ట్రైనీ కలెక్టర్ రఘువంశీ, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యామ్ సుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, డి.ఈ. రమణ, మస్తాన్, ప్లాంట్ల నిర్వాహకులు ఉన్నారు.



## కర్నూలు జిల్లా సమాఖ్య అధ్యక్షురాలుగా జుబేదాబి..



**కల్లూరు నంది పత్రిక...** బుధవారం స్థానిక టీటీడీసీ తాండ్రపాడు నందు జిల్లా సమైక్య యొక్క నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గంలో కల్లూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి జుబేదాభి గారిని ఏకగ్రీవంగా అన్ని మండల సమాఖ్య అధ్యక్షులు ఏకగ్రీవంగా జుభేదాభి ని బలపరిచి జిల్లా సమాఖ్య అధ్యక్షురాలిగా ఎన్నుకోవడం జరిగింది. పొదుపు మహిళలకు ఎన్నో సేవలందించిన సేవలకు గుర్తింపుగా ఆమె నాయకత్వంలో జిల్లాలోని పొదుపు సంఘాలన్నీ మరింతో ముందుకు పోవాలని ఈ సందర్భంగా అందరూ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సెర్ఫ్ సిబ్బంది అందరూ అభినందనలు తెలియజేశారు.

## శ్రీ మద్దిమను గుర్రప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార అభినంద సభలో బద్వేల్ టిడిపి ఇంచార్జ్ రితీష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**పోరుమామిళ్ల , మార్చి 25( నంది పత్రిక):**కడప జిల్లా, పోరుమామిళ్ల మండలం పరిధిలోని శ్రీ మద్దిమను గుర్రప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా నాగిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ టిడిపి ఇంచార్జ్ రితీష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రోడ్ కార్పొరేషన్ డైరెక్టర్ రంతూ, బద్వేల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నాగిశెట్టి సుప్రజ, మరియు బద్వేల్ మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.కమిటీ చైర్మన్‌గా నియమితులు ఆలయ పరిసరాలను భక్తులకు అనుకూలంగా అభివృద్ధి చేయడంలో నాయకత్వం వహిస్తారు. కమిటీ సభ్యులుగా బాల్ రెడ్డి బాబు, గుర్రప్ప స్వామి ప్రభావతి, భారతి గోపాలమ్మ, కొండమ్మ లక్ష్మీదేవి, ఆదిలక్ష్మి, ధనరాజు, బాల శేఖరు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, భాజపా కార్యకర్తలు హాజరై, కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.



## పాతపాడులో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ ప్రతిష్ట

### ప్రతిష్టకు హాజరైన బీసి ఇందిరారెడ్డి





**బనగానపల్లెమార్చి 25నందిపత్రిక** బనగానపల్లె మండలం పాతపాడు గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి నూతన దేవాలయ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమము. గ్రామ పెద్దలు ఆలయ పాలకులు ఘనంగా నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమానికి రోడ్డు భవనాల శాఖ మంత్రి సతీమణి బీసి ఇందిరమ్మ హాజరై, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధికి సహకరించిన గ్రామస్థులను ఆమె అభినందించి, భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.

## నీటి భద్రత, సహజ భాగస్వామ్యంపై శిక్షణ: ఎంపీడీవో నూర్జహాన్ బేగం





**ఆళ్లగడ్డ, ప్రతినిధి మార్చి 25 నంది పత్రిక** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో బుధవారం నీటి భద్రత మరియు సమాజ భాగస్వామ్యం కార్యక్రమంపై ఎంఫిటిసి సభ్యులు, సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో నూర్జహాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సురక్షితంగా మరియు సమృద్ధిగా నీరు అందించడంలో సమాజంలోని ప్రతి వ్యక్తి కూడా భాగస్వామ్యం కలిగి ఉండాలని అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో డిప్యూటీ ఎంపీడీవో, మరియు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# ఆధునిక సంకేతికతతో పారదర్శకత, వేగం, విశ్వసనీయత పెరుగుతాయి..!





## డిఆర్వో & జిల్లా గణన అధికారి విశ్వేశ్వర నాయుడు

**కడప, బ్యూరో చీఫ్ మార్చి 25 : నందిపత్రిక** జనగణన గృహ సర్వేలో ఆధునిక సాఫ్ట్‌వేర్ వ్యవస్థల వినియోగంతో పారదర్శకత, వేగం, విశ్వసనీయత పెరుగుతాయని జిల్లా గణన అధికారి విశ్వేశ్వర నాయుడు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో భారత సెన్సస్2027 జనగణన కార్యక్రమంకు సంబంధించి నిర్వహణకు సంబంధించి.. మూడవ స్థాయి శిక్షణలో భాగంగా ఫీల్డ్ ట్రైనర్లకు మూడవ రోజు ముగింపు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి డీఆర్ఓ విశ్వేశ్వర నాయుడు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 2027 జనాభా గణనను సమగ్రంగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 1 నుండి 30 వరకు నిర్వహించనున్న జిల్లాలో జరగనున్న సర్వే కి సంబంధించి ఫీల్డ్ ట్రైనర్స్ కు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. 2027 జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని తెలిపారు. మొదటి దశలో ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన మరియు రెండవ దశలో జనాభా గణన నిర్వహించబడుతుందన్నారు. రెండవ దశలో కుల గణన కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. మొదటి దశను మే 1 నుంచి మే 30 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కడప జిల్లాకు సంబంధించిన మొత్తం 98 మంది ఫీల్డ్ ట్రైనర్లు ఈ శిక్షణలో పాల్గొంటున్నారన్నారు. వీరు శిక్షణ పూర్తిచేసుకున్న అనంతరం, ఏప్రిల్ నెలలో మండల స్థాయిలో ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. కాగా మాస్టర్ ట్రైనర్లు ప్రొఫెసర్లు శ్రీనివాసులు, సుదర్శన్ రెడ్డి, ఆదిలక్ష్మి, ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ అందించారు. మూడవ రోజు శిక్షణలో భాగంగా కడప కార్పోరేషన్ పరిధిలోని ప్రాంతంలోని సచివాలయాల పరిధిలో 60 ఇళ్లలో యాప్ ద్వారా సర్వే డేటా సేకరణ చేపట్టే విధానాన్ని.. ఫీల్డు ట్రైనర్లకు క్షుణ్ణంగా వివరిస్తూ... డేటా సేకరణ చేపట్టారు. కాగా మాస్టర్ ట్రైనర్లు ప్రొఫెసర్లు శ్రీనివాసులు, సుదర్శన్ రెడ్డి, ఆదిలక్ష్మి, ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ అందించారు. ఈ దశలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన మెటీరియల్, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం, అలాగే రేడియో, టెలివిజన్, స్మార్ట్ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు తదితర సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నల వివరాలను ఎన్యుమరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని వివరించనున్నట్లు తెలిపారు. అలాగే, ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్లైన్లో నమోదు చేసుకొనే విధముగా ప్రత్యేక పోర్టల్ 15 రోజులు ముందుగానే అందుబాటులో వుంటుందన్నారు. సాంకేతిక ఆధారిత డేటా సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డిజిటల్ సాంకేతికతల్లో సమాచార సేకరణ, డేటా ఎంట్రీలో ఖచ్చితత్వం, ఫీల్డ్ స్థాయి ధృవీకరణ ప్రక్రియలు వంటి వాటికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. ఆధునిక సాఫ్ట్‌వేర్ వ్యవస్థల వినియోగంతో పారదర్శకత, వేగం, విశ్వసనీయత పెరుగుతాయని నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమంలో కేఎంసి కమిషనర్ రాకేష్ చంద్రం, జిల్లా జనగణన ఇన్‌చార్జ్ మోహన్ రమణ, డిప్యూటీ కలెక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ సంక్షోభంలో భారత్ !

మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం నేపథ్యంలో భారత్‌లో కరోనాలాంటి దుర్భర పరిస్తితులు రాబోతు న్నాయని ప్రధాని మోడీ చేసిన హెచ్చరిక మనం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితిని సూచిస్తోంది. ఎందుకంటే గల్ఫ్ ఆయిల్ దక్కితే తప్ప ఇక్కడ బండి నడవని పరిస్థితులు ఉన్నాయి. దేశీయంగా మనం గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నా... సోలార్ విద్యుత్ పొందుతున్నా మనమింకా స్వయం సమృద్ధి సాధించలేక పోయాం. ఇప్పుడిప్పుడే సోలార్ రంగంలో గణనీయమైన ప్రగతి సాధిస్తున్నాం. అయితే ఆయిల్‌కు ప్రత్నమ్నాయంగా మనం ఎదగడం లేదు. నేచరల్ గ్యాస్ లభ్యత అంతంత మాత్రంగానే ఉంది. చమురు వినియోగంలో రవాణా రంగానిది ప్రథమ స్థానం. రవాణా కార్యకలాపాలలో సహజవాయువు వినియోగం ఆశించిన విధంగా పెరగలేదు. రైల్వేస్‌లో సైతం డీజిల్ వినియోగం ఎక్కువే అయినా 90శాతానికి పైగా రైల్వే లైన్లు విద్యుదీకరణ కావడంతో ఆ చమురు వినియోగం 62శాతానికి తగ్గింది. విద్యుదుత్పాదనలో సహజవాయువుకు ప్రాధాన్యం అంతకంతకూ పెరిగిపోతోంది. వ్యవసాయ రంగంలో సన్నకారు రైతుల సాగు బావులకు విద్యుత్ పంపు సెట్లు అందించడం ద్వారా గ్రామీణ విద్యుత్ సరఫరాకు ఊతమివ్వడం డీజిల్ వినియోగాన్ని తగ్గించడంలో భాగమే. అనేక రాష్ట్రాల్లో వ్యవసాయ పంపుసెట్లు ఇప్పటికీ డీజిల్‌పై ఆధారపడి ఉండగా ఎరువుల కర్మాగారాలు గ్యాస్ ఆధారితంగా ఉన్నాయి. ఎరువుల ఉత్పత్తికి అవసరమైన రసాయనాలు సైతం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి అవుతున్నాయన్న విషయం విస్మరించలేనిది. ఇరాన్‌తో యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందా అన్నది కూడా సందేహంగానే ఉంది. ట్రంప్ మూర్ఖత్వంపైనే యుద్ధం ముగింపు ఆధారపడి ఉంది. వెనిజులాను చెరపట్టినట్లుగా ఇరాన్‌ను చెరపట్టవచ్చన్న ట్రంప్ ఎత్తుగడలు ఫలించలేదు. ట్రంప్ అంచనాలు తలికిందులు అయ్యాయి. ఇరాన్ ధీటుగా స్పందిస్తోంది. వెంటనే ముగిసినా దాని తాలూకు నష్టాలు భరించి ముందుకు వెళ్లడానికి కనీసం ఓ ఐదారు నెలలు పడుతుంది. ఈ దశలో ఆయిల్ వాడకాలు తగ్గించుకోవడం మంచిది. దేశీయ ఉత్పత్తులను మాత్రమే వాడాలన్న నిబంధన రావాలి. దేశీయ వస్తువులను వాడేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాలి. రైతులు పండించే పంటలకు తోడు,దేశానికి అవసరమైన పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించాలి. దిగుమతులను తగ్గించు కోవడం లేదా నిలిపి వేయడం అసవరం. మధ్యప్రాచ్య దేశాలలో తరచూ యుద్ధ ఉద్రిక్తతలు నెలకొనడం పరిపాటి. ఈ దేశాల చమురు ఉత్పత్తులపై ఆధారపడ్డ దేశాలు, మరీ ముఖ్యంగా భారత్ యుద్ధ పరిస్థితులు తలెత్తిన ప్రతిసారీ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటుంది. ఇప్పుడూ అదే జరుగుతోంది. అరబ్ దేశాలు, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఉత్పన్నమైన ప్రతిసారీ చమురు ధరలు పెరుగుతాయి. వెనువెంటనే ద్రవ్యోల్బణం ముమ్మరమవుతుంది. భారత ఆర్థిక వ్యవస్థ పురోగతికి విఘాతం వాటిల్లుతుంది. రాజకీయ అంశాలకు తోడుగా సైనిక సమీకరణలు, దౌత్య వ్యవహారాల విభిన్న సవాళ్ళ మధ్య భారత్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటి వరకు దౌత్యపరంగా భారత్ తడబాటు లేకుండా నెగ్గుకు వస్తోంది. ఎక్కడ తప్పటడుగు వేసినా భారత ఆర్థిక వ్యవస్థ భారీ మూల్యం చెల్లించు కోవల్సివస్తుంది. గోరుచుట్టుపై రోకటిపోటులా తాజా యుద్ధం కారణంగా చమురు ధరల పెరుగుదల, అలభ్యత వంటి ప్రతికూల పరిస్థితులలో భారత్ దెబ్బతింటోంది.. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఇప్పటికే దాడి చేస్తున్నాయి. ప్రస్తుతం ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా–ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధ పరిణామాలను గమనిస్తుంటే ఇదంతా ప్రపంచ వినాశనానికి దారితీసేలా ఉంది. మధ్యప్రాచ్యంలో యుద్ధ భయాలు చెలరేగిన ప్రతిసారీ చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రపంచంలో వస్తున్న ఒడిదుడుకుల దృష్ట్యా భారత ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలపై భారత ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా బొగ్గు ఉత్పత్తిని పెంచింది. 1990వ దశకంలో సరళీకృత ఆర్థిక విధానాలతో పారిశ్రామికాభివృద్ధి ఇతోధికమయిన కారణంగా చమురు, సహజ వాయువు అవసరాలు మున్నెన్నడు లేని విధంగా పెరిగిపోయాయి. వాటి దిగుమతులపై ఆధారపడడమూ అనూహ్యంగా పెరిగిపోయింది. కీలకమైన విద్యుత్ ఉత్పత్తి రంగంలో కాలుష్యకారక వాయు ఉద్గారాలను నియంత్రించేందుకు బొగ్గు వినియోగాన్ని తగ్గిస్తూ క్రమేణా సహజవాయువు వినియోగాన్ని అధికం చేశారు. అయితే విద్యుదుత్పాదనకు వినియోగిస్తున్న సహజవాయువు విదేశాల నుంచి దిగుమతి చేసుకునేదే కావడం గమనార్హం. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి అనేది దిగుమతి చేసుకుంటున్న చమురు ధరలపై ఆధారపడి ఉన్నది. రష్యా నుంచి దిగుమతి చేసుకున్న చమురును స్థానిక విపణిలో విక్రయించకుండా విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అరేబియా సముద్ర తీరస్థ ఎనిమిది దేశాలు భారత్‌కు చమురు సరఫరా చేస్తున్నాయి. అదే అమెరికా నుంచి దిగుమతి చేసుకోవడానికి ప్రాధాన్యమిస్తే మార్కెట్ ఆధిపత్య ధోరణితో వ్యవహరించే ఆ ఒక్క దేశంపై మాత్రమే ఆధారపడవల్సి ఉంటుంది. అయితే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసినా ముప్పు తప్పేలా లేదు. రేపు మరెలాంటి ముప్పు వస్తుందో చెప్పలేం. అందువల్ల భారత్ స్వయం సమృద్ధి దిశగా అడుగుల వేయాలి. ప్రజలను అందుకు సన్నద్ధం చేయాలి.

# యుద్ధం ముగింపు కోసం యత్నాలు

## ఇరాన్‌కు 15 డిమాండ్ ముందు పెట్టిన ట్రంప్

## 450 కిలోల యురేనియం అప్పగింత ముఖ్యం

పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించేందుకు ఇరాన్‌తో అమెరికా ముమ్మరంగా చర్చలు జరుపుతోంది. ఇందులోభాగంగానే కాల్పుల విరమణ కోసం 15 పాయింట్లతో కూడిన ప్రణాళికను అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు పంపినట్లు తెలుస్తోంది. అదే సమయంలో పశ్చిమాసియాకు అదనపు బలగాలను పంపించేందుకు అమెరికా సిద్ధమవుతుండటం గమనార్హం. ఈ శాంతి ప్రణాళికను పాకిస్థాన్ ప్రతినిధుల ద్వారా అమెరికా ఇరాన్ (ఎసజీని)కు పంపించినట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ న్యూయార్క్ టైమ్స్ కథనం రాసింది. ఈ సీజ్ ÷ర్ ఎ÷–లాన్ గురించి ఇజ్రాయెల్‌కు అగ్రరాజ్యం ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. అయితే, ఈ కథనాలపై వైట్‌హౌస్ నుంచి స్పందన రాలేదు. యుద్ధం ముగింపు కోసం ఈ ప్రణాళికలో టెహ్రాన్‌కు కొన్ని షరతులు విధించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను నిలిపివేసే ప్రయత్నంలో భాగంగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇరాన్‌కు 15 సూత్రాలతో కూడిన వివరణాత్మక కాల్పుల విరమణ ప్రతిపాదనను పంపినట్లు తెలుస్తోంది. పలు అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఈ ప్రణాళికను పాకిస్థాన్‌కు చెందిన మధ్యవర్తుల ద్వారా అందించారని తెలుస్తోంది. వాషింగ్టన్, టెహ్రాన్‌ల మధ్య కొత్త చర్చలకు ఆతిథ్యమిచ్చేందుకు కూడా పాకిస్థాన్ ముందుకొచ్చింది. పశ్చిమాసియా ప్రాంతాల్లో ఇప్పటికే మోహరించిన సుమారు 50వేల మంది సిబ్బందికి తోడు మరో వెయ్యి మంది సైనికులను పంపేందుకు యూఎస్ సైన్యం సన్నద్ధమవుతున్న తరుణంలో ఈ దౌత్యపరమైన చర్య చోటుచేసుకుంది. కాల్పుల విరమణ ప్రతిపాదనలతో పాటు 2 మెరైన్ ఎక్స్‌పెడిషనరీ యూనిట్లను కూడా పశ్చిమాసియాకు పంపుతోంది అమెరికా. ఇవి సుమారు 5వేల మంది మెరైన్‌లు సహా వేల మంది సైనికులను తీసుకువస్తాయి. మరోవైపు.. ఇరాన్‌పై తమ సైనిక ఒత్తిడిని కొనసాగించాలని అమెరికాను పట్టుబడుతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా చర్యలు తీవ్ర విస్మయానికి గురిచేస్తున్నాయి. ఈ రీతిలో వాషింగ్టన్ కాల్పుల విరమణ ప్రణాళికను ముందుకు తెస్తుందని ఇజ్రాయెల్ ఊహించలేదని మీడియా కథనాలు నివేదిస్తున్నాయి.యుద్ధాన్ని ముగించేందుకు కఠినమైన షరతులను విధిస్తూ ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. అందులో యురేనియం శుద్ధిని నిలిపివేయడం, హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తిరిగి తెరవడం సహా అమెరికా, ఇజ్రాయెల్ ప్రకటించిన యుద్ధ లక్ష్యాలకు అనుగుణంగా ఉండేలా కీలక చర్యలున్నాయి.ఇరాన్ తన ప్రస్తుత అణు సామర్థ్యాలను విచ్ఛిన్నం చేయయడం. ఇరాన్ ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయబోమని హామీ ఇవ్వడం. ఇరాన్ భూభాగంలో యురేనియం సుసంపన్నం చేయడానికి అనుమతించక పోవడం.సుమారు 450 కిలోల యురేనియం నిల్వలో 60 శాతాన్ని అంతర్జాతీయ అణుశక్తి సంస్థకు అప్పగించడం. నతాంజ్, ఇస్ఫహాన్, ఫోర్డోలోని అణు కేంద్రాలను కూల్చివేయడం.ఇరాన్ వ్యాప్తంగా ఐఏఈఏకు పూర్తి పారదర్శకత కల్పించడం.ఇరాన్ తన ప్రాంతీయ మధ్యవర్తిత్వ కార్యకలాపాలను నిలిపివేయడం.మిత్రపక్ష మిలీషియాలకు మద్దతును నిలిపివేయడం. హోర్ముజ్ జలసంధిని ప్రపంచవ్యాప్త రవాణాకు తెరిచి ఉంచడం.ఇరాన్ క్షిపణి పరిధిని, పరిమాణాలను పరిమితం చేయడం.భవిష్యత్తులో క్షిపణి వినియోగం కచ్చితంగా ఆత్మరక్షణకు మాత్రమే వినియోగించడం. పైన పేర్కొన్న పలు కీలక ప్రతిపాదనలతో కూడిన కాల్పుల విరమణ ప్రణాళికను ఇరాన్‌కు అమెరికా పంపినట్టు సమాచారం.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**ఆళ్లగడ్డ ప్రతినిధిమార్చి25, నంది పత్రిక** సీఎం సహాయక నిధి కింద సీఎం నారా చంద్రబాబు నాయుడుఅంజురు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆళ్లగడ్డ తాలూకా బాధిత 53 మంది కుటుంబాలకు 32,08,305 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం ఆళ్లగడ్డ టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, సీఎం నారా చంద్రబాబు నాయుడు లకు కృతజ్ఞతలు తెలిపారు.

# దుర్వేసిలో ఘనంగా హజరత్ దస్తగిరి స్వామి ఉరుసు ఉత్సవాలు

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన టీడీపీ యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్





**నంద్యాల సిటీ బ్యూరో పాణ్యం, మార్చి 25 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా పాణ్యం మండలం దుర్వేసి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ హజరత్ దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ హాజరయ్యారు. గ్రామానికి చేరుకున్న ఫయాజ్ కు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన దర్గాను దర్శించుకుని, ప్రత్యేక ప్రార్థనలు (పూజలు) నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జరుపుకునే ఇటువంటి ఉత్సవాలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఉరుసు ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఎన్ఎండి ఫయాజ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని, వారిని ఉత్సాహపరిచారు. క్రీడలు శారీరక ధారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, యువత క్రీడల్లో రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి , హుస్సేన్ బాషా, రసూల్, శాలు బాషా, గౌండ హుస్సేన్, బాషా, స్థానిక టీడీపీ నాయకులు, ఉరుసు కమిటీ సభ్యులు, దాతలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.



# ట్రంప్ మరో కీలక నిర్ణయం

## ఇరాన్ భూభాగానికి సమీపంలో దళాల మొహరింపు

## అందబాటులో 2000 మంది ఎలైట్ బలగాలు

ఇరాన్‌తో శాంతి చర్చలు జరుగుతున్నట్లు చెప్పిన ట్రంప్.. మరో కీలక ఆదేశం ఇచ్చారు. ఇరాన్ భూభాగానికి సమీపంలో రెండు వేల మంది పారాట్రూపర్లను మోహరించారు. ఏ క్షణమైన వాళ్లు దాడికి పాల్పడే అవకాశాలు ఉన్నాయి. భూతల దాడులు చేస్తే తిప్పికొడుతామని ఇరాన్ చెబుతున్న నేపథ్యంలో.. పెంటగాన్ అధికారులు కొత్త ఆదేశాలు జారీ చేశారు. అమెరికన్ ఆర్మీలోని 82వ ఎయిర్‌బార్న్ డివిజన్‌కు చెందిన సుమారు 2000 మంది ఎలైట్ బలగాలు అందబాటులో ఉండనున్నాయి. ఇరాన్ భూభాగానికి అతిసమీపంగా ఆ దళాలు మోహరించి ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టు, న్యూయార్క్ టైమ్స్ కథనాలు రాశాయి. ఆదేశాలు ఇచ్చిన 18 గంటల లోపే విమానాశ్ర యాలను, ఎంబసీలను సీజ్ చేసే సత్తా ఈ దళానికి ఉంటుంది. వీలైనంత మందిని తరలించగలరు కూడా. ఈ వారం చివరలో మరో 2500 మెరైన్లు కూడా గ్రౌండ్ ఆపరేషన్ కోసం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఖర్గ్ దీవిలో ఉన్న ప్రధాన ఆయిల్ ఎగుమతి కేంద్రాన్ని సీజ్ చేయాలన్న ఉద్దేశంతో అమెరికా ఉన్నట్లు భావిస్తున్నారు. దీని కోసమే పారాట్రూపర్లు రెఢీ అవుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌కు సమీపంగా వస్తే అమెరికా సైనికులను ఎలా ఎదుర్కోవాలో తమ దళాలకు తెలుసు అని ఇటీవల ఇరాన్ సీనియర్ మిలిటరీ అడ్వైజర్ అలీ అక్బర్ అహ్మదిన్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే.ఎయిర్‌బార్న్ డివిజన్ బేస్ నార్త్ కరోలినాలో ఉన్నది. ఆదేశాలు ఇచ్చిన 18 గంటల్లోనే ఈ ప్రాంతం నుంచి టా÷–గ్గ్÷ట్‌కు ఈ దళం వెళ్లగలదు. ఇమ్మిడియేట్ రెస్పాన్స్ ఫోర్స్(ఐఆర్ఎఫ్) అని కూడా ఈ దళాన్ని పిలుస్తారు. 2021లో ఈ దళం ఆఫ్ఘనిస్తాన్ ఆపరేషన్‌లో పాల్గొన్నది. ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా ప్రభుత్వం తమ ఆపరేషన్స్ నిలిపివేసిన సమయంలో.. హమిద్ ఖర్జాయ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈ దళం వెళ్లింది. ఎయిర్‌బార్న్ డివిజన్‌లో మొత్తం మూడు కంబాట్ బృందాలు ఉంటాయి. ఒక్కొక్క బృందంలో సుమారు 4 వేల మంది సైనికులు ఉంటారు. ఏవియేషన్ బ్రిగేడ్‌లో అటాక్, ట్రాన్స్‌పోర్ట్, కార్గో హెలికాప్టర్లు ఉంటాయి. ఓ ఆర్టిల్లరీ యూనిట్, లాజిస్టిక్స్ బ్రిగేడ్ కూడా ఉంటాయి. 82వ ఇన్‌ఫాంట్రీ డివిజన్‌ను మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో ఏర్పాటు చేశారు. కానీ యుద్ధం ముగిసిన తర్వాత డిమొబిలైజ్ చేశారు. అయితే మళ్లీ రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఈ సైనిక బృందాన్ని తీసుకొచ్చారు. 1942లో అమెరికన్ ఆర్మీకి చెందిన ఫస్ట్ ఎయిర్‌బార్న్ డివిజన్‌గా రూపాంతరం చెందింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత 82వ ఎయిర్‌బార్న్ దళం పలు యుద్ధాల్లో పాల్గొన్నది. వియత్నం, గ్రెనడా, పనామా, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, పశ్చిమాసియాలో ఐసిస్ ఆపరేషన్స్‌లో ఈ దళం విధులు నిర్వర్తించింది.

### పశ్చిమాసియాలో తగ్గని ఉద్రిక్తతలు

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు రోజు రోజుకీ భీకర స్థాయికి చేరుకుంటున్నాయి. యుద్ధం మొదలైనప్పటికి నుంచి గల్ఫ్ దేశాలపై ఇరాన్ డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. తాజాగా కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయం లక్ష్యంగా డ్రోన్ దాడికి పాల్పడింది. డ్రోన్ ఓ ఆయిల్ ట్యాంకర్‌ను ఢీ కొట్టడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com